RNI.No. APTEL/2014/57702
Estd.: 2000
www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం




Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal

సంపుటి : 11 | సంచిక : 261 | గుంటూరు | శనివారం, మార్చి 15, 2025 | VOODAYAM Telugu Daily | వెల : రూ. 1.00 | పేజీలు : 12

## గుండె ధైర్యమే కవచం

# గర్జించిన పవన్

ఓటమి భయం లేదు కాబట్టే 2019 లో పోటీ చేశాం

ఓడినా అడుగు ముందుకే వేశాను. మనం నిలబడ్డాం. పార్టీని నిలబెట్టాం.

ఎన్నికల్లో అసెంబ్లీ గేటు కూడా తాకలేవు అని ఛాలెంజ్ చేసి

తొడలు గొట్టినవారికి బుద్ధి వచ్చేలా ఆ గేట్లను బద్దలు కొట్టాం

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో 21 మంది ఎమ్మెల్యేలు, పార్లమెంట్‌లో ఇద్దరు ఎంపీలతో అడుగు పెట్టాం

దేశమంతా తల తిప్పి తిరిగి చూసేలా వంద శాతం స్ట్రైక్ రేట్‌తో ఘన విజయం సాధించాం

జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభ
పిఠాపురం మండలం చిత్రాడ వద్ద
జయకేతనం సభ
హాజరైన నాదెండ్ల మనోహర్,
నాగబాబు, బాలినేని





**పిఠాపురం**

పిఠాపురంలోని చిత్రాడలో నిర్వహించిన జనసేన జయకేతనం సభలో పవన్ కల్యాణ్ గర్జించారు. నిర్భంధాలను చిత్తు చేసి.. అధికార పీఠం ఎక్కిన తీరును ప్రస్తావించారు. అన్యాయాన్ని, అక్రమాలపై తన పోరాటం ఎప్పటికీ ఆగదని ఉద్ఘాటించారు. పవన్ తన ప్రసంగం ప్రారంభిస్తూ.. ఎంతో స్ఫూర్తిదాయకమైన పాటను ప్రస్తావించారు. అచ్చుమిల్లై.. అచ్చుమిల్లై అంటూ సాగే పాటను పాడారు. భయం లేదు.. భయం లేదు.. అంటూ తన ధైర్యానికి -

## అలాంటివి అస్సలు

# సహించను



- చంద్రబాబు స్వీట్ వార్నింగ్
- కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే చాలా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది
- జిల్లాల్లో ఇన్‌చార్జ్ మంత్రులు తప్పనిసరిగా పర్యటించాలి
- అభివృద్ధి, ప్రభుత్వ కార్యక్రమాలపై అధికారులతో సమీక్షలు నిర్వహించాలి
- గ్రూపు రాజకీయాలకు ఎక్కడా తావు ఇవ్వకూడదు

**అమరావతి**

తెలుగుదేశం ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు, నేతలతో ఇవాళ (సోమవారం) ఏపీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. టెలీకాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు పలు కీలక అంశాలపై నేతలకు దిశానిర్దేశం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే చాలా కార్యక్రమాలకు శ్రీకారం



జమ్ముకశ్మీర్‌లో

## యాక్టివ్‌గా విదేశీ ఉగ్రవాదులు

- 60 మంది విదేశీ ఉగ్రవాదులు యాక్టివ్‌గా ఉన్నట్లు ఓ నివేదిక
- కశ్మీర్‌లో జరుగుతున్న చొరబాటుదారుల హింసలో 17 మంది స్థానిక ఉగ్రవాదులు
- లష్కరే తోయిబాతో పాటు జేష్ ఏ మొహమ్మద్, హిజ్బుల్ ముజాయిద్దీన్ తీవ్రవాదులు కూడా ఉన్నారు.

# భారీ స్థాయిలో అమరావతి ఓఆర్ఆర్

- ప్రపంచస్థాయి రాజధానిగా అమరావతి
- భారీ ఎత్తున ఓఆర్ఆర్ నిర్మాణం
- 5 జిల్లాల్లో 121 గ్రామాల మీదుగా అమరావతి ఓఆర్ఆర్
- హైదరాబాద్ ఓఆర్ఆర్ కంటే ఇది ఎక్కువ పొడవు



**అమరావతి**

ఏపీ ప్రభుత్వం మరో భారీ ప్రాజెక్టుకు సంకల్పించింది. అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలోచనకు అనుగుణంగా భారీ స్థాయిలో అమరావతి అవుటర్ రింగ్ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు. అమరావతి ఓఆర్ఆర్ మొత్తం 189.9 కిలోమీటర్ల పొడవు ఉండనుంది. తెలంగాణలోని హైదరాబాద్ ఓఆర్ఆర్ కంటే ఇది ఎక్కువ పొడవు అని తెలిసిందే. అమరావతి ఓఆర్ఆర్ భూ సేకరణకు అధికారులను నియమించి, మరోవైపు ఎన్ హెచ్ ఏఐ ప్రతిపాదిత ఎలైన్ మెంట్లో .

# కేంద్రం 2150 కోట్లు ఇవ్వడం లేదు



- తమిళనాడు బడ్జెట్‌లో మంత్రి ఆరోపణ
- హిందీ భాష అమలు వివాదం నేపథ్యంలో.. కేంద్రం మోసానికి పాల్పడినట్లు విమర్శ
- సమగ్ర శిక్షా స్కీమ్ కింద అందాల్సిన 2150 కోట్ల నిధుల్ని కేంద్రం రిలీజ్ చేయడంలేదు
- ప్రభుత్వ పాఠశాల విద్యార్థులపై ప్రభావం పడకుండా ఉండేందుకు.. ఉద్యోగుల జీతాల కోసం నిధుల్ని ఉంచినట్లు తెలిపారు.

# 'సకల శాఖ మంత్రి నారా లోకేష్'

- చంద్రబాబు రాజకీయ జీవితంలో ప్రభుత్వ విద్యపై సాఫ్ట్ కార్నర్‌తో ఆలోచించారా
- పుస్తకాలపై వైఎస్ జగన్ బొమ్మలు ఉన్నాయని ఓర్వలేకపోయారు
- "ప్రభుత్వ పథకాలపై చంద్రబాబు బొమ్మలు లోకేశ్‌కు కానరాలేదా?
- కూటమి పాలనలో పాఠశాల విద్యా వ్యవస్థను నాశనం




**తాడేపల్లి**


రాష్ట్రంలో విద్యా శాఖను భ్రష్టు పట్టిస్తున్నారని, లోకేష్ సకల శాఖ మంత్రిగా పనిచేస్తున్నారంటూ వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి మేరుగు నాగార్జున మండిపడ్డారు. శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో చంద్రబాబు రాజకీయ జీవితంలో ప్రభుత్వ విద్యపై సాఫ్ట్ కార్నర్‌తో ఆలోచించారా? అంటూ ధ్వజమెత్తారు. విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించలేకపోతున్నారని.. పుస్తకాలపై వైఎస్ జగన్ బొమ్మలు ఉన్నాయని ఓర్వలేకపోయారంటూ దుయ్యబట్టారు. "ప్రభుత్వ

# సంపాదకీయం

## పతనావస్థలో ప్రజాస్వేచ్ఛ

తన ఇస్లాం వ్యతిరేకతను తెలపడానికి ఇరాకీ వలసజీవి సల్వాన్ మోమికాను భావప్రకటన స్వేచ్ఛను గౌరవిస్తూ స్వీడెన్ పోలీసులు 2023లో అనుమతించారు. అతను స్వీడెన్ సెంట్రల్ మసీదు బయట ఖురాన్‌ను కాల్చాడు. 29 జనవరి, 2025న మోమికాను రాజధాని స్టాక్‌హోంలో చంపారు. ఈ హత్యలో విదేశీ ప్రభావం ఉండచ్చని ప్రధాని ఉల్ఫ్ క్రిస్టర్సన్ అన్నారు. ఉప ప్రధాని ఎబ్బా బుష్ ఈ హత్యను ఖండించారు. ఇది మా పారదర్శక ప్రజాస్వామ్యానికి ముప్పన్నారు. నిందితులను అరెస్టుచేశారు. ఇరాక్ రాజధాని బాగ్దాద్‌లో స్వీడెన్ రాయబారి కార్యాలయం ముందు నిరసన తెలిపారు. స్వీడెన్ రాయబారిని నగరం నుంచి బహిష్కరించారు. ఇది 1988లో 'సైతాను శ్లోకాలు' నవల రాసినందుకు కక్షతో సల్మాన్రష్దీ పై 2022లో ఇరాన్ హత్యా ప్రయత్నం లాంటిది. స్వేచ్ఛావాద స్వీడెన్ సమాజంలో భావప్రకటన స్వేచ్ఛలో భాగమైనా మతద్వేషం అపాయమని, దాన్ని హింసతో అరికట్టాలని భావించారు. ఖురాన్ దహన నేరానికి స్వీడెన్ రాజ్యం శిక్షించే ముందు మోమికాను చంపారు. ఫిబ్రవరి 4 న మరో నిందితుడు సల్వాన్ నాజెమ్‌కు అప్పీల్ అవకాశంతో శిక్ష, 4 వేల క్రోనార్ల జరిమానా విధించారు. నిందితులు మతవిమర్శ పరిధి దాటారని కోర్టు వ్యాఖ్యానించింది. స్వీడెన్ 20 వ శతాబ్దంలో మతనింద వ్యతిరేక చట్టాలను వదిలేసింది. కొన్నేళ్ళుగా స్కాండినేవియన్ దేశాల్లో మతోన్మాదం పెరిగింది. ప్రభుత్వాలు భావప్రకటన స్వేచ్ఛను నియంత్రించాయి. గతేడాది డెన్మార్క్ మతనింద నిరోధ చట్టాలను పునరుద్ధరించింది. స్వీడెన్ మతవిద్వేష చట్టాలను అమలుచేస్తోంది. మత తాత్వికత, మత గ్రంథాలు, మత విమర్శలను అడ్డుకుంటోంది. ప్రపంచ మతవిద్వేష నియంత్రణ చట్టాలతో పోల్చితే స్వీడెన్ శిక్షలు తక్కువ. ఇరాన్ లాంటి దేశాల్లో మత విమర్శకు మరణదండనే. ఇంగ్లండ్ నిఘాను పెంచింది. 1984 లో పెద్దన్న మిమ్ము గమనిస్తున్నాడని టివిలలో ప్రజలను హెచ్చరించింది. అంతర్జాల ఆగడాలపై తీవ్ర చర్యలతో 2024లో సామాజిక మాధ్యమాలను కట్టడి చేసింది. యుకె పౌరుడు మార్టిన్ ఫ్రాస్ట్ కూతురును పాలస్తీనాపై యుద్ధంలో ఇజ్రాయెల్ చంపింది. మోమికా హత్యకు నిరసనగా ఫ్రాస్ట్ ఖురాన్‌ను కాల్చాడు. అతనిపై ప్రభుత్వం విచారణ చేస్తోంది. మతవిద్వేష నియంత్రణ చట్టాలను ఇంగ్లండ్ 2008లో రద్దు చేసింది. ఖురాన్ ముస్లింల పవిత్ర గ్రంథం. దానిపై నీ ఇష్టా ప్రవర్తన వారికి తీవ్ర బాధను కలిగిస్తుంది. మనది సహనశీల దేశం. అయినా ఖురాన్ దహనాన్ని సహించదు అని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. నాజీలు ఆర్యేతర మత సాహిత్య, చరిత్ర పుస్తకాలను కాల్చిన పక్షపాత ధోరణి ఖురాన్ ప్రతుల దగ్ధంలో కనిపిస్తుంది. నాజీలు కాల్చిన పుస్తకాలు, భవనాలు, తీసిన ప్రాణాలు యూదులవి. ఇస్లాం- ద్వేషంతో ఇస్లామేతరులు కాలుస్తున్న పుస్తకాలు వారివే. కూలుస్తున్న మసీదులు, చర్చిలు, కట్టడాలు దేశచారిత్రక సంపద. బైబిల్, గాంధీ, అంబేద్కర్ విగ్రహాల అపవిత్రం, సంఘ్ జాతీయ పతాకాన్ని అవమానించడం ఉన్మాదాలే. ఏ ప్రేరణతో చేసినా ఆక్షేపణలే. ఉదారవాద సమాజాలు అపచారాలను నేరమయం చెయ్యవు. ప్రతి ప్రత్యామ్నాయ చర్యా సంఘ మనోభావాలను 'నొప్పించినట్లు' ఇతరుల ప్రతి చర్యా కొందరి అవమానం. మత భక్తులకు సమాజ చర్యలు తమ నమ్మకాల, గ్రంథాల, మతచిహ్నాల భంగాలు. మతచర్యలు నాస్తికులకు అస్తవ్యస్తమే. ఒక జాతీయతకు మరొక జాతీయత నియమప్రవర్తనలు అగౌరవాలు. స్త్రీ పురుషులకు పరస్పర అసభ్యకర సంభాషణలు అభ్యంతరాలు. పురుషాధిపత్య హాస్యాలు స్త్రీల అవమానాలు. ఇవన్నీ సమాజంలో ఉదార రహిత, అసహన భాగాలు. విస్తృతంగా అనువర్తించే విద్వేష నియంత్రణ చట్టాలు హాస్యం, కళాత్మకత, సృజనాత్మకత, చర్చలేని ఆధిపత్యానికి దారితీస్తాయి. ద్వేషపూరిత, అవమాన ఉపన్యాసాల నియంత్రణ చట్టాలను కొందరి భావాలను నిరోధించడానికే ఉపయోగిస్తారు. ఐరోపా దేశాల్లోనూ ఇప్పుడు ముస్లిం వ్యతిరేక కార్యక్రమాలు పెరిగాయి. ఆ ప్రభుత్వాల ముస్లిం వ్యతిరేక మద్దతును పారదర్శక, ప్రజాస్వామ్య సమాజాలు సమర్థించవు. విద్వేష నియంత్రణ చట్టాలను మైనారిటీల, అణగదొక్కబడిన వర్గాల నోర్లు మూయించడానికి వాడిన ఉదంతాలు చరిత్రలో ఉన్నాయి. నియంత్రణ చట్టాల పక్షపాతంతో ద్వేషం, అసహనం తలెత్తుతాయి. బాధితులకే అన్యాయం జరుగుతుంది. పీడితుల ప్రశాంత నిరసనల నిరాకరణతో అశాంతి, హింస, అసాంఘిక చర్యలు పెరుగుతాయి. సామాజిక విభేదాల, సంఘర్షణల నిలుపుదలకు వాక్ స్వాతంత్ర్యం తప్పనిసరని పరిశోధనలు నివేదిస్తున్నాయి. సామాజిక మాధ్యమాల, ఇంటర్‌నెట్, స్మార్ట్ ఫోన్ల యుగంలో పాలకవర్గ ఆధిపత్య నియంత్రణ, పాలితవర్గ పక్షపాతం, మత సామరస్యం అవసరం.

# పరిహారం వినియోగదారుని హక్కు!




వస్తువులు, సేవల నాణ్యత, సామర్థ్యం, స్వచ్ఛత, ధర, ప్రమాణం.. వీటికి సంబంధించిన సమాచారాన్ని తెలుసుకొనే హక్కును కలిగి ఉండటమే వినియోగదారుల యొక్క హక్కు అని అర్థం. 1962, మార్చి 15న అమెరికా దిగువ సభలో వినియోగదారు హక్కుల బిల్లును ప్రతిపాదించగా అమెరికా మాజీ అధ్యక్షుడు జాన్ ఎఫ్ కెనడి అమెరికా ప్రజలకు మొదటిసారిగా నాలుగు వినియోగదారుల హక్కులు ప్రకటించాడు. 1972లో అంతర్జాతీయ వినియోగదారుల సంఘాల సంస్థ ప్రాంతీయ సంచాలకుడు అన్వర్ ఫజల్ మార్చి15 తేదీని ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవంగా పరిగణించాలని తీర్మానించారు. దాంతో ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 20 సంఘాలు, సంస్థలు 1973 మార్చి 15 ని వినియోగదారుల హక్కుల దినంగా పాటించాయి. భారత దేశంలో 1986లో వినియోగదారుల ప్రయోజనార్థం, వారి హక్కుల పరిరక్షణ కోసం వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం రూపొందించారు. భారత రాష్ట్రపతి ఆమోదంతో 1986 డిసెంబర్ 24న ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ చట్టం ప్రకారం వినియోగదారులకు ఆరు హక్కులు ప్రకటించింది. వినియోగదారుల రక్షణ మానవ ప్రాణాలకు, ఆస్తికి ప్రమాదకారక వస్తువులు, సేవల నుంచి రక్షణ పొందే హక్కు... అవసరాలు తీర్చడమే కాకుండా, దీర్ఘకాలం మన్నే వస్తువులు, సేవలను పొందాలి. సమాచారం పొందే హక్కు...అవాంఛిత వ్యాపార కార్యకలాపాల నుంచి వినియోగ దారులకు రక్షణ కల్పించేందుకు వస్తు నాణ్యత, బరువు, స్వచ్ఛత, పుష్టి, ప్రమాణం గురించి తెలియజేయాలి. నాణ్యమైన సేవలు పొందే సమాచారాన్ని తెలుసుకునే హక్కు ఉంది. వస్తువులను, సేవలను ఎంపిక చేసుకునే హక్కు...వివిధ రకాల వస్తువులు, సేవలు పొందేటప్పుడు వాటి మధ్య రేటు తెలుసు కోవడం మంచిది. సముచిత రేటులో నాణ్యత, సేవలు పొందడం. ప్రాతినిధ్యం వహించే హక్కు...వినియోగ దారుల ఆసక్తిని, వారి అవసరాలను సరైన వేదికలు, ఫోరంలలో వినిపించడం. వినియోగదారుల సంక్షేమార్థం ఏర్పాటు చేసిన వివిధ వేదికలలో ప్రాతినిధ్యం వహించడం. వినియోగదారుల ఫోరంలో విజ్ఞప్తి చేయడం ద్వారా సేవాలోపాలు, వస్తు లోపాల నుండి పరిహారం పొందే హక్కు... వినియోగదారులు మోసానికి గురయినప్పుడు ఫోరంలో కేసులు వేసి, తగిన పరిహారాన్ని పొందడం. వినియోగదారుల విద్య హక్కు... వినియోగదారులు నిరంతరం తమ హక్కులను తెలుసుకుంటూ, తమ జ్ఞానాన్ని పెంచు కోవడం, నైపుణ్యాలను పెంపొందించు కోవడం ఎంతో అవసరం. గ్రామీణ ప్రాంతాలలో వినియోగదారులు హక్కుల పట్ల అవగాహన లేక ఎంతో మోసపోతున్నారు. భారత ప్రభుత్వం 1989లో మార్చి 15వ తేదీని వినియోగదారుల దినోత్సవంగా ప్రకటించింది. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం మనం ప్రపంచ వినియోగదారుల దినోత్సవాన్ని మార్చి 15 న జరుపుకుంటున్నాం. నూతన వ్యాపారాభివృద్ధి సంస్కరణల వల్ల ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఆన్‌లైన్‌లో, ఈ-కామర్స్, టెలిషాపింగ్ విధానంలో వస్తువుల్ని కొనుగోలు చేస్తున్నారు. ప్రజలను మోసగించే సైబర్ నేరాలు దీనివల్ల చోటుచేసుకుంటున్నాయి. వినియోగదారులను తప్పుడు ప్రకటనలు, సందేశాలతో మోసగించడం పెరిగిపోతున్నది. దీంతో వినియోగదారుల హక్కుల రక్షణ కోసం కొత్త చట్టాల ఆవశ్యకత ఏర్పడింది. 1986నాటి చట్టం స్థానంలో 2019లో మరో చట్టాన్ని రూపొందించారు. అది ఈ 2020 సంవత్సరంలో అమలులోకి వచ్చింది. వాణిజ్య వ్యాపారాల్లో, ప్రభుత్వ యంత్రాంగంలో, సేవా సంస్థల్లో పనిచేసే వారు నిర్లక్ష్యంగా, మోస పూరితంగా వ్యవహరించి నప్పుడు కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రపంచంలోని చట్టాలన్నింటి కన్నా మెరుగ్గా భారత దేశంలో తొలిసారి 1986లో వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టాన్ని రూపొందించారు. తక్కువ సమయంలో, అతి తక్కువ రుసుముతో, దళారుల ప్రమేయం లేకుండా జిల్లా, రాష్ట్ర, జాతీయ వినియోగదారుల ఫోరాల్ని, కమిషన్లను ఆశ్రయించి వ్యక్తిగతంగా సత్వర న్యాయం పొందే సౌలభ్యం దీని ద్వారా లభించింది. ఇప్పుడు సైబర్ నేరాల కారణంగా దాని స్థానంలో కొత్త చట్టాన్ని తెచ్చారు. ఈ నూతన చట్టాన్ని 2020 జూలై 20 నుంచి దేశవ్యాప్తంగా అమలు పరుస్తున్నారు. వినియోగ దారులకు తక్కువ ఖర్చులో, ఇబ్బందులకు తావు లేని రీతిలో, శీఘ్రంగా ఫిర్యాదులను పరిష్కరించే వెసులుబాటు కల్పించాలనే సంకల్పంతో దేశ వ్యాప్తంగా వేరు వేరు స్థాయిలలో వినియోగదారు వేదికలను నెలకొల్పడం జరిగింది. వినియోగదారు రక్షణ చట్టంలోని 9వ సెక్షన్ మూడు అంచెల వివాద పరిష్కార సంస్థల ఏర్పాటుకు మార్గం సుగమం చేసింది. (ఎ) కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ ద్వారా ఏర్పాటు చేసే జాతీయ వినియోగదారు వివాదాల పరిష్కార సంఘం. ఈ కోర్టునే జాతీయ సంఘంగా వ్యవహరిస్తారు. (బి). కేంద్ర ప్రభుత్వం ముందస్తు అనుమతితో రాష్ట్ర ప్రభుత్వం ఒక నోటిఫికేషన్ ద్వారా ఏర్పాటు చేసే రాష్ట్ర వినియోగదారు పరిష్కార సంఘం. ఈ కోర్టునే రాష్ట్ర సంఘంగా కూడా వ్యవహరిస్తారు. (సి). రాష్ట్ర ప్రభుత్వం ఒక నోటిఫికేషన్ ద్వారా ఆ రాష్ట్రంలోని ప్రతి జిల్లాలోనూ ఏర్పాటు చేసే వినియోగదారు వివాదాల పరిష్కార వేదిక. ఈ కోర్టునే డిస్ట్రిక్ట్ ఫోరమ్ గా కూడా వ్యవహరిస్తారు. ఈ ఏజెన్సీలన్నీ వాటి స్వభావం, అధికారాల పరంగా క్వాసీ- జ్యుడీషియల్ యంత్రాంగంగా పని చేస్తాయి. జాతీయస్థాయిలో సెంట్రల్ కన్స్యూమర్ అథారిటీ అనే ప్రత్యేక వ్యవస్థను రూపొందించి తగిన విచారణాధికారాలు, విచక్షణాధికారాలు కల్పించారు. ఇందులో డైరెక్టర్ జనరల్ స్థాయి అధికారితో కూడిన కమిటీ ఉంటుంది. నేరాలకు పాల్పడినట్లు నిరూపితమైన వ్యక్తులపై, సంస్థలపై అవసరమైన చర్యలు తీసుకుంటారు. నూతన చట్టం ప్రకారం.. అరెస్టులు చేయించే అధికారం, మూడు సంవత్సరాల వరకు జైలు శిక్షను, పది లక్షల రూపాయల వరకూ జరిమానాను విధించే అధికారం సెంట్రల్ అథారిటీకి ఉంటుంది. జిల్లా కమిషన్లు ఇచ్చిన తీర్పులపై ఉన్నత రాష్ట్రస్థాయి కమిషన్‌ను ఆశ్రయించేందుకు వ్యతిరేక పార్టీ కనీసం యాభైశాతం లేదా రూ.25 వేలు రాష్ట్ర కమిషన్‌లో డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. గతంలో ఉన్న 30 రోజులకు బదులుగా 45 రోజులుగా కాలవ్యవధిని నిర్ణయించారు. రాష్ట్ర కమిషన్‌లో ప్రెసిడెంట్‌తో పాటు విధిగా నలుగురు సభ్యులుండాలి. రెండు బెంచీలు నిర్వహించి వినియోగ దారులకు సత్వర న్యాయం అందించేందుకు కృషిచేయాలి. ఈ మేరకు రాష్ట్రాలను కేంద్రం ఆదేశించింది. భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో అధ్యక్షులు, సభ్యుల నియామకం కాలాన్ని ఐదేండ్లకు బదులు నాలుగేండ్లకు కుదించారు. గరిష్ఠ వయస్సు 65 ఏండ్లుగా నిర్ణయించారు. రాష్ట్ర లీగల్ సెల్ అథారిటీ ఆధ్వర్యంలో వినియోగ దారుల హక్కుల పరిరక్షణ గురించి విస్తృతంగా ప్రచారం చేయాలి. నూతన వినియోగ దారుల హక్కుల పరిరక్షణ చట్టంపై సమగ్ర అవగాహన కల్పించేందుకు పాఠశాలల్లో, కళాశాల, విశ్వ విద్యాలయాల్లో పాఠ్య పుస్తకాల్లో, పాఠ్యాంశాల్లో వినియోగ దారుల విద్య, చట్టం ప్రాధాన్యం, అమలుపై గురించి తెలియ జేయాలి.

# పర్యావరణంపై నేతల నిర్లిప్తత

ప్రజలలో పర్యావరణం పట్ల పెరుగుతున్న స్పృహను ఇటీవల జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ప్రతిబింబిస్తున్నాయి. అధికారంలో ఉన్న పార్టీకి వ్యతిరేకంగా ఎందుకు ఓటు వేశారని పోల్‌స్టర్లు ప్రజలను అడిగినప్పుడు ఢిల్లీ గుండా వెళ్ళే 22 కి.మీ. పొడవునా యమునా నదిలో కాలుష్యం ప్రధాన సమస్యగా పేర్కొన్నారు. ఆ తర్వాత విషపూరిత వాయు కాలుష్యం, ఢిల్లీలో పేరుకుపోయిన చెత్తలను ప్రధాన సమస్యలుగా ప్రజలు ప్రస్తావించారు. ఇప్పటివరకు, పర్యావరణ సమస్యలు రాజకీయ పార్టీల మేనిఫెస్టోలలో మాత్రమే కనిపిస్తూ వచ్చాయి. కానీ బహుశా దేశంలో మొదటి సారిగా ఢిల్లీ ఎన్నికల్లో ఆయా సమస్యలపై ప్రజలు గళం విప్పారు. ఈ ప్రజా చైతన్యం దేశ పర్యావరణ వ్యవస్థలో తగు మార్పుకు దారితీస్తుందని ఆశిద్దాం. అయితే, మన ప్రభుత్వాలు, రాజకీయ నేతలు పర్యావరణ సమస్యలను పట్టించుకోవడం లేదని చెప్పలేం. అయినా ఈ సమస్యలు రోజురోజుకూ మరింత తీవ్రతరం ఎందుకు అవుతున్నాయో గమనించని పక్షంలో ఎన్ని ప్రయత్నాలు చేసినా ప్రయోజనం ఉండదు. ఉదాహరణకు ఢిల్లీ యమునా కాలుష్యాన్ని తీసుకోండి. ఇప్పుడు ఢిల్లీలో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం యమునా నది ప్రక్షాళన గురించి దృష్టి సారిస్తున్న సమయంలో ఈ వాస్తవాలను పరిగణనలోకి తీసుకోవాలి. గతంలో కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యమునా నదిని శుభ్రపరచడం గురించి తీవ్రంగా ఆలోచించలేదని చెప్పలేం. మురుగునీటి కాలువగా మారిన నదిని శుభ్రం చేయాలనే ఉద్దేశం అన్ని ప్రభుత్వాలు వ్యక్తం చేశాయి. పైగా, అందుకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారీగా నిధులు ఖర్చు చేశాయి. అధికారిక అంచనా ప్రకారం, 2017 నుండి 2021 మధ్య నాలుగు సంవత్సరాలలో రూ. 6,500 కోట్లు ఖర్చు చేశారు. ఇది చాలా పెద్ద మొత్తం. కాబట్టి, పర్యావరణం ప్రభుత్వ నిబద్ధత లేదా నిధుల గురించిన సమస్య కాదని గ్రహించాలి. పైగా, నదిని శుభ్రం చేయడానికి ఒక ప్రణాళిక ఉంది. ఇది ఢిల్లీ గురించి కాబట్టి, సుప్రీం కోర్టు నుండి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ వరకు దాదాపు ప్రతి కోర్టులో ఈ కార్యాచరణ ప్రణాళికను సమీక్షించడానికి క్రియాశీల కేసులు ఉన్నా యి. ప్రతి నెలా, రాష్ట్ర ప్రభుత్వం ఒక నివేదికను శ్రద్ధగా తయారు చేసి కోర్టులలో దాఖలు చేస్తున్నది. కాబట్టి కొత్త ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిన తర్వాత గత ప్రభుత్వం ఏమీ చేయలేదని లేదా ఎవరూ పట్టించుకోలేదని భావించకూడదు. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ప్రజలను ఆకట్టుకునేందుకు ప్రదర్శించిన వాక్చాతుర్యం అధికారంలోకి వచ్చిన తర్వాత అవసరమైన, కీలకమైన పరిగణించదగిన చర్యలకు పనికిరాదని గ్రహించాలి. నిధులు, ఆసక్తి, కార్యాచరణ ప్రణాళిక ఉన్నప్పటికీ, నది స్థితిలో స్పష్టంగా ఎందుకు మార్పు రావడం లేదో గ్రహించాలి. ఢిల్లీ కాలుష్య నియంత్రణ కమిటీ దాఖలు చేసిన నెలవారీ నివేదికల ప్రకారం, చాలా నెలల్లో, నది నీటి నాణ్యత, పల్లా వద్ద నగరంలోకి ప్రవేశించేటప్పుడు లేదా వజీరాబాద్ వద్ద నీటిని తీసుకునే ప్రదేశం నుండి చాలా బాగుంటుంది. కానీ ఢిల్లీ గుండా దాని 22 కి.మీ ప్రయాణంలో కొన్ని కిలోమీటర్లలోనే అది చనిపోతుంది. వాస్తవం ఏమిటంటే, అది ప్రభావవంతంగా ఉండేలా కార్యాచరణ ప్రణాళికను తిరిగి రూపొందించాల్సిన అవసరం ఉంది. సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ (సిఎస్ఇ) డైరెక్టర్ జనరల్ సునీతా నరైన్ ఇటీవల పర్యావరణం, అభివృద్ధి అంశాలపై రాసే భారతదేశానికి చెందిన జర్నలిస్టుల వార్షిక సమావేశం అనిల్ అగర్వాల్ డైలాగ్ 2025లో మాట్లాడుతూ, మన దేశంలో పర్యావరణ నిర్వహణ ఖరీదైనది, సమ్మిళితం కానిదని విచారం వ్యక్తం చేశారు. మనం 2025లో ముందుకు సాగుతున్న కొద్దీ మంచి, చెడు వార్తలు ఉన్నాయి. శుభవార్త ఏమిటంటే పర్యావరణ స్పృహ పెరిగింది. 2025 ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు స్వచ్ఛమైన గాలి, స్వచ్ఛమైన యమునా, వీధుల్లో చెత్త వంటి అంశాలపై ఓటర్లు ఆందోళన చెందుతున్న సమస్యలని వెల్లడైంది. ప్రభుత్వాలు పర్యావరణం కోసం కార్యక్రమాలను ప్రకటించాల్సి వచ్చింది అని ఆమె చెప్పారు. మరోవంక, రైతులు తమ నేల, నీటి గురించి శ్రద్ధ వహించడంబీ పరిశ్రమలకు ఎటువంటి సంఘర్షణలు లేకుండా వనరుల భద్రత అవసరమని గుర్తించడం జరుగుతున్నట్లు ఆమె పేర్కొన్నారు. అయితే, మనం తగినంత ప్రతిష్ఠాత్మకం కాని కార్యక్రమాలుబీ బలహీనమైన సంస్థలుబీ ఖరీదైన సమ్మిళితం కానీ పర్యావరణ నిర్వహణ మార్గంతో నిండి ఉన్నాం అని ఆమె తెలిపారు.

ఈ సందర్భంగా సిఎస్ఇ విడుదల చేసిన "2025 స్టేట్ ఆఫ్ ఇండియాస్ ఎన్విరాన్‌మెంట్" నివేదిక ప్రకారం భారతదేశం నగరాల్లో 42 నగరాలు ప్రపంచంలోని 50 అత్యంత కలుషిత నగరాల్లో ఒకటిగా ఉన్నాయి. మన దేశంలోని మున్సిపల్ పాలన భారీ వైఫల్యాన్ని ఈ అనేకులు సూచిస్తున్నాయి. సూరత్, ఇండోర్ వంటి నగరాల విజయవంతమైన నమూనాలు ఉన్నప్పటికీ దేశంలో అత్యధికంగా నగరాలు పాలనా వైఫల్యానికి చిహ్నాలుగా మిగిలాయి. కాలక్రమేణా, నీటి సమస్యలు మరింత దిగజారిపోతున్నాయి. నీటిని పొదుపుగా మార్చాలని మనం గుర్తించాలి. మొత్తం నీటి సరఫరాను జాతీయం చేసి రేషన్ చేయాలి లేదా నీటికి తగినంత ధర నిర్ణయించాలి అని ప్రణాళిక సంఘం మాజీ డిప్యూటీ చైర్మన్ మాంటెక్ సింగ్ అహ్లువాలియా సూచించారు. పరిశ్రమల విషయంలో కాలుష్యం, మురుగునీటి అంశాలపై ఎటువంటి రాజీ ఉండకూడదని ఆయన తేల్చి చెప్పారు. చిన్నవి లేదా పెద్దవి అనే దానితో సంబంధం లేకుండా కాలుష్య కారకం చెల్లించాలని సూచించారు. ఢిల్లీ కాలుష్యం విషయంలోనే మురుగు నీటి శుద్ధి కర్మాగారాల (ఎస్‌టిపిలు) నిర్మాణాన్ని ట్రాక్ చేయడంపై మాత్రమే కాకుండా, అడ్డగించి శుద్ధి చేయడానికి తీసుకున్న మురుగునీటి పరిమాణంపై కూడా దృష్టి పెట్టాలి. అంటే ఢిల్లీలోని పెద్ద ప్రాంతాలు భూగర్భ, నీటి వ్యవస్థలకు అనుసంధానించబడలేదని గుర్తించాలి. ఇక్కడ, పీపేజ్ నిర్వహణ కోసం ప్రజలు డీస్లడ్జింగ్ ట్యాంకర్లపై ఆధారపడటం తప్ప వేరే మార్గం లేదు. అయితే, ప్రజలు తమ సొంత మురుగునీటిని నిర్వహించుకుంటారు. దాని వల్లన మురుగునీటి పైపులైన్లను నిర్మించడం, పునరుద్ధరించడం, వాటిని అనుసంధానించబడని ప్రాంతాలకు విస్తరించడంలో ప్రభుత్వం పెట్టుబడి పెట్టవలసిన అవసరం ఉండదు. నగరాలు విస్తరిస్తున్న కొద్దీ వీటి సంఖ్య పెరుగుతోంది. జిపిఎస్ ట్యాంకర్ కదలికను పర్యవేక్షించడానికి ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలి.మరోవంక, ఉపయోగించిన నీరు, బురదను తిరిగి ఉపయోగించుకునేలా డీస్లడ్జ్ చేయబడిన పదార్థాన్ని ట్రీట్‌మెంట్ పాయింట్లకు తీసుకెళ్లడం ముఖ్యం. 'శుద్ధి చేసిన' మురుగునీటిని కాలువల్లోకి విడుదల చేయకుండా, అనధికారిక ప్రాంతాల నుండి శుద్ధి చేయని మురుగు నీటితో కలిపేలా ప్రణాళిక నిర్ధారించాలి. శుద్ధి చేసిన మురుగునీటిని పూర్తిగా తిరిగి ఉపయోగించే విధంగా రీసైకిల్ చేయాలి. ప్రస్తుతం, ఢిల్లీ ఆర్థిక సర్వే ప్రకారం, శుద్ధి చేసిన మురుగునీటిలో 10 శాతం కంటే తక్కువ మాత్రమే తిరిగి ఉపయోగిస్తున్నారు. చాలా ఎస్‌టిపిలు నది ఒడ్డున లేకపోవడంతో శుద్ధి చేసిన మురుగునీటిని నదికి శుద్ధి చేయని మురుగు నీటిని తీసుకువెళ్ళే అదే కాలువలలోకి విడుదల చేస్తున్నారు. దీని ప్రభావం నీటి నాణ్యతపై పడుతుంది. ప్రస్తుతం యమునా నది నుండి నీరు తీసుకొని, మురికి నీటిని తిరిగి ఇస్తున్నాం. తిరిగి నీరు మాత్రమే నదిలో ప్రవహించే విధంగా నీటి శుద్ధి ప్రణాళికలు ఉండాలి. కేవలం ఢిల్లీలో మాత్రమే కాదు అన్ని నగరాలు ఆ విధమైన ప్రణాళికలను అనుసరించాలి. అదే విధంగా పారిశ్రామిక వ్యర్థాల నిర్వహణకు వృత్తాకార విధానం వనరుల పరిరక్షణ, కార్బన్ ఉద్గారాల తగ్గింపులో పరివర్తనాత్మక పాత్ర పోషిస్తుందని ఈ నివేదిక వెల్లడిస్తుంది. 'గుడ్ ప్రాక్టీసెస్ ఇన్ ఇండస్ట్రియల్ వేస్ట్ సర్క్యులారిటీ' అనే నివేదిక 2030 నాటికి 750 మిలియన్ టన్నుల పారిశ్రామిక వ్యర్థాలను తిరిగి ఉపయోగించుకునే సామర్థ్యాన్ని ప్రస్తావించింది. 450 మిలియన్ టన్నుల కంటే ఎక్కువ సహజ వనరులను ఆదా చేస్తుందని, 50-60 మిలియన్ టన్నుల కార్బన్ డయాక్సైడ్ సమానమైన వ్యర్థాలను తొలగిస్తుందని తెలిపింది. వృత్తాకార ఆర్థిక సూత్రాలను అవలంబించడం వల్ల పారిశ్రామిక కార్యకలాపాల పర్యావరణ ప్రభావాన్ని గణనీయంగా తగ్గించవచ్చని అది కనుగొంది. పరిశ్రమలు భారతదేశ జిడిపిలో 30 శాతానికి పైగా దోహదం చేస్తాయి. సహజ వనరులను గణనీయంగా వినియోగించేవి, యు వ్యర్థాలను ఉత్పత్తి చేసేవి కావడంతో అవి కాలుష్యం, కార్బన్ ఉద్గారాలకు కూడా ప్రధాన వనరులు అని సునీతా నరైన్ తెలిపారు. మరోవంక, 2030 నాటికి ఐక్యరాజ్యసమితి భూమి క్షీణత ఎజెండాను నెరవేర్చడానికి, 77 జిల్లాల (వీటిలో 70 శాతం తూర్పు, దక్షిణ భారతదేశంలో ఉన్నాయి) భూమి కోతపై భారతదేశం జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉందని నేచర్‌లో ప్రచురించబడిన 2025 శాస్త్రీయ నివేదిక పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా భూమి క్షీణిస్తోంది.

ల ఈ భూమి కొత్త పంట భూములు, పోడి భూములు, చిత్తడి నేలలు, అటవీ, గడ్డి భూములతో అనుసంధానించిన జనాభాలో దాదాపు సగం మందిని ప్రభావితం చేస్తుంది.

# అసమాన ప్రతిభుడు రాళ్ళబండి

తెలుగు సాహిత్యానికి ఎనలేని సేవలు అందించిన ప్రసిద్ధ సాహితీవేత్త, అవధాన చక్రవర్తి రాళ్ళబండి కవితా ప్రసాద్. ఒకవైపు ఉద్యోగ రంగంలో సమర్థ అధికారిగా పేరు తెచ్చుకుంటూనే, మరో వైపు కవితా క్షేత్రంలో అందెవేసిన చేయిగా, అవధాన ప్రక్రియలో అసమాన ప్రతిభునిగా, నిర్విరామ సాధనలో సాటిలేని మేటిగా వినుతికెక్కిన నిరంతర కృషీవలుడు రాళ్ళబండి. అవధాన విద్యలో పరిపూర్ణత్వం కోసం అంకిత భావంతో చిత్తశుద్ధితో దృఢ సంకల్పంతో శ్రమించి సిద్ధి పొందిన తాపసి ఆయన. కవిత్వం పట్ల మోజుతో తన పేరును తల్లిదండ్రులు పెట్టిన వేంకటేశ్వర ప్రసాద్ పేరును కవితా ప్రసాద్‌గా మార్చుకున్న కవితాభిమాని కవితా ప్రసాద్. సాంప్రదాయ అవధానానికి ఆధునిక పోకడలను నేర్పిన రాళ్ళబండి కవితా ప్రసాద్ కృష్ణాజిల్లా గంపలగూడెం మండలం నెమలిలో 1961 మే 21న జన్మించారు. కవితా ప్రసాద్ నెమలిలో పదవ తరగతి వరకు చదివారు. తండ్రి కోటేశ్వరరాజు ప్రభుత్వ ఉపాధ్యాయుడు కావడంతో తరచూ బదిలీ అయ్యేవారు. ఆ క్రమంలో సత్తుపల్లిలో కవితా ప్రసాద్ డిగ్రీ చేశారు. అవధాన విద్య ఆరంభ వికాసాలపై ఉస్మానియా విశ్వ విద్యాలయంలో పీహెచ్‌డీ చేశారు. అనంతర కాలంలో ఇదే యునివర్సిటీ నుండి గౌరవ డాక్టరేట్ పొందారు. కవితాప్రసాద్ చిన్నప్పటి నుంచే సాంస్కృతిక రంగం పట్ల ఆసక్తి కనబరిచారు. అవధాన విద్య పట్ల మక్కువ పెంచుకొని జీవితకాలం ఆ ప్రక్రియలో రాణించారు. దాదాపు 500కి పైగా అవధాన సభలను ఆయన నిర్వహించారు. అష్టావధానం, శతావధానం, ద్విశతావధానం, నవరసావధానం, తదితర విశిష్టమైన, అతి క్లిష్టమైన దశలను సమర్థంగా పరిచయం తెలుగు సాహితీ లోకానికి చేశారు. తెలుగు నేలపై గుబాళించిన ఈ ప్రాచీన సాహితీ ప్రక్రియలను ఎల్లలు దాటించారు. అమెరికాలోని తెలుగు భాషా, సాహితీ ప్రియులు ఆయన కోసం ప్రత్యేక వేదికలను ఏర్పాటు చేశారు. ఈ కృషిలో కొంత ఆయన జీవితకాలం లోనే గ్రంథస్థం అయింది. అలా ఒంటరి పూలబుట్ట, పద్మ మంటపం, అగ్నిహింస, ఇది కవి సమయం తదితర సంపుటులను వెలువరించారు.ఆధునిక నృత్య రూపక ప్రక్రియలో పంచకన్య, పంచకావ్యాలను రచించారు. ఈ రూపకాలను 24 గంటల్లోనే సిద్ధం చేసి ప్రముఖ నృత్య కారిణి మంజు భార్గవితో ప్రదర్శింప జేయడం అప్పట్లో సంచలనం సృష్టించింది. కవితాప్రసాద్ కృష్ణా జిల్లా, గంపలగూడెం మండలం, నెమలి గ్రామంలో 1961, మే 21వ తేదీన జన్మించారు. తల్లిదండ్రులు పెట్టిన పేరు వేంకటేశ్వర ప్రసాదరాజు. కవిత్వం పట్ల మోజుతో తన పేరును కవితా ప్రసాద్‌గా మార్చుకున్నారు. తండ్రి కోటేశ్వర రాజు తెలుగు పండితులు.

తల్లి పేరు రత్నవర్ధనమ్మ. సత్తుపల్లిలో గణితశాస్త్రం ఐచ్ఛిక అంశంగా పట్టభద్రులయ్యారు. ఉస్మానియా విశ్వ విద్యాలయంలో అవధాన విద్యపై మసన చెన్నప్ప పర్యవేక్షణలో పి. హెచ్.డి. చేశారు. కవితా ప్రసాద్ ఉస్మానియా యూనివర్సిటీలో చాలా తక్కువ మంది చేసే అవధాన విద్య మీద పి. హెచ్.డి పూర్తిచేశారు. ఒక పక్క గ్రూప్ 1 ప్రభుత్వ అధికారిగా ఉద్యోగం చేస్తూనే... మరోపక్క తనకెంతో ఇష్టమైన తెలుగు సాహిత్యంలో శిఖరాలను అందుకున్నారు. ఆశించిన గమ్యాన్ని చేరుకున్నారు. ఆయన 500కు పైగా అవధానాలను నిర్వహించారు. వాటిలో అష్టావధానాలతో పాటుగా శతావధానాలు, ద్విశతావధానాలు ఉన్నాయి. సంప్రదాయ అవధానంతో పాటు కథ, వచన కవిత, గణితం వంటి అనేక ప్రక్రియలను అవధానంలో చొప్పించారు.ఒక సందర్భంలో 25 నిమిషాలలో విచిత్ర అష్టావధానం చేసి అసమాన ప్రతిభను ప్రదర్శించారు. పండితుల మెప్పు పొందారు. వరంగల్ లోని భద్రకాళి దేవాలయంలో ఏకదిన శతకరచన ధార అనే కార్యక్రమాన్ని చేపట్టి ఒకే రోజులో ఆశువుగా శతకాన్ని చెప్పారు. ఆశుకవితా ఝరి పేరుతో గంటకు 500 పద్యాలు ఆశువుగా చెప్పి ఔరా అనిపించు కున్నారు. అవిభక్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రూప్-1 అధికారిగా సాంఘిక సంక్షేమ శాఖలో వివిధ రకాల సేవలను అందించారు. ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక శాఖలో సుదీర్ఘ కాలం సాంస్కృతిక విభాగంలో అనేక హోదాల్లో సేవలు అందించారు. రెండు పర్యాయాలు సంచాలకులుగా పనిచేశారు. ఆయన పర్యవేక్షణలో నాలుగవ ప్రపంచ తెలుగు మహాసభలు తిరుపతిలో జరిగాయి. తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ జాయింట్ డైరెక్టర్‌గా పనిచేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మ ప్రచార పరిషత్ కార్యదర్శిగా ఆయన పనిచేశారు. ఆ కాలంలో 'సప్తగీతధామ', 'కవిసార్వభౌమ' పేరిట వేంకటేశ్వర సంకీర్తనలను రచించి సీడీ రూపంలో అందించారు. దాదాపు పాతికేళ్ల తరువాత ప్రతిష్టాత్మకంగా జరిగిన మహాసభలకు సమన్వయ కర్తగా వ్యవహరించారు. నాటి రాష్ట్ర మంత్రి కడియం శ్రీహరి వద్ద పీయస్ గా బాధ్యతలు నిర్వర్తించారు. కవితా ప్రసాద్ 2015 మార్చి 15న హైదరా బాదులో హృద్రోగంతో మరణించారు.

# దీన్ దయాల్ స్పర్శ్ యోజన పోస్టల్ స్కాలర్షిప్ నకు విజ్ డమ్ హై స్కూల్ విద్యార్థుల ఎంపిక.



నర్సంపేట మార్చి14(వుదయం ప్రతినిధి): నర్సంపేట పట్టణంలోని విజ్ డం హై స్కూల్ విద్యార్థులు జాతీయ పోస్టల్ శాఖ వారి ఆధ్వర్యంలో దీన్ దయాల్ స్పర్శ్ యోజన స్కాలర్షిప్ నకు 9వ తరగతి విద్యార్థులు స్పందన, మామిడాల యశ్వంత్, 7వ తరగతికి చెందిన అసద్, షహజాద్, కొప్పు యశ్వంత్, సుశాంత్, రాజు, భవ్యశ్రీ, రిషిత లు జిల్లా స్థాయిలో వివిధ అంశాల్లో ఉత్తమ ప్రాజెక్టులను సమర్పించినందుకు ఎంపికైనట్లు పాఠశాల డైరెక్టర్ జావేద్ తెలిపారు. ఈ విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరానికి నెలకు 500 రూపాయల చొప్పున సంవత్సరానికి 6000 రూపాయలు స్కాలర్షిప్ కింద అందించినట్లు నర్సంపేట పోస్టల్ ఇన్స్పెక్టర్ సుచేందర్ రావు తెలిపారు. ప్రతీ సంవత్సరం ఈ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభను కనబరిచి స్కాలర్షిప్లకు ఎంపిక కావడం అభినందనీయమని, పోస్టల్ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో అపూర్వ ప్రతిభను చూపి స్కాలర్షిప్లకు ఎంపికైన విద్యార్థులను సుచేంధర్ రావు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ & ప్రిన్సిపాల్ జావేద్, కరస్పాండెంట్ జహంగీర్, అకాడమిక్ అడ్వైజర్ నాజియా ఇక్బాల్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్ పోస్టల్ ఉద్యోగి అశోక్, గైడ్ టీచర్స్ రవీందర్ లు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

# హెూలీ వేడుకలకు దూరంగా గ్రామ ప్రజలు..ఘనంగా శ్రీలక్ష్మి తిరుపతమ్మ తల్లి ప్రభ బండ్ల జాతర..

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/(వుదయం ప్రతినిధి) డోర్నకల్ మండలం ములకలపల్లి గ్రామంలో.. శ్రీ లక్ష్మి తిరుపతమ్మ గోపయ్య స్వామి... మరియు అంకమ్మ,తల్లికి గ్రామ ప్రజలు ప్రభ బండ్ల,లతో భారీ ఊరి ఊరేగింపుగ అంగరంగ వైభవంగా నృత్యాలు చేస్తూ భక్తి శ్రద్ధలతో ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేసి మొక్కులు చెల్లించుకున్నారు..

ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ రాంప్రసాద్ మాట్లాడుతూ.. ఫిబ్రవరి 11 తారీఖున మార్గశుద్ధ పౌర్ణమి రోజున శ్రీ లక్ష్మి తిరుపతమ్మ గోపయ్య స్వామికి కళ్యాణం అనంతరం.. హెూలీ పండుగ రోజున, హెూలీ వేడుకలకు దూరంగా ఉంటూ గ్రామ ప్రజలు ప్రభ బండ్ల తో ఆలయం చుట్ట ప్రదక్షణలు చేసి మొక్కులు చెల్లించుకున్నారని.. ఈ ఆనవాయితీగా మా పూర్వీకుల నుండి వస్తున్నది రాంప్రసాద్ తెలిపారు.. పార్టీలకు అతీతంగా ప్రజలు కలిసి కట్టుగా హెూలీ వేడుకలకు దూరంగా ఉంటూ ఈ వేడుకల్లో పాల్గొంటారని తెలిపారు.. శ్రీ లక్ష్మి తిరుపతమ్మ గోపయ్య స్వామి.. అంకమ్మ తల్లి దీవెనలతో గ్రామ ప్రజలు సంతోషంగా ఉండాలని రాంప్రసాద్ తెలిపారు.. ఈ





కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, బత్తుల శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి నంద్యాల మధు, మండల అధ్యక్షుడు జగదీష్, మాజీ విఆర్ఓ బాబు చందు, కృష్ణ ఉపేందర్, లింగయ్య, కనకయ్య తదితరులు పాల్గొన్నారు

# నేటి నుంచి ఒక్క పూట బడులు.

## మండల విద్యాశాఖ అధికారిని శ్రీదేవి.



ఖానాపురం మార్చి 14 వుదయం ప్రతినిధి.ప్రభుత్వ ఆదేశాల మేరకు రోజు రోజుకు పెరుగుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకొని విద్యార్థిని విద్యార్థులకు వడ దెబ్బ తగలకుండా విద్యార్థుల ఆరోగ్యం కాపాడడం కోసమే ప్రభుత్వము ప్రభుత్వ పాఠశాలలో నేటి నుంచి (శుక్రవారం) నుంచి ఒక్క పూట బడులు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 వరకు పాఠశాలలు స్కూలు నడుస్తాయని మండల విద్యాశాఖ అధికారులు డి శ్రీదేవి తెలిపారు.

ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారిని మాట్లాడుతూ ప్రైమరీ స్కూల్ హై స్కూల్ లోని విద్యార్థులు సకాలంలో పాఠశాలకు చేరుకునే విధంగా విద్యార్థుల తల్లిదండ్రులు సహాయ సహకారాలు విద్యార్థులకు అందించాలని తెలుపుతూ ఉపాధ్యాయులు సకాలంలో ఆయా పాఠశాలకు చేరుకోవాలని విద్యాశాఖ అధికారిని తెలిపారు.

# శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో చండీ హెూమము



అలంపూర్ మార్చి 14 (వుదయం ప్రతినిధి ) జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ పట్టణ కేంద్రంలో శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వారి ఆలయము నందు పౌర్ణమి, శుక్రవారము సందర్భంగా నిర్వహించిన చండీ హెూమము పూజలో 117 మంది భక్తులు పాల్గొన్నారని ఆలయ కార్యనిర్వహణ అధికారి ఆర్. పురందర్ కుమార్ తెలియజేశారు

# రాములోరి కళ్యాణానికి గోటితో వలసిన తలంబ్రాలు



బూర్గంపహాడ్ మార్చి 14(వుదయం ):బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక గాంధీనగర్ కాలనీలోని శ్రీకృష్ణ మందిరం సేవ సమితి బృందం గోటితో వలసిన తలబ్రాలను పాదయాత్రగా వెళ్లి భద్రాచలంలోని శ్రీ సీతారామ చంద్రస్వామి వారి ఆలయంలో సమర్పించారు. ఆలయ సభ్యులు గల్లా నాగభూసయ్య ఆధ్వర్యంలో మహిళలు పాదయాత్రగా వెళ్లి రాములోరిని దర్శించుకున్నారు శ్రీ కృష్ణమందిరంలో గత కొన్ని రోజులుగా గోటితో తలంబ్రాలు స్థానిక సేవా సమితి మహిళ భక్త బృందం అత్యంత భక్తి శ్రద్దలతో కొలిచారు వచ్చే నెలలో జరగనున్న శ్రీ రామ నవమి రాములోరి కళ్యా ణానానికి తలంబ్రాలు అందించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# జగదీశ్వర్ రెడ్డిని సస్పెండ్ చేయడం సిగ్గుచేటు



కొండపాక మార్చి14(వుదయం ప్రతినిధి): ఇచ్చిన హామీలు నెరవేర్చే దారి చూడకుండా, ప్రజలను మభ్యపెట్టి అసత్య ప్రచారాలు చేసుకుంటూ కాలం గడుపుతూ, చేయని పనులను చేసినట్టుగా అసెంబ్లీ సాక్షిగా గవర్నర్ ప్రసంగంలో చూపించే ప్రయత్నం చేస్తున్న అధికార కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజల తరఫున నిలబడి అబద్దాలను ఎత్తి చూపే ప్రయత్నం చేసిన మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డిని అసెంబ్లీ నుండి సస్పెండ్ చేయడం చాలా దారుణం అన్నారు బిఆర్ఎస్ కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్.శుక్రవారం రోజు దుద్దెడ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి ఒక దిక్సూచిగా ఉండాల్సినటువంటి గవర్నర్ చేతనే అబద్ధపు ప్రసంగాలు చేయించడం చూస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్ధ పాలన అర్థమవుతుంది అన్నారు, కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న ఇలాంటి దుశ్చర్యలను తిప్పి కొట్టడానికి కేసీఆర్ నాయకత్వంలో పట్టు బిగించి ప్రజల పక్షాన పోట్లాడేందుకు సిద్ధంగా ఉంది బిఆర్ఎస్ పార్టీ అన్నారు.జగదీశ్వర్ రెడ్డిని సస్పెండ్ చేయడం అంటే రాజ్యాంగాన్ని,తెలంగాణసమాజాన్నికించపరచడమే అన్నారు.గత శాసనసభలో మీ కాంగ్రెస్ పార్టీకి చెందిన మహిళ ఎమ్మెల్యే ఆనాడు డిప్యూటీ స్పీకర్ గా ఉన్నా పద్మ దేవేందర్ రెడ్డి నీ కించపరిస్తే కూడా ఆమే పట్ల ఎలాంటి కఠిన చర్య తీసుకోలేదు అంటే బిఆరెస్ పార్టీ మహిళలకు ఇచ్చే గౌరవ, మర్యాదలను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది అన్నారు.కంగారు పడుతున్న కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి, మంత్రులు కపట నాటకాలతో శాసనసభను తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నం చేస్తున్నారని,ఇలాంటి నాటకాలను ఎట్టి పరిస్థితుల్లో సహించేదే లేదన్నారు.అధికార ధర్పాన్ని ప్రదర్శిస్తే కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను, మంత్రులను గ్రామాల్లో తిరగనిచ్చే పరిస్థితి ఉండబోధన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు వెంటనే జగదీశ్వర్ రెడ్డి కి, బిఆర్ఎస్ పార్టీకి క్షమాపణ చెప్పాలనీ ఈ సందర్బంగా డిమాండ్ చేసారు నూనె కుమార్ యాదవ్. ఈ కార్యక్రమంలో తిమ్మారెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మల్లమారి రవీందర్, ఆత్మ కమిటీ డైరెక్టర్ సున్నం భాస్కర్, సోషల్ మీడియా కొండపాక మండల అధ్యక్షుడు పాతకోటి లింగం, గౌడ సంఘం జిల్లా నాయకులు సాదుపల్లి కనకసేన గౌడ్, యువజన విభాగం అధ్యక్షుడు చిక్కుడు భాను, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పల్లె బాబు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు కెమ్మసారం శ్యామ్, మైనార్టీ విభాగం అధ్యక్షులు ఎండి ముగ్ధుమ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు జగదీశ్వర్ రెడ్డి సస్పెన్షన్.

## టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్.



యాదాద్రి భువనగిరి/ రాజపేట, మార్చి 14 వుదయం ప్రతినిధి: కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తప్పులు, అమలు కానీ హామీలపై అసెంబ్లీ సాక్షిగా ప్రజలకు తెలియజేస్తున్న మాజీమంత్రి జగదీశ్వర్ రెడ్డి ని పథకం ప్రకారం సెషన్ మొత్తం సస్పెండ్ చేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని టిఆర్ఎస్ రాజపేట మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేశ అన్నారు. శుక్రవారం రాజపేటలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు, ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండానే అమలు చేసినట్లు గవర్నర్ ప్రసంగం ద్వారా ప్రభుత్వం తెలియజేయడం ప్రభుత్వ చేతగానితనాన్ని తెలియజేస్తుందని, ఆరు గారెంటీలను అమలుపరిచే దమ్ము, ధైర్యం లేక గవర్నర్ ప్రసంగం ద్వారా అమలు కానీ హామీలను అమలు పరిచామని అబద్ధాలు చెప్పడం పేరు గొప్ప... ఊరు దిబ్బ అనే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు ఉందని, ప్రజా సమస్యలపై తన గళాన్ని వినిపించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ని సభ నుండి సస్పెండ్ చేయడమంటే ప్రజా సమస్యలను వినే పరిస్థితిలో ప్రభుత్వం లేదనేది స్పష్టమవుతుందన్నారు. ప్రశ్నించే గొంతును సస్పెండ్ చేయడం సమంజసం కాదని తిరుమలేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల నాయకులు ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాదిగ విద్యార్థుల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాము.



ధర్మసాగర్ మార్చి14(వుదయం ప్రతినిధి): ధర్మసాగర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయము సమీపంలో మెయిన్ రోడ్డు వద్ద ఎస్సీ వర్గీకరణ చేపట్టకుండానే ఉద్యోగ ఫలితాలను విడుదల చేయుటను వ్యతిరేకిస్తూ మండల అధ్యక్షులు, సోంపెల్లి అన్వేష్ మాదిగ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు 6 వ రోజుకు చేరుకున్నాయి. ఈ యొక్క దీక్షలో ముఖ్యఅతిథిగా ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస మాదిగ,మరియు ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ, ప్రజాస్వామ్యబద్ధంగా మాదిగ విద్యార్థులు ఉస్మానియా యూనివర్సిటీలో ప్రభుత్వ నియామకాలు ఫలితాలను నిలిపివేయాలని దీక్ష చేస్తున్న విద్యార్థులను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇప్పటికైనా ఉద్యోగ నియామకా ఫలితాలను నిలిపివేసి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి మాదిగలకు న్యాయం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ని కోరారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పుట్ట ప్రశాంత్ మాదిగ, విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు మాచర్ల బాబు మాదిగ,గంగారపు సుమన్ మాదిగ ,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు,ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి చిలుక రాజు మాదిగ, గంగారపు ప్రకాష్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల, నాయకులు గంగారపు ప్రభుదేవ్ మాదిగ విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ మాల మహానాడు మహిళా జిల్లా కమిటి ఎన్నిక

## అధ్యక్ష కార్యదర్శులుగా బోడ దివ్య మద్దే టి జయ

## సంఘం బలోపేతం కోసం శక్తివంచన మేర పనిచేస్తాం



బూర్గంపహాడ్ మార్చి 9(వుదయం):జాతీయ మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా సంఘం అధ్యక్ష కార్యదర్శులుగా బోడ దివ్య, మద్దెటి జయలను నియమించినట్లు జాతీయమాలమహానాడు జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి తెలిపారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల పరిధిలోని కృష్ణసాగర్ గ్రామంలో జిల్లా వర్కింగ్ కమిటి అధ్యక్షులు ఎడెల్లి గణపతి అధ్యక్షతన జరిగిన జాతీయ మాలమహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిధిగా జిల్లా అధ్యక్షులు జిల్లా మమహిళా అధ్యక్ష కార్యదర్శుల ను నియమించారు ఈ సందర్భంగా అయన జిల్లా అధ్యక్షరాలుగా జిల్లా ప్రధానకార్యదర్శిగా కృష్ణసాగర్ గ్రామానికి చెందిన బోడ దివ్యను జిల్లా అధ్యక్షురాలుగా ప్రధానకార్యదర్శిగా భద్రాచలం నియోజకవర్గం, భద్రాచలం పట్టణానికి చెందిన మద్దెటి జయలను నియమించినట్లు అయన తెలిపారు. ఆ నంతరం నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ తమపై నమ్మకం తో నియమించినందుకుజిల్లా అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు జాతీయ మాలమహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు అద్దంకి దయాకర్, రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ జాతీయ కార్యదర్శి జిల్లా ఇంచార్జి అశోద భాస్కర్ ఆదేశాలమేర కు జిల్లాలో సంఘన్ని పటిష్టం చేయడం కోసం శక్తి వంచన మేరకు కృషి చేస్తామని వెల్లడించారు అనంతరం జిల్లా ఉపాధ్యక్షులు పల్లంటి రమేష్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జాతీయ మాలమహానాడు ను బలోపేతం చేసే దిశలో భాగంగా జిల్లా వ్యాప్తంగా విశ్రుతంగా పర్యటించి నూతన కమిటీలను నియమిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో చర్ల మాల మహానాడు అధ్యక్షులు తోటమల్ల గోపాలరావు సీనియర్ నాయకులు బె తంబాబు ఏ నాగరాజు యు రాజేష్ జి జ్యోతి మాదవిసావిత్రి సామ్రాజ్యం బి చంద్రకళ యన్ సరోజినీ ఏ మేరీ పి సుశీల పుష్ప యు సుగుణ కుమారి కే చిన్నక్క సర్వేశ్వర్రావు బి సందీప్ రాజు శ్రీను నాని ప్రేమలత తదితరులు పాల్గొన్నారు

# ఎం జె పి బ్యాక్ లాగ్ సెట్ ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి



లక్షెట్టిపేట, మార్చి 14 (వుదయం ప్రతినిధి): మంచిర్యాల జిల్లాలోని మహాత్మా జ్యోతిబా పూలే బాలుర, బాలికల గురుకుల పాఠశాలల్లో ఖాళీగా ఉన్న6,7,8,9 తరగతుల్లో బ్యాక్ లాగ్ సీట్ల భర్తీకి ఎం జె పి బ్యాక్ లాగ్ సెట్ నిర్వహిస్తున్నట్టు జిల్లా కన్వీనర్ సేరు శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు . అర్హులైన విద్యార్థినీ విద్యార్థులు ఆన్లైన్ ద్వారా గాని లేదా సమీప మీ సేవ కేంద్రాల ద్వారా గాని దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు చేసుకోవడానికి మార్చి 31 చివరి తేదీ కాగా ఏప్రిల్ 20 వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ధరఖాస్తు చేసుకునే విద్యార్థులు బోనఫైడ్, ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ సైజు ఫోటో, సంతకం, ఫోన్ నెంబర్, ఈ-మెయిల్ ఐడి, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను కలిగి ఉండాలన్నారు. ప్రవేశ పరీక్షకి సంబంధించిన హాల్ టికెట్లను ఏప్రిల్ 15 వ తేదీ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చని మరింత సమాచారం కొరకు వెబ్సైట్ ఎం జె పి టీబీసీ డబ్ల్యూ ఆర్ఇఐఎస్. తెలంగాణ.జిఓవి.ఇన్ లో కానీ లేదా 040-23328266 ని సంప్రదించాలన్నారు.

# హెూలీ సంబరాల్లో మాజి ఎమ్మెల్యే

బోథ్, మార్చి14(వుదయం ప్రతినిధి): కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు పేర్కొన్నారు. హెూలీ పండుగ వేడుకలను ఆదిలాబాద్ లోని మాజీ ఎమ్మెల్యే నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యేకు రంగులు పూసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు కుటుంబ సభ్యులతో హెూలీ పండుగ జరుపుకొన్నారు. బోథ్ నియోజకవర్గ ప్రజలకు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## సీఎం దిష్టి బొమ్మ దహనం చేసిన బోథ్ బీఆర్ఎస్ నాయకులు

ఆదిలాబాద్, మార్చి14(వుదయం ప్రతినిధి): మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డిని అసెంబ్లీ సమావేశాల నుండి సస్పెండ్ చేయడానికి ఖండిస్తూ శుక్రవారం బోథ్ మండల కేంద్రంలో ఆ పార్టీ నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను బోథ్ బీఆర్ఎస్ నాయకులు దగ్ధం చేశారు.

ప్రభుత్వాన్ని ఎండగాడుతూ, రైతుల పక్షాన మాట్లాడిన ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డిని సస్పెండ్ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

# టీఎన్జీవోల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా హెూలీ సంబరాలు



జగిత్యాల జిల్లా ప్రతినిధి మార్చి 14 ( వుదయం ):జిల్లా కలెక్టర్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన టీఎన్జీవోలు

ఈరోజు జగిత్యాల జిల్లా టీఎన్జీవోల సంఘం తరఫున జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి మరియు జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో హెూలీ సంబరాలు చాలా ఘనంగా జరుపుకున్నారు. సంబరాలలో భాగంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ గారిని మరియు అదనపు కలెక్టర్ శ్రీమతి బి.ఎస్.లత గారిని కలిసి శుభాకాంక్షలు తెలిపి హెూలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గౌరవ జిల్లా కలెక్టర్ శ్రీ బి.సత్యప్రసాద్ గారు మాట్లాడుతూ జిల్లా లోని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లకు, జిల్లా ఉద్యోగులకు మరియు ప్రజలకు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ అందరూ పండగను సంతోషంగా గడిపాలని, వారి జీవితం సుఖ సంతోషాలతో ఆయురాగ్యాలతో, రంగులమయం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రెసా జిల్లా అధ్యక్షులు యం.డి.వకీల్, కలెక్టరేట్ ఏఓ షాదాబ్ హకీమ్, టిజిఓ జిల్లా అధ్యక్షులు కందుకూరి రవి బాబు, పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్,

తహసీల్దార్ లు విశ్వంబర్, రామ్మోహన్, ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి, టీఎన్జీఓ నాయకులు మహమూద్, రవిందర్, రాజేందర్, రవి కుమార్, సుగుణాకర్, మధుకర్, రాజేశం, హరి ప్రసాద్, శ్యామ్, మమత, ఉద్యోగులు

# పరకాలలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా హెూలీ సంబరాలు.



పరకాల మార్చి 14 (వుదయం ప్రతినిధి ): పరకాల పట్టణంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడా శ్రీనివాస్ ఆధ్వర్యంలో హెూలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. డప్పు చప్పులతో పరకాల బస్టాండ్ నుండి అంబేద్కర్ సెంటర్ మీదుగా బస్టాండ్ రాజధాని హెూటల్ వరకు ర్యాలీగా వరకాల పట్టణ ప్రజలకు కులమతాలకతీతంగా అందరికీ హెూలీ శుభాకాంక్షలు తెలియజేస్తూ రంగులు చల్లుకున్నారు. పరకాల పట్టణ ప్రజలందరికీ శుభాకాంక్షలు పరకాల ఎం ఎల్ ఏ రేవురి ప్రకాష్ రెడ్డి తరుపున శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ హెూలీ మన జీవితంలో మరిన్ని రంగులు అద్దాలని.. ప్రతి ఒక్కరూ ఆనందోత్సవాల మధ్య రంగుల పండుగ సంబురాలను జరుపుకోవాలని కోరుకుంటూ పరకాల పట్టణ ప్రజలందరికీ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పరకాల మాజీ ఎం ఎల్ ఏ మొలుగురి భిక్షపతి ని మర్యాద పూర్వకంగా కలిసి హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల ఏఎంసి చైర్మన్ చందుపట్ల రాజీరెడ్డి, కుంకుమేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, మాజీ మున్సిపాలిటీ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, మాజీ కౌన్సిలర్లు పంచగిరి జయ్యమ్మ మడికొండ సంపత్ కుమార్, మార్క ఉమ రఘుపతి, బండి రాణి సదానందం, పసుల లావణ్య రమేష్, వెంకటస్వామి మడికొండ శీను ఒంటేరు సారయ్య ఏకు రాజు తోట రవీందర్ సమన్వయ కమిటీ సభ్యులు చందుపట్ల రాఘవరెడ్డి, ఒంటెరు శ్రవణ్, గడ్డం శివ, పబ్బ శ్రీనివాస్, ఒంటేరు శ్రావణ్ బొమ్మకంటి చంద్రమౌళి విష్ణు జైపాల్ గడ్డం శివ మోహన్ అనిల్ సాదిక్ పాషా ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## మున్సిపాలిటీ పరిధిలో ఆస్తి పన్ను పెనాల్టీపై 90% రాయితీ కల్పించాలి అసిస్టెంట్ కలెక్టర్, ఆర్డీవో కు వినతి పత్రం అందజేసిన పట్టణ బి.ఆర్.ఎస్ నాయకులు



సంగారెడ్డి జిల్లా మార్చ్ 13 (వుదయం దినపత్రిక ):జహీరాబాద్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జి హెచ్ ఎం సి గ్రేటర్ హైదరాబాద్ మహానగర పాలక సంస్థ పరిధిలో పౌరులకు ఆస్తిపన్ను పెనాల్టీపై 90 % రాయితీ అవకాశం కల్పిస్తూ %ూూ (శీఅవ్ఀఅఎవ ంఎష్ట్రవఎవ%) 07/03/2025 ఉత్తర్వులను జారీ చేసింది... పట్టణ బీ అర్ ఎస్ నాయకులు జిల్లాల పరిధిలోని అన్ని మున్సిపాలిటీలలో కూడా ఆస్తి పన్ను పెనాల్టీపై( వడ్డీ) 90% రాయితీ కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆర్డీవో కార్యాలయంలో అసిస్టెంట్ కలెక్టర్ (అండర్ ట్రైని) మనోజ్, మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి ఆర్డిఓ రాజు నో కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది... నందర్భంగా బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకుడు నామ రవి కిరణ్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని పేద, మధ్యతరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకొని జి హెచ్ ఎం సి మాదిరిగానే ఆస్తి పన్ను పెనాల్టీపై 90% రాయితీని అన్ని మున్సిపాలిటీలోని ప్రజలకు అవకాశం ఇవ్వాలని అన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం భేదం లేకుండా రాష్ట్రంలోని ప్రజలను అందరిని సమానంగా చూడాలని అన్నారు.. గతంలో బి.ఆర్.ఎస్ ప్రభుత్వం హయాంలో ప్రజల సౌకర్యార్థం 90 % రాయితీ పథకాన్ని రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలలో అవకాశం కల్పించారని గుర్తు చేశారు.. ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ యాకుబ్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు బండి మోహన్, మాజీ కౌన్సిలర్ అబ్దుల్లా, నాయకులు ప్రభు యాదవ్, శివప్పు, ఆశం, రాకేష్, సాజిద్, అలీ, నరేష్ రెడ్డి , సికందర్ తదితరులు పాల్గొన్నారు..

## మరింత ఐక్యత, ప్రేమలు పెంపొందేందుకు రంగుల పండుగ దోహదం : బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్.

రాజపేటలో జోరుగా... హుషారుగా హెూలీ పండుగ వేడుకలు.





యాదాద్రి భువనగిరి/రాజపేట, మార్చి 14 (వుదయం ప్రతినిధి): రాజాపేట మండలంలో రంగుల పండుగ హెూలీ వేడుకలు శుక్రవారం జోరుగా హుషారుగా సాగింది. ఉదయం నుండే పండుగ వాతావరణం నెలకొంది. వయోభేదం లేకుండా చిన్నారులు పెద్దలు, వృద్ధులు కలసి హెూలీ పండుగ జరుపుకున్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నారు. సందర్భంగా రాజపేట ఎస్సై అనిల్ కుమార్ సాంప్రదాయ రంగులను చల్లుకోవాలని సూచించారు. డబ్బు చప్పుళ్లతో గ్రామంలో ఊరేగింపు జరుపుకుంటూ నృత్యాలు చేసుకుంటూ 'హ్యాపీ హెూలీ' అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడు జిల్లా ప్రజలకు హెూలీ పండుగ శుభాకాంక్షలు చెప్పారు. ప్రజల్లో ఐక్యత స్నేహభావం రంగుల పండుగ ద్వారా మరింత పెరుగుతుందని ఆయన అన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో హెూలీ సంబరాలు ఆనందంగా జరుపుకున్నారు. రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మేకల రమేష్, తాజా మాజీ ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, రాజపేట మండల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్ మండల ప్రజలకు హెూలీ పండుగ శుభాకాంక్షలు చెప్పారు.

# దమ్మపేట మండలంలో పర్యటించిన టీజీ ఐడిసి చైర్మన్ మువ్వా ఎమ్మెల్యే జారె



మార్చి 14 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలో తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్మువ్వా విజయ్ బాబు స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ దమ్మపేట మండలంలో పర్యటించి నాచారం గ్రామంలో శ్రీ జగదాంబ సమేత జయలింగేశ్వరస్వామి జాతర మహెూత్సవంలో పాల్గొన్నారు తదనంతరం మొద్దులగూడెం గ్రామంలో శ్రీశ్రీశ్రీ ఏకుల పోతమ్మ అమ్మవారి జాతర మహెూత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆసన్నగూడెం గ్రామంలో బేతిని బ్రహ్మాజీ కుమారుడి వివాహం ఇటీవల జరగగా పవన్ కుమార్-నాగవతి నూతన దంపతులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు ముష్టిబండ గ్రామంలో కాకర్ల గంగాధర్ (బాలు) కుమార్తె హంపి వివాహ వేడుకకు హాజరై నూతన వదువును ఆశీర్వదించారు దమ్మపేట మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ నాయకులు రొయ్యల కుమార్ అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రిలో ట్రీట్మెంట్ పొంది ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారిని వరామర్శించి ప్రస్తుత ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కె.వి సత్యనారాయణ, కొయ్యల అచ్యుతరావు, కాసాని నాగప్రసాద్, ఎర్రా వసంతం, పర్వతనేని వరప్రసాద్, వాసం శ్రీను రాణి, సాయిల నరసింహారావు, దొడ్డ భాస్కర్ రావు చిన్న శెట్టి యుగంధర్, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు...

# అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడరు గా ఇమ్మడి శ్రీనివాస్

-హర్షం వ్యక్తం చేసిన బార్ అసోసియేషన్



ధర్మపురి మార్చి 13(వుదయం విలేకరి): ధర్మపురి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు లో నూతన అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా ఇమ్మడి. శ్రీనివాస్ ను నియమిస్తూ గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ 209 ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా నూతన ఏజిపి నియామకం పట్ల బార్ అసోసియషన్ అధ్యక్షులు రౌత్ రాజేష్ ,ఉపాధ్యక్షులు రామడుగు రాజేష్, ట్రెజరీ జజాల రమేశ్, బుస్పోర్ట్స్ సెక్రటరీ బత్తిని ఇంద్రకరణ్, సీనియర్ న్యాయవాదులు గడ్డం సత్యనారాయ ణరెడ్డి, అలుక వినోద్, గడ్డం లింగారెడ్డి, న్యాయవా దులు సుంకే రాజు, కలమడుగు కీర్తి హర్షం వ్యక్తం చేశారు.

## ఆలయ రంగుల కోసం 5 వేల విరాళం అందజేత

గంగధారి యాదగిరి ముదిరాజ్



వెల్దండ మార్చి 14 (వుదయం ప్రతినిధి): మండల పరిధిలోని రాచూర్ గ్రామంలో వెలసిన శివాలయ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయాల బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని దేవాలయానికి రంగుల కోసం గంగధారి యాదగిరి ముదిరాజ్ 5 వేల ఆర్థిక సహాయం శుక్రవారం ఆలయ నిర్వాహకులకు అందజేసారు. ఈ కార్య క్రమంలో రౌతు బాలకిష్ణ య్య గౌడ్ ఆంజనేయులు మల్లేష్ ముదిరాజ్ వంశీ కృష్ణ యాదగిరి నరసింహా ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామం కోసం కుంట భూమి విరాళం.....




చంద్రుగొండ మార్చి 14:( వుదయం ప్రతినిధి) :చంద్రుగొండ మండలం, తుంగారం పంచాయతీ టేకుల బంజర గ్రామానికి చెందిన బానోతులక్పతి తన సొంత భూమి నుండి గ్రామపంచాయతీ అవసరాల కోసం కుంట భూమి నీ దానంగా విరాళంగా అందజేశాడు. శుక్రవారం హెూలీ పండుగ సందర్భంగా గ్రామస్తుల సమక్షంలో తన భూమిని అప్పగిస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా బానోతులక్పతి ఔదార్యాన్ని గ్రామస్తులు మెచ్చుకున్నారు. దీని విలువ సుమారుగా 40 వేల వరకు ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గుగులోతు ఈర్య, బానోతులాలు ,ఇస్లావత్ రాజు అమర్ సింగ్, పాతల్సింగ్ ,నరేష్ ఈర్య, తదితరులు పాల్గొన్నారు.

## కన్స్యూమర్ కార్నివాల్ సదస్సులో పాల్గొన్న కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ స్టేట్ జనరల్ సెక్రటరీ బొద్దుల నగేష్ కుమార్.




యాదాద్రి భువనగిరి/రాజాపేట, మార్చి 14( వుదయం ప్రతినిధి): లాలాపేట ప్రొఫెసర్ జయశంకర్ ఇండోర్ స్టేడియంలో గురువారం బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్, కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో మార్చ్ 15 ప్రపంచ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా కన్స్యూమర్ కార్నివాల్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కన్స్యూమర్ ఆర్గనైజేషన్ సభ్యులు వివిధ జిల్లాల నుండి హాజరై బి ఐ ఎస్, సి ఆర్ ఓ అవగాహన సదస్సులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కన్స్యూమర్ ఫోరం రిటైర్డ్ జస్టిస్ ఎంఎస్కే జైస్వాల్, కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు రామగిరి హరిబాబు బ్యూరో ఇండియన్ స్టాండర్డ్స్ చైర్మన్ డాక్టర్ సతీష్, డైరెక్టర్ హరీష్, ఎఫ్ ఎస్ ఐ రిటైర్డ్ ఆఫీసర్ లక్ష్మారెడ్డి లు పాల్గొని వినియోగదారులకు వారికి జరిగే నష్టాలు ఉండవలసిన అవగాహన, ఎక్కడ సమస్యలు ఎదురవుతున్నాయని, వాటిని ఎక్కడ పరిష్కరించుకోవాలి అని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ స్టేట్ కమిటీ సభ్యులు వివిధ జిల్లాల నుండి విచ్చేసిన వాలంటీర్స్, వినియోగదారులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేకంగా పంచామృతాభిషేకాలు.



యాదాద్రి భువనగిరి/రాజపేట, మార్చి 14 (వుదయం ప్రతినిది). :రాజాపేట మండలం రేణికుంట గ్రామ రెవెన్యూ పరిధిలోని శ్రీగిరి సంకల్ప సిద్ధి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శుక్రవారం హెూలీ పండుగ సందర్భంగా ప్రత్యేక పూజలు జరిగాయి. ఉదయం శ్రీ స్వామివారికి పంచామృత అభిషేకాలు, ప్రత్యేక హారతి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ట్రస్ట్ సభ్యులు వట్టం రాఘవేందర్, కూర బద్రీనాథ్, ఎల్లారెడ్డి, నాగిరెడ్డి, శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరగగా ఆలయ అర్చక స్వాములు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు.

# భద్రాచలం సీతారాముల వద్దకు వెళ్లిన గోటితో వలిసిన తలంబ్రాలు.

ఆలయ చైర్మన్ గొల్లపూడి సుబ్బారావు.



ఖానాపురం మార్చి 14 (వుదయం ప్రతినిధి): మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో భక్తమండలి సభ్యులు భజన మండలి సభ్యులు గ్రామస్తులు భక్తులు గత 90 రోజులుగా గోటితో వలసిన తలంబ్రాలను ఆలయంలో శ్రీ సీతారామచంద్రస్వామి వద్ద ఆలయ అర్చక స్వామి పర్వతపు శివప్రసాద్ శాస్త్రి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయం వద్దకు తీసుకువెళ్లి అక్కడ సీతారాముల వారి తలంబ్రాలలో కలిపి అర్చక స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మరల కొన్ని తలంబ్రాలను తీసుకువచ్చి సీతారాముల కళ్యాణంలో వినియోగించి కళ్యాణం అనంతరం భక్తులకు పంపిణీ చేయడం జరుగుతుందని ఆలయ చైర్మన్ గొల్లపూడి సుబ్బారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మాట్లాడుతూ గత 90 రోజులుగా గోటితో వలసిన తలంబ్రాలను సీతారామచంద్రస్వామి ఆలయం నుండి భక్తుల సమక్షంలో గ్రామం చివరి వరకు రామజపం స్మరించుకుంటూ పాదయాత్రగా గ్రామం చివరి వరకి తీసుకువెళ్లి అనంతరం వాహనంలో భద్రాద్రి సీతారాముల వద్దకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో భక్తమండలి సభ్యులు భజన మండలి సభ్యులు భక్తులు గొల్లపూడి ఉమారాణి, పరుచూరి మని, వేములపల్లి కళావతి, శివలక్ష్మి, వేములపల్లి రాణి, పథకముడి నిర్మల, వేములపల్లి దమయంతి, కొత్త నాగవెంకట వరలక్ష్మి తదితరులు దైవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విద్యార్థుల విద్యా ప్రమాణాల అభ్యున్నతికి బాటలు వేసేలా ఉండాలి

- డిఇఓ రమేష్ కుమార్



నాగర్ కర్నూల్ మార్చి 14(వుదయం ప్రతినిధి) :శనివారం జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించే తల్లిదండ్రుల, ఉపాధ్యాయ సమావేశాలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఇల్లు మరియు పాఠశాల జీవితాన్ని అనుసంధానించే కీలకమైన వారధిగా నిలిచేలా పేరెంట్స్-టీచర్స్ సమావేశాలను అన్ని పాఠశాలల్లో నిర్వహించాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రయోజనం చేకూర్చే సహకార భాగస్వామ్యాన్ని పెంపొందించే విధంగా ప్రతి పాఠశాలల్లో ఈనెల 15వ తేదీ శనివారం తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశాలను విధిగా నిర్వర్తించి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలపై తల్లిదండ్రులతో చర్చించి, విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు తల్లిదండ్రులకు సలహాలను సూచనలను అందజేయాలని, వారి సలహాలు సూచనలను స్వీకరించాలని డిఇఓ రమేష్ కుమార్ సూచించారు. అదేవిధంగా పదో తరగతి పరీక్షలకు హాజరయ్యి విద్యార్థుల తల్లిదండ్రులతో విధిగా చర్చించి, విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు విధిగా సమయానికి హాజరయ్యేలా, పరీక్షల రోజుల్లో దినచర్య కార్యక్రమాలను తల్లిదండ్రులకు సూచించాలన్నారు. పదవ తరగతి విద్యార్థులకు తల్లిదండ్రుల సమక్షంలోనే హాల్ టికెట్లను అందజేసిన పదో తరగతికి హాజరయ్యే విద్యార్థుల భయందోళనలకు గురి కాకుండా పరీక్షలకు ఎలా హాజరైతే పరీక్షలు సజావుగా రాయగలరు ఆ విధమైన అవగాహన తల్లిదండ్రుల సమక్షంలో చేపట్టాలని సూచించారు. వంటిపూటబడుల నిర్వహణలో సమయపాలన విధిగా పాటించాలని, విద్యార్థులకు మధ్యాహ్న భోజనం నాణ్యత ప్రమాణాలను పాటించి అందించాలని, మండల విద్యాధికారులు తమ మండల పరిధిలోని పాఠశాలలను విధిగా సందర్శించి, పాఠశాలల సమయపాలనతో కొనసాగేలా పర్యవేక్షించాలని డిఇఓ రమేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షునిగా మిత్ర రాజు



కల్వకుర్తి మార్చి 14 (వు దయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ఫోటో వీడియోగ్రఫీ అసోసియేషన్ ఆదేశాల మేరకు జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు నాగర్ కర్నూల్ జిల్లా ఫోటో వీడియోగ్రఫీ అసోసియేషన్ అధ్యక్షునిగా మిత్ర రాజు ఎన్నికయ్యారు జిల్లాలోని కల్వకుర్తి అచ్చంపేట కొల్లాపూర్ ఫోటోగ్రాఫర్ల సంఘ ఎన్నికల్లో భాగంగా ఎలక్షన్ కమిషన్ ఆధ్వర్యంలో వీరేందర్ ,గౌడ్ మల్లేష్, యాదవ్ శ్రీ మిత్ర రాజు ప్యానెల్ గా ముగ్గురు నామినేషన్ వేశారు కల్వకుర్తి ,కొల్లాపూర్ ,అచ్చంపేట నుంచి 12 మండల పిఏస్టీలు మిత్ర రాజు అధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శిగా సురివి కృష్ణ, కోశాధికారిగా తూముల రాఘవులు గార్లను ఏకగ్రీవంగా ఎన్నికలున్నారు ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే హుస్సేన్, ప్రధాన కార్యదర్శి రవి, కోశాధికారి మాధవ రెడ్డి , బూశెట్టి శ్రీధర్ లు నూతన కార్యకవర్గాన్ని అభినందించారుఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షునిగా మిత్ర రాజు కల్వకుర్తి మార్చి 14 (వు దయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ఫోటో వీడియోగ్రఫీ అసోసియేషన్ ఆదేశాల మేరకు జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు నాగర్ కర్నూల్ జిల్లా ఫోటో వీడియోగ్రఫీ అసోసియేషన్ అధ్యక్షునిగా మిత్ర రాజు ఎన్నికయ్యారు జిల్లాలోని కల్వకుర్తి అచ్చంపేట కొల్లాపూర్ ఫోటోగ్రాఫర్ల సంఘ ఎన్నికల్లో భాగంగా ఎలక్షన్ కమిషన్ ఆధ్వర్యంలో వీరేందర్ ,గౌడ్ మల్లేష్, యాదవ్ శ్రీ మిత్ర రాజు ప్యానెల్ గా ముగ్గురు నామినేషన్ వేశారు కల్వకుర్తి ,కొల్లాపూర్ ,అచ్చంపేట నుంచి 12 మండల పిఏస్టీలు మిత్ర రాజు అధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శిగా సురివి కృష్ణ, కోశాధికారిగా తూముల రాఘవులు గార్లను ఏకగ్రీవంగా ఎన్నికలున్నారు ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే హుస్సేన్, ప్రధాన కార్యదర్శి రవి, కోశాధికారి మాధవ రెడ్డి , బూశెట్టి శ్రీధర్ లు నూతన కార్యకవర్గాన్ని అభినందించారు

# జహీరాబాద్ లో డిఎస్పీ ఆధ్వర్యంలో శాంతి కమిటీ సమావేశం




సంగారెడ్డి జిల్లా ( 14 మార్చ్) వుదయం దినపత్రిక జహీరాబాద్ రేపటి హెూలీ పండుగ, రంజాన్ మాసంలో శుక్రవారం ప్రార్థనల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జహీరాబాద్ పోలీస్ స్టేషన్లో డిఎస్పీ కే.రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. పట్టణంలో సర్వమత సమ్మేళనంతో పట్టణంలో శాంతి నెలొల్పాలనే విషయం లో ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలపడం జరిగింది. పరమత సహనం పాటించే విదంగా ప్రతీ ఒక్కరూ బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఇట్టి సమావేశానికి పట్టణంలోని వివిధ మతాల పెద్దలు, పుర ప్రముఖులు హాజరు కావడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ఉద్దేశించి డిఎస్పీ కే. రామ్మోహన్ రెడ్డి, పట్టణ సీఐ శివలింగం, పట్టణ ఎస్ఐ కాశీనాథ్, కోహిర్ ఎస్ఐ సతీష్ మాట్లాడడం జరిగింది.

# చిన్నారులకు బత్తిసా పేర్లతో అలంకరణ.



యాదాద్రి భువనగిరి/రాజాపేట, మార్చి 14 (వుదయం ప్రతినిధి): చిన్నారులకు బత్తిస పేర్లు ఇతర మాలలతో సత్కరించి హెూలీ పండుగ జరుపుకున్నారు. శుక్రవారం హెూలీ పండుగ పురస్కరించుకొని చిన్నపిల్లలను ప్రత్యేకంగా తయారుచేసి మెడలో బత్తిసా, కరెన్సీ నోట్లు, బిస్కెట్లు ఇతర మాలలతో సత్కరించారు. బంధువులను, పరిసరవాసులతో కుటుంబ సభ్యులు కలిసి ఈ పండుగ జరుపుకున్నారు. ఇట్టి సాంప్రదాయ పండుగ గూర్చి పెద్దలు వివరించారు. తరతరాలుగా వస్తున్న ఇట్టి ఆచారంతో చిన్నారులకు అందరి ఆశీర్వాదం లభిస్తుందని చెప్పారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా హెూలీ సంబరాలు



హనుమకొండ, మార్చి 14(వుదయం జిల్లా ప్రతినిధి) : పరకాల పట్టణంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడా శ్రీనివాస్ ఆధ్వర్యంలో హెూలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.డప్పు చప్పులతో పరకాల బస్టాండ్ నుండి అంబేద్కర్ సెంటర్ మీదుగా బస్టాండ్ రాజధాని హెూటల్ వరకు ర్యాలీగా పరకాల పట్టణ ప్రజలకు కులమతాలకతీతంగా అందరికీ హెూలీ శుభాకాంక్షలు తెలియజేస్తూ రంగులు చల్లుకున్నారు. పరకాల పట్టణ ప్రజలందరికీ శుభాకాంక్షలు పరకాల ఎం ఎల్ ఏ గౌరవ శ్రీ రేవురి ప్రకాష్ రెడ్డి గారి తరుపున శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ హెూలీ మన జీవితంలో మరిన్ని రంగులు అద్దాలని.. ప్రతి ఒక్కరూ ఆనందోత్సవాల మధ్య రంగుల పండుగ సంబురాలను జరుపుకోవాలని కోరుకుంటూ పరకాల పట్టణ ప్రజలందరికీ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం పరకాల మాజీ ఎం ఎల్ ఏ మొలుగురి భిక్షపతి ని మర్యాద పూర్వకంగా కలిసి హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజీరెడ్డి, కుంకుమేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు,మాజీ మున్సిపాలిటీ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, మాజీ కౌన్సిలర్లు పంచగిరి జయ్యమ్మ మడికొండ సంపత్ కుమార్, మార్క ఉమ రఘుపతి,బండి రాణి సదానందం,పసుల లావణ్య రమేష్, వెంకటస్వామి మడికొండ శీను ఒంటేరు సారయ్య ఏకు రాజు తోట రవీందర్ సమన్వయ కమిటీ సభ్యులు చందుపట్ల రాఘవరెడ్డి,ఒంటెరు శ్రవణ్,గడ్డం శివ,పబ్బ శ్రీనివాస్, ఒంటేరు శ్రావణ్ బొమ్మకంటి చంద్రమౌళి విష్ణు జైపాల్ గడ్డం శివ మోహన్ అనిల్ సాదిక్ పాషా ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండ కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో హెూలీ సంబరాలు!

– ఉత్సాహంగా పాల్గొన్న కలెక్టర్, ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు, అధికారులు



హనుమకొండ, మార్చి 14(వుదయం జిల్లా ప్రతినిధి) : హనుమకొండ జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా హెూలీ సంబరాలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తన క్యాంపు కార్యాలయంలో ప్రజా ప్రతినిధులు, టీజీవో ప్రతినిధులు, అధికారులతో కలిసి హెూలీ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్‌ను కలిసి స్వీట్స్ అందజేసి హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం, ఉద్యోగులతో కలిసి హెూలీ సంబరాల్లో పాల్గొని, శుభాకాంక్షలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చెడుపై విజయమే హెూలీ అర్థం అని, ఈ పర్వదినం ప్రజల జీవితాల్లో ఆనందాన్ని నింపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, వరద రాజేశ్వర్ రావు, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఈ.వి. శ్రీనివాస్ రావు, టీజీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ. జగన్ మోహన్ రావు, హనుమకొండ టీజీవో అధ్యక్షుడు మురళీధర్ రావు, కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ కుమార్, ఆకవరం శ్రీనివాస్ కుమార్, మేన శ్రీను, యం. కిరణ్మయి, శ్రీప్రియ, పవిత్ర, శ్రీ లక్ష్మి, హేమలత, ఫణి కుమార్, కోశాధికారి రాజేష్ కుమార్, అప్పయ్య, నవీన్ కుమార్, కోల రాజేష్, శ్రీనివాస్, మాధవ రెడ్డి, రఘుపతి రెడ్డి, వాసం శ్రీనివాస్, విక్రమ్, శ్రీనివాస్ రావు, వినోద్, సంతోష్, సతీష్ రెడ్డి, అశోక్ రెడ్డి, రాజేశ్వర్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా హెూలీ సంబరాలు.



ఖానాపురం మార్చి 14 (వుదయం ప్రతినిధి) :హెూలీ పండుగ సందర్భంగా మండల కేంద్రంలోని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, స్థానిక ఎస్ఐ సిహెచ్ రఘుపతి తోపాటు విలేకరులు పోలీస్ సిబ్బంది నాయకులు యువకుల మహిళలు చిన్నపిల్లలు హెూలీ రంగులు పూసుకొని ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకొని ఘనంగా హెూలీ పండుగను ప్రశాంతంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ దేవినేని వేణుకృష్ణ, డైరెక్టర్ నీలం సాంబయ్య, నాయకులు వేజెల్లా కిషన్ రావు, భూసబోయిన అశోక్ యాదవ్, మర్రి రామస్వామి, బోడ పూలునాయక్, ఉప్పు రాజు, తరాల శ్రీను, వడ్డే వెంకటేష్, గంగాపురం అనిల్, వడ్డే రాజశేఖర్, బందారపు శ్రీనివాస్ గౌడ్, హెడ్ కానిస్టేబుల్ జంపయ్య, పోలీస్ సిబ్బంది సుమన్, సీతారామరాజు, సంతోష్, వీరాస్వామి, చందర్, రమేష్, ప్రదీప్, సరిత, వినిత, హెూంగార్డ్ ఎర్రయ్య, విలేకరులు పల్లెల్ల సోమేశ్వర్ రావు, చలిగంటి కొమరయ్య, డెంకల వెంకటేశ్వర్లు, నూకల వీరభద్రరావు, గంద్రతి రమేష్, భానోతు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఏకులపోతమ్మ తల్లి తిరునాళ్ళ మహెూత్సవంలో పాల్గొన్న వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల



మార్చి 14 దమ్మపేట, (వుదయం ప్రతినిధి ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం మొద్దులగూడెం గ్రామంలో శ్రీశ్రీశ్రీ ఏకులపోతమ్మ అమ్మవారి దేవస్థానం నందు నేటి నుంచి మొదలైన తిరునాళ్ల మహెూత్సవంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరియు అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముందుగా ఆలయ కమిటీ వారు మంత్రి తుమ్మలకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తున్న ఏ కుల పోతమ్మ తిరుణాల ఆలయ కమిటీకి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు అదేవిధంగా తిరుణాల మహెూత్సవంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు అదేవిధంగా నియోజకవర్గ ప్రజలకు అమ్మవారి ఆశీస్సులు కలగాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆయన అన్నారు తదనంతరం ఆలయ కమిటీ తుమ్మల నాగేశ్వరరావు మరియు జారే ఆదినారాయణ మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ దొడ్డ భాస్కరరావు, బచ్చు సత్యనారాయణ, కె వి సత్యనారాయణ, కొయ్యల అచ్యుతరావు, ఆలయ కమిటీ సభ్యులు మెద్దులగూడెం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## కలెక్టర్ కు రంగు పూసిన ఎస్పీ





నారాయణపేట టౌన్ మార్చ్ 14(వుదయం ప్రతినిధి) : నారాయణపేట జిల్లా కలెక్టర్ శిక్త పట్నాయక్ కు ఎస్పి యోగేష్ గౌతమ్ కలెక్టర్ బంగ్లాకు వెళ్లి హెూలీ సందర్భంగా రంగు పూసి హెూలీ శుభాకాంక్షలు తెలిపారు.శుక్రవారం ఎస్పీ క్యాంపు కార్యాలయంలో, ఎస్పి కార్యాలయంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ జిల్లా పోలీసులతో కలిసి హెూలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఎస్పీ క్యాంప్ కార్యాలయం నుండి సాయుధ పోలీసులతో కలిసి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ బంగ్లాకు స్వయంగా వెళ్లి కలెక్టర్ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పోలీస్ అధికారులకు సిబ్బందికి హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు పంచారు. అనంతరం ఎస్పి కార్యాలయానికి చేరుకొని ఎస్పీ పోలీస్ సిబ్బందితో కలిసి ఆనందోత్సవాలతో నృత్యాలు చేస్తూ, పోడి రంగులు చల్లుతూ సందడి చేశారు. అనంతరం జిల్లా ప్రజలకు, పోలీసులకు హెూలీ పంగడ శుభాకాంక్షలు తెలుపుతూ మిఠాయిలు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ హెూలీ పండుగ ప్రజలందరి జీవితాల్లో సంతోషాన్ని నింపి రంగుల మాయం చేయాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఇతరులకు ఇబ్బంది కలగకుండా ప్రశాంతమైన వాతావరణంలో పండుగను నిర్వహించుకోవాలని కోరారు. ఈ సంబరాల్లో ఆర్ఐ నరసింహ, ఆర్ఎస్ఐ శివ శంకర్, ఎస్ఐ లు నరేష్, రమేష్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపేటలో ఘనంగా హెూలీ వేడుకలు



నారాయణపేట టౌన్ మార్చ్ 14(వుదయం ప్రతినిధి) :నారాయణపేట జిల్లా కేంద్రంతో పాటు వివిధ గ్రామాల లో హెూలీ పండుగ వేడుకలు శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఉదయం నుండి రంగులు చల్లుకొని పండుగను జరుపుకున్నారు. హెూలీ పండుగ నేపథ్యంలో పల్లెలన్నీ వెన్నెల నవరాత్రుల్లో సాగే చిన్నారుల జాజిరి ఆటా పాటలతో, కోలాటాల చప్పుల్లతో హెూలీ పండుగ వేడుకలు జరిగాయి.పిల్లా పెద్దా తేడాలేకుండా సింగిడి రంగుల నడుమ కొనసాగింది. బేధభావాలను వీడి పరస్పర ప్రేమాభిమానాలను చాటుకుంటూ ప్రజలందరూ మోదుగుపూల వంటి సహజసిద్ధమైన రంగులతో హెూలీ పండుగను సంతోషంగా జరుపుకున్నారు.

## మున్సిపాలిటీ లో పనిచేస్తున్న కార్మికులకు, అవుట్ సోర్సింగ్ సిబ్బందికి పెండింగ్ లోఉన్న జీతాలు వెంటనే చెల్లించాలి: సిపిఐ పట్టణ కార్యదర్శి బెజవాడ రవి బాబు





మధిర,మార్చి14(వుదయం ప్రతినిధి) :మధిర మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుభంద ) మహాసభ ఉప్పునూరు శ్రీను, గద్దల లక్ష్మిల అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాసభలో సిపిఐ మధిర పట్టణ కార్యదర్శి బెజవాడ రవి బాబు, ఏఐటీయూసీ మధిర డివిజన్ కార్యదర్శి చెరుకూరి వెంకటేశ్వరరావు హాజరై మాట్లాడుతూ మధిర మున్సిపాలిటీ లో పనిచేసే కార్మికులకు గత పాలక వర్గాలు, గతంలో ఇక్కడ పనిచేసిన కమిషనర్ల నిర్లక్ష్యం వలన కార్మికులకు పీ ఎఫ్, ఈ ఎస్ ఐ బకాయిలు కట్టకపోవడం వలన కార్మికులు తీవ్రంగా నష్టపోయినారని ఆవేదన వ్యక్తం చేసారు.ఈ మహాసభలో మధిర మున్సిపాలిటీ లో 15మందితో నూతన కమిటీని కార్మికులు ఎన్నుకొన్నారు.గౌరవ అధ్యక్షులు గా బెజవాడ రవి,అధ్యక్షులుగా చటారీ నాగేంద్రం, కార్యదర్శి గా పుల్లూరి నరేష్, కోశాధికారిగా తగరం బాబు,కార్యవర్గ సభ్యులుగా గోవర్ధనరెడ్డి, సుందర్రావు, బాబు, మార్తమ్మ, మార్తమ్మ లను ఎన్నుకోవడం జరిగింది.

## చెరువులో మట్టితోలకాలకు వెలుతూ..ప్రమాదాన్ని గురైన మినీ టిప్పర్ లారీ....?

–డ్రైవర్ కు తప్పిన ప్రమాదం ...!





బయ్యారం,మార్చ్ 14(వుదయం ప్రతినిధి): మండలంలోని బయ్యారం పెద్ద చెరువులో కొంతమంది ఎటువంటి అనుమతులు లేకుండా చెరువులో మట్టితోలేందుకు రాత్రి వేళలో గుట్టు చప్పుడు కాకుండా మినీ టిప్పర్ లారీలను వినియోగిస్తున్నట్లు పలువురు గ్రామస్తులు స్తానికులు ఆరోపిస్తున్నారు. గురువారం రాత్రి బయ్యారం చెరువు నుండి మట్టి తోలేందుకు వెళ్లిన టిప్పర్ లు ఒకదానికి వెనుక ఒకటి రెండు టిప్పర్లు వెళుతుండగా వెనక ఉన్న టిప్పర్ ముందు దానిని బలంగా ఢీ కొనగా వెనక ఉన్న టిప్పర్ ప్రమాదానికి గురైనట్టు టిప్పర్ ముందు భాగం ధ్వంసం అయినట్లు సమాచారం.చెరువు మట్టిని ఎవరెవరో ఇటుక బట్టీల వారు మట్టిని తరలిస్తున్నాట్లు సమాచారం.వారికి అనుమతి ఉందా..లేదా అనే విషయం అధికారులు ద్వారా తెలియాల్సి ఉంది. ప్రమాదానికి గురి అయిన వాహనం ఎక్కడి నుంచి వచ్చింది.లారీ యజమాని ఎవరు,అనే విషయాలు తెలియాల్సి ఉంది.ప్రమాద సమయంలో డ్రైవర్ ఏమైనా,గాయాలయ్యాయా..లేదా..ప్రమాదానికి కారణం ఏమిటి పూర్తి సమాచారం అధికారులనుండి తెలియాల్సి ఉంది. దీనిపై ఎస్ఐ వివరణ కోరగా గురువారం కోట గడ్డ చెరువు సమీపంలో మిని టిప్పర్ లు ప్రమాదానికి గురి అయిన విషయం నిజమే, ఎవరికీ గాయాలు కాలేదని,దానికి సంబందించి ఎటువంటి పిర్యాదు ఎవరు ఇవ్వలేదని అన్నారు. దీనిపై తహశీల్దార్ బి.విజయ ను వివరణ కోరగా బయ్యారం చెరువు మట్టి తోలకాలపై ఎవరికి అనుమతులు ఇవ్వలేదు.అక్రమంగా మట్టితోలకాలు నిర్వహిస్తే వాహనాలను సీజ్ చేస్తామని బాధ్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు

## స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా హెూలీ వేడుకలు



మధిర,మార్చి14(వుదయం ప్రతినిధి) :మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి, సభ్యులందరూ కలిసి హెూలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మధిర పట్టణంలోని ట్యాంకుబండ వద్ద శుక్రవారం ఉదయం హెూలీ వేడుకలు నిర్వహించారు.ఈ వేడుకలలో కలయిక వాకర్స్ అధ్యక్షులు బాల కోటేశ్వరరావు వారి బృందం ఒకరికి ఒకరు రంగులు పూసుకుని ఆనందోత్సవాలతో నృత్యాలు చేస్తూ హెూలీ శుభాకాంక్షలు తెలుపుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పల్లపోతు ప్రసాదరావు, జింకల కోటేశ్వరరావు, చుక్కా రాంబాబు, కళ్యాణపు పున్నయ్య, గండూరి రాంబాబు, జంగా శ్రీనివాస్ రెడ్డి, కోలగాని ప్రసాద్, ఊటుకూరు భాస్కరరావు, రంగిశెట్టి శ్రీనివాసరావు, అబ్దుల్ హనీఫ్, ఈర్ల శ్రీశైలం, ఇన్ స్టైల్ రాము, లింగంపల్లి అప్పారావు, కస్తాల సతీష్, తూములూరి రాజా, ఏలూరి దుర్గాప్రసాద్, మహంకాళి వెంకట శ్రీనివాసరావు, కలర్స్ పాషా, మునగాల తిరుపతిరెడ్డి, సుకూర్ తదితరులు పాల్గొన్నారు

# సత్యసాయి సేవా సమితి వారి సేవలు అభినందనీయం: చెరుపల్లి శ్రీహరి




మధిర,మార్చి14(వుదయం ప్రతినిధి) : మధిర మున్సిపాలిటీ పుర ప్రముఖులు కోనా మోహన్ రావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సత్యసాయి సేవా సమితి సేవలు అభినందనీయం అని మాటూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెరుపల్లి శ్రీహరి పేర్కొన్నారు. శుక్రవారం మధిర మండలం లోని మాటూరు ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హెచ్ఎం శ్రీహరి మాట్లాడుతూ సత్యసాయి సమితి జిల్లా కార్యదర్శి కోనా మోహన్ రావు ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం తన స్వగృహంలో ఉచిత ఆరోగ్య క్యాంపు నిర్వహిస్తూ వేలాదిమంది రోగులకు ఉచితంగా పరీక్షలు చేసి మందులు అందజేయటమే కాక పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని ఉచితంగా అందినస్తూ తమ దాతృత్వాన్ని చాటుకుంటున్నారని, అటువంటి మహనీయులను ఆదర్శంగా తీసుకొని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు చేయూతని అందించవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి జిల్లా అధ్యక్షులు సుధాకర్, జిల్లా సేవా కార్యకర్తలు భాస్కరరావు కృష్ణమూర్తి, మాటూరు గ్రామ పెద్దలు సత్యనారాయణ రాజు, పాఠశాల ఉపాధ్యాయులు సంక్రాంతి శ్రీనివాసరావు మేడేపల్లి శ్రీనివాసరావు, షేక్ ఇబ్రహీం, ఫిజికల్ డైరెక్టర్ బొగ్గుల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇంగ్లీష్ జూనియర్ లెక్చరర్ గా ప్రభుత్వ ఉపాధ్యాయిని మాచారపు కళావతి



మధిర,మార్చి14(వుదయం ప్రతినిధి) :గత 15 సంవత్సరాలుగా ఉపాధ్యాయురాలుగా మధిర మండలంలో అంకితభావంతో పనిచేస్తూ విద్యార్థులను తీర్చిదిద్దటం తోపాటు వివిధ శిక్షణ కార్యక్రమాలలో ఇంగ్లీష్ సబ్జెక్ట్ రిసోర్స్ పర్సన్ గా ఉపాధ్యాయులకు శిక్షణ అందిస్తూ మంచి గుర్తింపు పొందారు. డీఎస్సీ 2008 ద్వారా ఎంపీపీఎస్ అన్నయిపాలెం నందు ఎస్జీటీగా ప్రధమ నియామకం పొంది ప్రాథమికోన్నత పాఠశాల చిలుకూరు, ప్రాథమిక పాఠశాల సిరిపురం హరిజనవాడలలో నేటి వరకు పనిచేసారు. ఇంగ్లీషు సబ్జెక్టు పై ఆసక్తితో మోడల్ స్కూల్ నందు పిజిటి గణితం ఉపాధ్యాయునిగా సెలెక్ట్ అయి ధర్మపురి, కరీంనగర్ జిల్లా నందు కొంత కాలం పాటు పనిచేసారు. ప్రణాళిక బద్ధంగా ప్రిపరేషన్ కొనసాగించి జేఎల్ ఇంగ్లీష్ గా సెలెక్ట్ అయి ముఖ్యమంత్రి గారితో జరిగిన సమావేశం అనంతరం నియామక పత్రం అందుకున్నారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల, కల్లూరు నందు జాయిన్ అయ్యారు. ఉపాధ్యాయినిగా నియామకం పొందిన నాటి నుండి నేటి వరకు తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టీఎస్ యుటిఎఫ్ సభ్యురాలుగా, మధిర మండల మహిళా కార్యదర్శిగా, మంచి వక్తగా, నాయకురాలిగా గుర్తింపు పొందారు. ఇంగ్లీష్ అధ్యాపకురాలుగా కూడా రాణించాలని పలువురు శుభాభినందనలు తెలిపారు.


## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో హెూలీ సంబరాలు




బెల్లంపల్లి, మార్చి14 (వుదయం ప్రతినిధి): హెూలీ పండుగ సందర్భంగా బెల్లంపల్లి పట్టణంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పాల్గొని ప్రజలతో కార్యకర్తలు నాయకులకు రంగులు పూస్తూ హెూలీ పండుగను సంతోషంగా జరుపుకున్నారు. అనంతరం మాట్లాడుతూ బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలకు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరు సుఖ సంతోషాలతో ఆయు ఆరోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. టౌన్ యూత్ ప్రెసిడెంట్ సబ్బని అరుణ్ ,బెల్లంపల్లి టౌన్ మైనార్టీ ప్రెసిడెంట్ అలీ భాయ్, టౌన్ యూత్ వైస్ ప్రెసిడెంట్ గోడిసెల మణి వార్డు ప్రెసిడెంట్లుమద్దెల గోపి,పైడిమల్ల చంద్రశేఖర్,రాజాం,ధర్మేందర్ దాసరి సతీష్,బెద్దల మహేందర్, సోము,సతీష్,మహేష్,సురేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# దేశాభివృద్ధిలో సగభాగం స్త్రీలదే





సత్తుపల్లి మార్చ్ 14 (వుదయం ప్రతినిధి): నవచైతన్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జెడ్ పి జి హెచ్ ఎస్ . హెచ్ఎం నీరుడు నాగేశ్వరావు నున్న చరణశ్రీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి 10వ తరగతి విద్యార్థినీలకు పరీక్ష మెటీరియల్ అందించారు. దేశ జనాభాలో సగ భాగంగా వున్న మహిళలు బాగా చదువుకొని దేశాభివృద్ధిలో కీలక పాత్రధారులు కావాలని ఆకాంక్షించారు. పాఠశాల విద్యార్థినీలు నున్న చరణశ్రీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందించిన కల్లూరు మండల%శీ% పెద్దకోరుకొండి గ్రామానికి చెంది హైదరాబాద్ లో సాఫ్ట్ వేర్ ఇంజనీర్ లుగా పనిచేస్తున్న నున్న నరేష్ – లావణ్య దంపతులకు నవచైతన్య చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్ష, కార్యదర్శులు అభినందనలు తెలియచేసారు.ఈ కార్యక్రమంలో నవచైతన్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గాదె నరసింహారెడ్డి సంస్థ బాధ్యులు పాల్గొన్నారు

# ఉద్యోగ సంఘాలతో హోలీ వేడుకల్లో కలెక్టర్



జగిత్యాల జిల్లా ప్రతినిధి మార్చి 14 ( వుదయం ): జగిత్యాల జిల్లా కలెక్టర్ క్యాంప్ ఆఫీసులో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, అదనపు కలెక్టర్ బిఎస్ లత, పలువురు ఉద్యోగ సంఘాల నాయకులు, జిల్లా అధికారులతో ఘనంగా హోలీ పండుగను జరుపుకున్నారు. ఈ వేడుకల్లో కలెక్టర్ సత్య ప్రసాద్ పాల్గొన్న ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఉత్సవంలో అదనపు కలెక్టర్ శ్రీమతి బి.ఎస్. లత, పలు యూనియన్ సంఘాల సభ్యులు, రెవెన్యూ ఎంప్లాయిస్ పాల్గొనీ వేడుకలను మరింత అందంగా తీర్చిదిద్దారు. ఈ హోలీ సంబరాల్లో అందరూ భాగస్వాములై, పరస్పరం రంగులు చల్లుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు.బాలసదనం చిన్నారులతో కలెక్టర్ హోలీ సంబరాలు..మహిళాభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలసదనం చిన్నారులతో జిల్లా కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ లో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, అడిషనల్ కలెక్టర్ బి.ఎస్. లత హోలీ సంబరాలను నిర్వహించుకున్నారు..ఈ సందర్భంగా చిన్నారులు కలెక్టర్, జిల్లా యంత్రాంగానికి రంగులు పూసి హోలీ శుభాకాంక్షలు తెలపగా పిల్లలకి మిఠాయి అందజేశారు., ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ బి. నరేష్, జిల్లా బాలల పరిరక్షణ అధికారి హరీష్, బాలసదనం ఉద్యోగులు మమత, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు. అలాగే మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ ఆడువాల జ్యోతి, సిటీ కేబుల్ అధినేత టీవీ సూర్యం, జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి చిన్నారులతో కలిసి హోలీ వేడుకల్లో పాల్గొనగ, నాయి బ్రాహ్మణ సేవా సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు పెండెం మహేందర్, మ్యాన మహేష్, ఉద్యోగులు, నాయకులు,ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుని హోలీ జరుపుకున్నార.పి అర్టియు ఆధ్వర్యంలో..... పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు యాల్ల అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు హోలీ సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఘనంగా హోలీ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర, జిల్లా,మండల కార్యవర్గ సభ్యులు జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, అడిషనల్ కలెక్టర్ కలెక్టర్ బిఎస్ లతా, జిల్లా విద్యాధికారి రామును కలిసి హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఒక్క విద్యార్థి ఐదు ప్రభుత్వ ఉద్యోగాలు..
## పట్టుదల ఉంటే ఏదైనా సాధించొచ్చు..

భద్రాద్రి కొత్తగూడెం మార్చ్ 14 (వుదయం ప్రతినిధి)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, రుద్రంపూర్ గ్రామానికి చెందిన ముహమ్మద్ రజాక్ , ఫాతిమా దంపతులకు ఇద్దరు కుమారులు మొదటి కుమారుడు ముహమ్మద్ పాషా జూనేద్ ఏం టెక్ ఎల్ బి పూర్తి చేసి వ్యాపారం చేస్తున్నారు రెండో కుమారుడు అయిన ముహమ్మద్ హఫ్రీద్ మెకానికల్ ఇంజనీరింగ్ లో పట్టభద్రుడై ఎమ్మే పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పూర్తి చేసి , యువ ప్రతిభావంతుడు మొహమ్మద్ హఫ్రీద్, ఒకే సంవత్సరంలో ఐదు ప్రభుత్వ ఉద్యోగాల్లో సెలెక్ట్ అయి అందరి దృష్టిని ఆకర్షించాడు. టీఎస్ పీ ఎస్ సీ, ఆర్ఆర్బి ఎన్ టి పి సి, ఎస్ ఎస్ సి సి జి ఎల్, ,జూనియర్ లెక్చరర్ పరీక్షల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచి, ఏకకాలంలో ఏదు ఉద్యోగ అవకాశాలను సాధించి యువతకు ఆదర్శంగా నిలిచాడు. ఆర్ ఆర్ బి ఎన్ టి పి సి 2020 నోటిఫికేషన్ లో సెంట్రల్ గవర్నమెంట్ ట్రెయిన్ మేనేజర్ గా ఉద్యోగం సాధించి, తన ప్రిపరేషన్ కి అడ్డంకి అవుతుందని రిజైన్ చేసి పోటీ పరీక్షలపై దృష్టి పెట్టాడు.ఆ క్రమం లో ఎస్ ఎస్ సి సి జి ఎల్ ,నోటిఫికేషన్ లో పోస్టల్ డిపార్ట్మెంట్ లో ఉద్యోగం సాధించాడు. ఆ తరువాత ఎస్ సి సి ఎల్ జూనియర్ అసిస్టెంట్ పరీక్షలో 171వ ర్యాంక్ ప్రతిభ చాటాడు.

టీఎస్ పీఎస్ సీ గ్రూప్ 4 లో జిల్లా ఫస్ట్ వచ్చిన అతను ప్రస్తుతం రెవెన్యూ డిపార్ట్మెంట్ లో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తూ. తాజా గా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్–1 లో 448 మార్కులు సాధించాడు, గ్రూప్ –2 లో 377 మార్కులతో స్టేట్ 313 ర్యాంక్ సాధించాడు, గ్రూప్ –3 లో స్టేట్ 22 వ ర్యాంక్ సాధించి. జూనియర్ లెక్చరర్ లో స్టేట్ 21వ ర్యాంక్ సాధించాడు.ఈరోజు తన కృషికి ఫలితం దక్కిందని. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగిగా ఎంపిక కావడం నాకు గర్వకారణం మాత్రమే కాకుండా, సమాజానికి సేవ చేసే గొప్ప అవకాశంగా భావిస్తున్నాను. నా విజయానికి నా తల్లిదండ్రుల సహాయం అమూల్యమైనది. వాళ్లు నాకు పూర్తిగా మద్దతు అందించారు, ఎప్పుడూ నన్ను ప్రోత్సహిస్తూ ఉండేవారు. ముఖ్యంగా కఠిన సమయాల్లో వాళ్ల మద్దతు నాకు చాలా బలాన్నిచ్చింది" అని మొహమ్మద్ హఫ్రీద్ తెలిపారు.

తన విజయానికి తోడ్పడిన కుటుంబ సభ్యులు, గురువులు, స్నేహితులు, మరియు మెంటార్లకు తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ. ప్రజల సంక్షేమానికి కృషి చేస్తూ, న్యాయసూత్రాలను అనుసరిస్తూ, తన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తానని" మొహమ్మద్ హఫ్రీద్ తెలియజేశారు.

ఆరంభంలో కొన్ని అడ్డంకులు ఎదురైనప్పటికీ, తన నిరంతర కృషి, క్రమశిక్షణ, మరియు సమయపాలన వల్ల విజయాన్ని సాధించగలిగానని అంటు. సరైన ప్రణాళిక వేసుకొని చదివితే, నిరంతరం ప్రయత్నిస్తే ప్రభుత్వ ఉద్యోగం సాధించటం సాధ్యమే" అని మొహమ్మద్ హఫ్రీద్ యువతకు ఆదర్శంగా నిలిచారు. హఫ్రీద్ తల్లిదండ్రులు వారి కుమారుడు ఘన విజయాన్ని సాధించడంతో తల్లిదండ్రులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. "తమ కుమారుడు చిన్నప్పటినుంచి కష్టపడే పిల్లవాడు. చదువుపై ఆసక్తి ఎక్కువ. అతని కృషికి ఇవాళ ఫలితం వచ్చింది" అని తండ్రి మొహమ్మద్ రజాక్ ఆనందం వ్యక్తం చేశారు. తల్లి భావోద్వేగంతో మాట్లాడుతూ, "తన ప్రతి ప్రయత్నంలో మేము వెన్నుదన్నుగా నిలిచాం. ఇప్పుడు అతని కల నెరవేరింది. మాకు గర్వకారణంగా మారాడు" అని అన్నారు.

ఈ ఘనత సాధించిన విద్యార్థికి శుభాకాంక్షలు తెలుపుతూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు అందుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు.

## హోలీ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

మక్తల్, మార్చి14(వుదయం ప్రతినిధి): ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మక్తల్ లోని తన నివాసంలో హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, పుర ప్రముఖులు ఎమ్మెల్యేకు రంగులు అంటించి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గం ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు శాంతియుతంగా హోలీ వేడుకలు జరుపుకోవాలని చెప్పారు. మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ గణేష్, ఎస్పై భాగ్యలక్ష్మి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కు హోలీ శుభాకాంక్షలు తెలిపిన ముధోల్ నాయకులు



ముధోల్, మార్చ్14 (వుదయం ప్రతినిధి) హోలీ పండుగ సందర్భంగా భైంసాలోని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ నివాసంలో హోలీ సంబరాలు మిన్నంటాయి. బ్యాండ్ మేళాలతో పలువురు కార్యకర్తలు, నాయకులు నియోజకవర్గంలోని ఆయా గ్రామాల నుండి వచ్చి ఎమ్మెల్యేకు పండుగ శుభాకాంక్షలు తెలిపి, పండుగ చేసుకున్నారు. ముధోల్ కు చెందిన నాయకులు, హిందు సంఘాల నాయకులు ఎమ్మెల్యేతో కలిసి హోలీ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అందరి జీవితాలు రంగులమయం కావాలని ఆకాంక్షించారు. ఇందులో ముధోల్ మాజీ ఉప సర్పంచ్ గడ్డం సుభాష్, ఫ్యాక్స్ డైరెక్టర్ సుదర్శన్, ఇడిపొల్లా లక్ష్మన్న, గంగాధర్, సురేష్, నాగేందర్, గోసుల రాజు, ప్రవీణ్, లక్ష్మణ్, భోజన్న, శ్రీనివాస్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనం కేసు లో 24 గంటల లోపు నిందితున్ని పట్టుకున్న చెన్నారావుపేట పోలీసులను అభినందించిన నర్సంపేట ఏసిపి కిరణ్ కుమార్

చెన్నరావుపేట. మార్చి14(వుదయం ప్రతినిధి): మండలంలోని టీకే తండా శివారులోని ఇందియా తండాలో బుధవారం రాత్రి దొంగతనం జరిగింది. తండాకు చెందిన బోడ బుజ్జి అనే మహిళ బుధవారం హనుమకొండలోని తన కూతురి ఇంటికి వెళ్ళింది. బుధవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళం పగలగొట్టి ఇంట్లో ఉన్న 20 తులాల వెండి ఆభరణాలు అర తులం బంగారం కమ్మలు 70 వేల రూపాయలు దొంగిలించికెళ్లారు. గురువారం బాధితురాలు బుజ్జి చెన్నారావుపేట పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న ఎస్సై రాజేష్ రెడ్డి తన సిబ్బంది తో కలిసి విచారణ నిర్వహించి గురువారం నిందితున్ని పట్టుకొని దొంగతనం చేసిన వస్తువులను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. దొంగతనం కేసులో నిందితున్ని



పట్టుకోవడంలో ముఖ్యపాత్ర వహించిన విజయ్ కుమార్ అనే కానిస్టేబుల్ నెక్కొండ సిఐ శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో నర్సంపేట ఏసీపి కిరణ్ కుమార్ సన్మానించారు.

# వాసవి యువజన సంఘం ఆధ్వర్యంలో హోలీ సంబరాలు.

నర్సంపేట మార్చి14(వుదయం ప్రతినిధి): నర్సంపేట పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి కళ్యాణ మండపంలో హోలీ సంబరాలు అంగరంగ సంబరంగా జరుపుకున్నారు. వాసవి యువజన సంఘం అధ్యక్షులు గర్నెపెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో హోలీ సంబరాలను సింగిరి కడ మాధవ శంకర్ గుప్తా ప్రారంభించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ సంప్రదాయాలను కాపాడడం ధర్మ ప్రచారణ నిర్వహించడం లో ఆర్యవైశు ్యలు ముందుంటారని సమాజ సేవలో వైశ్య సమాజం అందరినీ కలుపుకపోతూ అందరికీ అందుబాటులో ఉంటూ సేవలందిస్తామని ఈ హోలీ సందర్భంగా సమాజంలోని ప్రతి ఒక్కరికి హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. మన జీవితాలలో ఈ హోలీ రంగుల లాగానే అందరి జీవితాలు రంగుల మయంగా సంతోషంగా ఆనందదాయకంగా ఉండాలని ప్రకృతిలో వచ్చే మార్పుల ను మనం హోలీరంగలలో చూడవచ్చు అన్నారు. జీవితం ఆనందంగా ఉండాలంటే సేవ , తృప్తి అనే వాటిని ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని అప్పుడే జీవితం ఆనందంగా సంతోషదాయకంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి యువజన సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు మల్యాల వినయ్ కుమార్ గుప్తా, రైస్ మిల్లర్ ఓనర్ పబ్బా రమేష్ గుప్తా, ఫ్రెండ్స్ సర్కిల్ అధ్యక్షులు రాయపూడి హరికృష్ణ గుప్తా, గంధం విజయేదర్ గుప్తా, అనుగం రామకృష్ణ గుప్తా, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కాంగ్రేస్ నాయకులతో హోలీ సంబరాలలో పాల్గొన్న
### ఎఐసిసి కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్



అలంపూర్ మార్చి 14(వుదయం ప్రతినిధి) ఏఐసీసీ కార్యదర్శి మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఎస్ ఏ. సంపత్ కుమార్ ఇంటి ముంగిట శుక్రవారం హైదరాబాదులో జోగులాంబ గద్వాల జిల్లా ముఖ్య నాయకులు తో కలిసి సంపత్ కుమార్ హోలీ సంబరాలు చేసుకున్నారు. మన దేశ సంప్రదాయాలకు ప్రతీకగా ఉన్న హోలీ పండుగను పురస్కరించుకొని ఒకరికొకరు సాంప్రదాయ రంగులతో హోలీ పండుగను ఉల్లాసంగా, ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంపత్ కుమార్ మాట్లాడుతూ దేశ ప్రజలందరితో పాటు రాష్ట్ర ప్రజలు నా తాలూకా ప్రజలందరూ కూడా సుఖసంతోషాలతో తులతూగాలని ఈ పండుగ సందర్భంగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా కు చెందిన ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా జిల్లా స్థాయి యువోత్సవం పోస్టర్స్ ఆవిష్కరణ

కరీంనగర్, మార్చి14(వుదయం ప్రతినిధి): .నెహ్రూ యువ కేంద్ర, కరీంనగర్ భారత ప్రభుత్వం క్రీడలు మరియు యువజన వ్యవహారాల మంత్రుత్వ శాఖ. నెహ్రూ యువ కేంద్రం సంగటితన్ ఆదేశాల మేరకు నెహ్రూ యువకేంద్ర కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో తేదీ : 19/03/2025 రోజున నిర్వహిస్తున్న జిల్లాస్థాయి యువ ఉత్సవ్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్స్ను, జిల్లా కలెక్టర్ పమెల సత్పతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ జిల్లాస్థాయి యువ ఉత్సవ్ లో జిల్లాలోని యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ యువ ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా, కవిత్వం, చిత్రలేఖనం, డిక్లమేషన్, మొబైల్ ఫోటోగ్రఫీ, సైన్స్ మేళా ఇండివిజువల్ మరియు గ్రూప్స్, కల్చరల్ డాన్స్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నది. కావున జిల్లాలోని యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసింది గా జిల్లా కలెక్టర్ కోరుతున్నారు.



## ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు సహకారం అందిస్తాం

**. మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు.**

కోదాడ టౌన్ మార్చి 14(వుదయం) ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేసి అండగా ఉంటామని మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణం లోని పబ్లిక్ క్లబ్ లో మండల పరిధిలోని కాపుగల్లు గ్రామానికి చెందిన ఇంజనీరింగ్ తృతీయ సంవత్సరం చదువుతున్న బాలేబోయిన ఉమ కు 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మిత్ర మండలి సభ్యులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదరికంలో ఉండి ప్రతిభ కలిగిన విద్యార్థులకు ఎల్లవేళలా తన వంతు సహాయ సహకారాలు అందిస్తా అన్నారు. మిత్రమండలి సభ్యులు 10000, డాక్టర్ సుభాష్ చంద్రబోస్ 5000, కొల్లు వెంకటగిరి 5000 రూపాయలను అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రావెళ్ల సీతారామయ్య, మేకల వెంకట్రావు, సత్య బాబు, శ్రీనివాసరావు, నరసయ్య, రామారావు,క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పట్టాభి రెడ్డి, బోల్లు రాంబాబు, ఓరుగంటి రవి, లింగారెడ్డి,తీగల కరుణాకర్, రామారావు, నల్లూరి రవి,నెల్లూరి వెంకటేశ్వర్లు, పసుపులేటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## హోలీ పండుగ సందర్భంగా నగరంలో ఏర్పాటు చేసిన బందోబస్తును స్వయంగా పరిశీలించిన కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం



కరీంనగర్, మార్చి 14(వుదయం ప్రతినిధి):హోలీ పండుగ సందర్భంగా కరీంనగర్ నగరంలోని పలు సున్నితమైన ప్రాంతాల్లో శుక్రవారంనాడు కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం పర్యటించారు. నగరంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రార్ధన మందిరాలు, ప్రధాన కూడళ్ళ వద్ద ఏర్పాటు చేసిన బందోబస్తును ఆయన స్వయంగా పరిశీలించారు. కమిషనరేట్ ప్రజలందరికీ కరీంనగర్ పోలీస్ శాఖ తరపున పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## హోలీ సంబురాల్లో మండల ప్రజాప్రతినిధులు

నిర్మల్, మార్చి14(వుదయం ప్రతినిధి): నిర్మల్ జిల్లా కుబీర్ మండల కేంద్రంలోని హోలీ వేడుకలు శుక్రవారం ఘనంగా మొదలయ్యాయి. ఈ సందర్భంగా ఈ వేడుకలో మండల ఎస్ఐ రవీందర్ తో పాటు మాజీ ఎంపీపీ తూమ్ లక్ష్మీబాయి రాజేశ్వర్ మరియు మండల ప్రజా ప్రతినిధులు, యువకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ మాట్లాడుతూ ఈ వేడుకలలో యువకులంతా ఎలాంటి అసంఘటిత కార్యక్రమాలకు తావివ్వకుండా శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. అలాగే మండల ప్రజలకు మరోసారి హోలీ శుభాకాంక్షలు తెలిపారు.

## ముత్తిరెడ్డిగూడెంలో క్షుద్ర పూజలు కలకలం



యాదాద్రి భువనగిరి / మోటకొండూరు : మార్చి వుదయం ప్రతినిధి : మండలం ముత్తి రెడ్డి గూడెం గ్రామంలో అయ్యప్ప టెంట్ హౌజ్ ఆవరణలో శుక్రవారం క్షుద్ర పూజల కలకలం రేగింది, గుర్తు తెలియని వ్యక్తి ఒక ఎర్ర బట్ట లో పసుపు, ఉల్లిపాయ, ఎల్లిగడ్డ, కాటన్, అగరు బత్తి లాంటి పదార్థాలు ఒక మూటలో కట్టి టెంట్ హౌజ్ ముందూ వేసి వెళ్ళిపోయారు. విషయం గమనించిన టెంట్ హౌజ్ యజమాని వెంకన్న వెళ్లి చూడగా ఒక ఆరెంజ్ కలర్ బట్టలో ఏళ్ళిగడ్డ,అగర్ బత్తి,పసుపు,ఒక పేపర్, పత్తి ఉన్నాయి,వెంటనే అతడు స్థానికులకు, పోలీసు వారికి సమాచారం అందించాడు, అయితె ఈ ఘటన సుమారుగా శుక్రవారం 3 నుండి 4 గంటల మధ్యన జరిగివుంటుందని స్థానికులు తెలుపగా అంతకు ముందు ఉదయం 9 గంటల సమయంలో టెంట్ హౌజ్ పక్కన ఇంటి ముందూ ఒక కొబ్బరికాయ, నిమ్మకాయలు పసుపు కుంకుమ వేసి వదిలి వెళ్ళారు.అధి జరిగిన కొద్ది గంటల్లోనే ఈ ఘటన జరగడంతో అందరు ఆశ్చర్య పోతున్నారు .అలాగే రెండు రోజుల ముందు టెంట్ ముందు నిమ్మకాయలు కూడా వేసి వెళ్లారని, తరువాతా టెంట్ హౌజ్ లో రెండు టెంట్ లు మరియు ఒక ఫర్నిచర్ తగలబడి పోయాయని టెంట్ హౌజ్ యజమాని గాధగాని వెంకన్న మీడియాకు తెలిపారు. అయితె ఈ ఘాతుకానికి పాల్పడిన వ్యక్తి ఒక పేపర్ పై ఒక పేరు రాసి నేనే కావాలని చేశాను అని రాయడంతో ఇంకా ఘటన చర్చ కు దారి తీసింది. పేపర్ లో ఉన్న పేరు ఉన్న వ్యక్తి గ్రామస్థుడే కావడంతో గ్రామస్తులు అతన్ని పిలిచి అడగ్గా నాకు ఏమీ



తెలియదని చెప్పడంతో ఎవరో కావాలని విషయాన్ని దారి తప్పించడానికి అల చేశారా లేదా నిజం ఎంటి అని పోలీసు విచారణలో తేల్చాల్సి ఉంది. పేపర్ లో పేరు ఉన్న వ్యక్తికి అస్సలు రాయడం కూడా రాదని అతని కుటుంబ సభ్యులు మిడియా కు తెలిపారు .ఇవన్నీ పరిణామాలు బట్టి చూస్తే ఇదంతా ఎవరో కావాలని చేశారని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్పై ఉపేందర్ యాదవ్ ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు, దర్యాప్తు చెసి వివరాలు వెల్లడిస్తామని తెలిపారు మూడ నమ్మకాలు ఎవ్వరూ నమ్మొద్దు భయభ్రాంతులకు గురి కావోద్దు మూడ నమ్మకాలు నిర్మూలన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రాల నాగరాజుముత్తిరెడ్డిగూడెం గ్రామంలో జరిగిన ఘటన స్థలానికి మూడ నమ్మకాలు నిర్మూలన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రాల నాగరాజు చేరుకొని అక్కడి పరుస్తితులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సైన్సు ఇంత అభివృద్ధి చెంతుతున్న కాలంలో కూడా ఇలాంటి నమ్మకాలు నమ్మి బయపడ వద్దని అన్నారు. అందులో పెట్టిన పదార్థాలు ఏల్లిగడ్డ, పసుపు, బట్ట, అగరుబత్తి, కొబ్బరికాయలు, నిమ్మకాయలు ఇవన్నీ రోజు మనం ఇంట్లో వాడే పదార్థాలే అని వాటికి ఎలాంటి మహిమలు, శక్తులు ఉండవని అన్నారు. ఇలాంటి ఘటనలతో ఎవ్వరూ బయుపడవద్దు అని మూడ నమ్మాకాలను ప్రోత్సహించవద్దని తెలిపారు. ఇలాంటివి ఎవరో కావాలని ఆకతాయిలు చేస్తూ ఉంటారని అన్నారు. దానికి కారణాలు ఏదైనా కానీ ప్రజలు ఇలాంటి నమ్మకాలని పూర్తిగా నమ్మడం మానేస్తే వారి ఆటలు సాగవని తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాల లో చదివే విద్యార్థినులకు రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ వారి ఆధ్వర్యంలో 15 ఉచిత సైకిళ్ల పంపిణీ

యాదాద్రి భువనగిరి / మార్చి వుదయం ప్రతినిధి : రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ ఆధ్వర్యంలో భువనగిరి,పట్టణంలో ని గర్ల్స్, హై స్కూల్, గంజ్ హై స్కూల్, భాగయత్ హై స్కూల్, మరియు, ఇతర ప్రభుత్వ పాఠశాలలో, చదివే నిరుపేద విద్యార్థులకు, డాక్టర్ ఎంపల్ల బుచ్చిరెడ్డి సౌజన్యంతో 7,8,9,10వ తరగతి విద్యార్థి నులకు,15 సైకిళ్ళను, ఉచితంగా పంపిణీ చేసిన రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ అధ్యక్షులు హనీఫ్ మెమన్ ఆధ్వర్యంలో పంపిణి చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అనేక సంవత్స రాల,నుండి రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ ద్వారా ప్రభుత్వ పాఠశాల లో చదువుకునే నిరుపేద విద్యార్థులకు ఉచితంగా సహాయ, సహకారాలు అందిస్తున్నామని ప్రభుత్వ పాఠశాల లో చదివే విద్యార్థి నులు కష్టపడి కాకుండ ఇష్టపడి బాగ చదువుకొని ఉన్నత ఉద్యోగాల్లో స్థిర పడాలని అన్నారు. రోటరీ క్లబ్ ఎల్లప్పుడూ పేద ప్రజలకు విద్యార్థుల కు సేవలు అందిస్తూనే ఉంటుందని తెలిపారు. అలాగే నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఎండీ ఇంతియాజ్ మాట్లాడుతూ విద్యార్థులు దూర ప్రాంతాల నుండి, పాఠశాలలకు వస్తున్న క్రమంలో అనేక ఇబ్బందులకు గురవుతున్నా రని రోటరీ క్లబ్ అధ్యక్షులు హనీఫ్ కి తెలిపిన వెంటనే స్పందించి,ఎంపల్లి బుచ్చి రెడ్డి సౌజన్యంతో మానవతా,దృక్పథంతో విద్యార్థినులకు సైకిళ్లు అందజేశరని వారికి ప్రత్యేక, ధన్యవాదములు తెలిపారు. అదే విధంగా పాఠశాల ప్రధాన,ఉపాధ్యా యులు సీ హెచ్,నర్సింహులు మాట్లాడుతూ పేద విద్యార్థి నులకు వేల రూ. విలువ చేసే సైకిళ్లు అందజేయడం నిజంగా సంతోషకరమైన విషయమని అన్నారు. అదే విధంగా రోటరీ క్లబ్ చేసే సేవ కార్యక మాలు పేద ప్రజలకు విద్యార్థులకు ఎంతగానో ఉపయో గపడ తాయని అన్నారు. ఇటువంటి సేవ కార్యక్రమాలు మున్ముందు ఇంకా చేయాలనీ ఆకాంక్షించారు. అలాగే మాజీ అధ్యక్షులు పక్కీర్ కొండల్ రెడ్డి మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆఫ్ సెంట్రల్ భువనగిరి వారు నిరు పేద విద్యా ర్థులకు ప్రజలకు అందించే ఉచిత సేవలను అందరు సద్వి నియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రో,క్లబ్ కోశాధికారి, గుమ్ముల మల్లేష్ ఉపాధ్యాయులు ఖాలేదా ఫాతిమా రేణుక, సబితా, జాన్సీ రజిత, శైలజ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## కరీంనగర్, కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో హెూలీ వేడుకలు



కరీంనగర్, మార్చి14(వృదయం ప్రతినిధి) కలెక్టర్ క్యాంపు కార్యాలయం లో కుటుంబ సభ్యులతో హెూలీ వేడుకలలో పాల్గొన్న కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్.

## జూనియర్ కాలేజీ లెక్చరర్ గా ఉద్యోగం సాధించిన నీలవేణిని సన్మానించిన బీఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య



అలంపూర్ మార్చి 14(వృదయం ప్రతినిధి)అలంపూర్ నియోజకవర్గం అయిజ మండలంలోని సంకాపురం గ్రామంలో కుర్వ పాలతి ఈశ్వరన్న కుమార్తె నీలవేణి జంతు శాస్త్రం లో జూనియర్ కాలేజీ లెక్చరర్ గా ఉద్యోగం సాధించిన శుభ సందర్భంగా గ్రామంలోని వారి నివాసంలో జోగులాంబ గద్వాల జిల్లా బీఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య శుక్రవారం శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఒక మారుమూల గ్రామంలో మెరిసిన ఆణిముత్యం. కుమార్తెను ఉన్నత స్థాయి ఉద్యోగం సాధించేవరకు చదివించిన తల్లిదండ్రులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థి దశలో ఇంటర్మీడియట్ విద్యా భవిష్యత్తుకి పునాది లాంటిది అటువంటి విద్యార్థులను తీర్చిదిద్ది దేశానికి అందించాలని లెక్చరర్ నీలవేణికి సూచించారు. ఈ కార్యక్రమంలో సంకాపురం కుమ్మరి జయన్న, నరసింహాచారి, వీరేష్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

# పాడి రైతుల పాల బిల్లు వెంటనే విడుదల చేయాలి

### బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు జెనిగల మహేష్ యాదవ్



కల్వకుర్తి మార్చి 14 (వు దయం ప్రతినిధి) పాడి రైతుల పాల బిల్లులు ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం ఎక్వాయిపల్లి గ్రామ బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు జెనిగల మహేష్ యాదవ్ డిమాండ్ చేశారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత మా బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు పాడి రైతులకు 15 రోజులకు ఒకసారి పాల బిల్లు ఇచ్చేది ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అసలు రైతులను పట్టించుకోవడం లేదు మండలంలో విదవిధ గ్రామాలలో పాడి రైతులకు పాల బిల్లు ఇంతవరకు రాలేదు రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు అయినా కాంగ్రెస్ ప్రభుత్వానికి కనికరం లేదు నెలలు గడుస్తున్న బిల్లులు రావడంలేదని పాల రైతులు చాలా ఆవేదన చెందుతున్నారు పాల బిల్లులు వెంటనే చెల్లించాలని లేనిపక్షంలో స్థానిక ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు

## సందడిగా హెూళి పండుగ సంబరాలు








రామకృష్ణాపూర్ /మార్చి 14(వృదయం ప్రతినిధి) రామకృష్ణాపూర్ పట్టణ పరిధిలో ప్రజలు ఆనందంగా హెూళి పండుగ సంబరాలు జరుపుకున్నారు. పురవీధులలో పిల్లలు, పెద్దలు, కుల మత భేదాలు లేకుండా హెూళి వేడుకలలో వివిద రకాల రంగులు చాలుకుంటూ సందడి చేస్తూ ఒకరిఒకరు శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ రంగుల్లో మునిగితేలారు.

# జగదీశ్వర్ రెడ్డిని సస్పెండ్ చేయడం సిగ్గుచేటు



కొండపాక మార్చి14(వృదయం ప్రతినిధి): ఇచ్చిన హామీలు నెరవేర్చే దారి చూడకుండా, ప్రజలను మభ్యపెట్టి అసత్య ప్రచారాలు చేసుకుంటూ కాలం గడుపుతూ, చేయని పనులను చేసినట్టుగా అసెంబ్లీ సాక్షిగా గవర్నర్ ప్రసంగంలో చూపించే ప్రయత్నం చేస్తున్న అధికార కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజల తరపున నిలబడి అబద్దాలను ఎత్తి చూపే ప్రయత్నం చేసిన మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డిని అసెంబ్లీ నుండి సస్పెండ్ చేయడం చాలా దారుణం అన్నారు బిఆర్ఎస్ కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్. శుక్రవారం రోజు దుద్దెడ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి ఒక దిక్సూచిగా ఉండాల్సినటువంటి గవర్నర్ చేతనే అబద్ధపు ప్రసంగాలు చేయించడం చూస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలన అర్థమవుతుంది అన్నారు, కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న ఇలాంటి దుశ్చర్యలను తిప్పి కొట్టడానికి కేసీఆర్ నాయకత్వంలో పట్టు బిగించి ప్రజల పక్షాన పోట్లాడేందుకు సిద్ధంగా ఉంది బిఆర్ఎస్ పార్టీ అన్నారు. జగదీశ్వర్ రెడ్డిని సస్పెండ్ చేయడం అంటే రాజ్యాంగాన్ని,తెలంగాణసమాజాన్నికించపరచడమే అన్నారు. గత శాసనసభలో మీ కాంగ్రెస్ పార్టీకి చెందిన మహిళ ఎమ్మెల్యే ఆనాడు డిప్యూటీ స్పీకర్ గా ఉన్నా పద్మ దేవేందర్ రెడ్డి నీ కించపరిస్తే కూడా ఆమే పట్ల ఎలాంటి కఠీన చర్య తీసుకోలేదు అంటే బిఆరెస్ పార్టీ మహిళలకు ఇచ్చే గౌరవ, మర్యాదలను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది అన్నారు. కంగారు పడుతున్న కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి, మంత్రులు కపట నాటకాలతో శాసనసభను తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నం చేస్తున్నారని, ఇలాంటి నాటకాలను ఎట్టి పరిస్థితుల్లో సహించేదే లేదన్నారు. అధికార ధర్పాన్ని ప్రదర్శిస్తే కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను, మంత్రులను గ్రామాల్లో తిరగనిచ్చే పరిస్థితి ఉండబోధన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు వెంటనే జగదీశ్వర్ రెడ్డి కి, బిఆర్ఎస్ పార్టీకి క్షమాపణ చెప్పాలనీ ఈ సందర్భంగా డిమాండ్ చేసారు నూనె కుమార్ యాదవ్. ఈ కార్యక్రమంలో తిమ్మారెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మల్లమారి రవీందర్, ఆత్మ కమిటీ డైరెక్టర్ సున్నం భాస్కర్, సోషల్ మీడియా కొండపాక మండల అధ్యక్షుడు పాతకోటి లింగం, గౌడ సంఘం జిల్లా నాయకులు సాదుపల్లి కనకసేన గౌడ్, యువజన విభాగం అధ్యక్షుడు చిక్కుడు భాను, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పల్లె బాబు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు కెమ్మసారం శ్యామ్, మైనార్టీ విభాగం అధ్యక్షులు ఎండి ముగ్ధుమ్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-3లో ర్యాంక్ సాధించిన అయిజ తెలుగు హరికృష్ణ



అలంపూర్ మార్చి 14 (వృదయం ప్రతినిధి) అలంపూర్ నియోజకవర్గం లోని అయిజ పట్టణానికి చెందిన తెలుగు హరికృష్ణ కు జనరల్ ర్యాంక్ 433 వచ్చింది. వివరాల్లోకి వెళితే అయిజ తెలుగుపేటకు చెందిన తెలుగు దరెన్న వ్యవసాయదారుడు, తెలుగు కిష్టమ్మ హెల్త్ అసిస్టెంట్. వారికి ముగ్గురు సంతానం. వారిలో మొదటి వాడు తెలుగు హరికృష్ణ. 1-7వ తరగతి వరకు బి.జి.ఆర్ ఉన్నత పాఠశాలలో, 8-10వ తరగతి వరకు నాగార్జునసాగర్ రెసిడెన్షియల్ పాఠశాలలో, ఇంటర్ వనపర్తి లో చదివాడు. 2015- 16లో బి.టెక్ మెకానికల్ ఇంజనీరింగ్ హైదరాబాద్ పూర్తిచేసి సాఫ్ట్వేర్ వైపు వెళ్లకుండా ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో గ్రూప్స్ పరీక్షలకు ప్రిపేర్ అయ్యాడు. గ్రూప్ 3 పరీక్షలలో జనరల్ విభాగంలో 433వ ర్యాంక్ సాధించాడు. వీరి రెండవ కుమారుడు 2015-2016లో అసిస్టెంట్ కమిషనర్ టాక్స్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. మూడవ కుమారుడు కూడా గ్రూప్స్ కు ప్రిపేర్ అవుతున్నాడని వారి తండ్రి తెలుగు దరెన్న తెలిపారు. తల్లి జీతంతోనే మా చదువులు సాగించామని, తల్లి కష్టానికి ప్రతిఫలంగా ప్రభుత్వ ఉద్యోగం సాధించినందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపాడు. అందరూ సాఫ్ట్వేర్ వైపు వెళుతున్న నా కుమారులు ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశ్యం తో ప్రభుత్వ ఉద్యోగమే ధ్యేయంగా చదివించానన్నారు.

# చిప్పలపల్లి మహేంద్రనాథ్ ఆధ్వర్యంలో హెూలీ వేడుకలు



యాదాద్రి భువనగిరి /మార్చ్14వుదయం పతినిధి:- మున్సిపాలిటీ కేంద్రంలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్ ఆధ్వర్యంలో హెూలీ వేడుకలు నిర్వహించిన అనంతరం పలువురి యువకులకు ప్రముఖులకు వన భోజన కార్యక్రమం ఏర్పాటు చేశారు

ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ జిల్లా సభ్యులు దాసరి తిరుమలేష్, బిఆర్ఆర్ యువజన జిల్లా నాయకులూ కురెళ్ల పరమేష్, టీఆర్ఎస్ యువజన నాయకులు చిప్పలపల్లి నరేందర్, ఎల్లెంకి శ్రీను, కొమ్ము సైదులు,

పల్లె నవీన్, జోగు దశరథ, కురెల్ల రమేశ్, కరెళ్ళ శ్రీశైలం, చుక్క అశోక్, కరెళ్ల నరసింహా, కడియం స్వామి తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల ఘటనపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

### -సీపీఐ (ఎం) డిమాండ్



హైదరాబాద్,మార్చి14(వృదయం ప్రతినిధి): జగిత్యాల జిల్లాకు చెందిన సంపత్ అనే వ్యక్తి పోలీసు రిమాండ్లో మృతి చెందడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నిష్పక్షపాతంగా సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలని సిపిఐ(ఎం) డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేశాడనే అభియోగంతో సంపత్ అనే వ్యక్తిని నిజామాబాద్ సైబర్ క్రైం పోలీసు అధికారులు కస్టడీలోకి తీసుకున్నారు. విచారణ ప్రక్రియలో ఉన్నప్పుడే అకస్మాత్తుగా మరణించాడు. పోలీసు కస్టడీలో చిత్రహింసలు పెట్టడంతో అతను చనిపోయాడని, సంపత్ శరీరంపై తీవ్రమైన గాయాలు ఉన్నాయని, అతనిని చూడటానికి కూడా అనుమతించలేదని కుటుంబసభ్యులు ఆరోపించారు.

విచారణ పేరుతో పోలీసులు చిత్రహింసలకు గురిచేయడం, దానికి సహకరించే పద్ధతుల్లో ప్రభుత్వం వ్యహరిస్తే ఇది సమాజంలో ఒక తప్పుడు సంకేతాన్ని ఇస్తుంది. ఈ ఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి తక్షణమే స్పందించి సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి. పోలీసులే దీనికి కారణమని తేలితే సంబంధిత అధికారుల మీద కఠిన చర్యలు తీసుకోవాలని జాన్వెస్లీ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## హెూలీ వేడుకలు



కోరుట్ల మార్చి 14 (వృదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ ఆదర్శనగర్ లో శుక్రవారం హెూలీ పర్వదినం సందర్భంగా చిన్నారులు వివిధ రకాల కలర్లతో హెూలీ సంబరాలు నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా చిన్నారులు ఒకరిపై ఒకరు కలర్లు చల్లుకుంటూ కేరింతల కొడుతూ ఆనందంగా హెూలీ పండుగ వేడుకలు నిర్వహించుకున్నారు

## శ్రీ నాగభూషణ విద్యాలయంలో ఘనంగా హెూలీ వేడుకలు





ముధోల్, మార్చ్14 (వృదయం ప్రతినిధి) బాసర మండల కేంద్రంలోని శ్రీ నాగభూషణ విద్యాలయంలో హెూలీ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలలో వివిధ రంగులతో కూడిన మొగ్గులు వేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరికొకరు రంగులు వేసుకొని శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల కేరింతలు,

నృత్యాలతో పాఠశాల వాతావరణమంతా పండుగ సందడి నెలకొంది. రసాయన రంగులకు బదులుగా సహజసిద్ధంగా తయారు చేసిన రంగులతో హెూలీ పండుగ జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బాబురావు జారికొటే, వార్డెన్ నవీన్, కవిత, రోషిని పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

### యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే విజయుడు



అలంపూర్ మార్చి 14 (వృదయం ప్రతినిధి) అలంపూర్ శాసనసభ సభ్యులు విజయుడు శుక్రవారం యాదగిరిగుట్ట శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో వారిని ఆహ్వానించి శేష వస్త్రాలతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు పబ్బా శివానందం 77వ జన్మదిన వేడుకలు...



కోరుట్ల మార్చి 14 (వృదయం ప్రతినిధి) తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్స్ కోరుట్ల డివిజన్ అధ్యక్షులు పబ్బా శివానందం 77వ జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న సందర్భంగా వయోవృద్ధుల సంరక్షణ చట్టం పై అవగాహన సదస్సు నిర్వహిస్తామని తెలంగాణ అల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షుల హరి ఆశోక్ కుమార్ తెలిపారు శుక్రవారం కోరుట్ల డివిజన్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ కోరుట్ల డివిజన్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు ఇదే సదస్సులో విశిష్ట రక్త దాత కటుకం గణేష్ ను విశిష్ట రక్త సంధాన కర్త పురస్కారం ను అందజేస్తామన్నారు ఈకార్యక్రమంలో డివిజన్ లోని సీనియర్ సిటీజన్స్ పెన్షనర్స్ వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొంటారని వివరించారు కోరుట్ల డివిజన్ అధ్యక్షులు పబ్బా శివానందం. కార్యదర్శి గంతేడి రాజ్ మోహన్ కోశాధికారి నల్ల లక్ష్మీ నారాయణ అసోసియేట్ అధ్యక్షుడు రాజేశ్వర్ ప్రధాన సలహాదారు గుంటుక సాంబమూర్తి ఉపాధ్యక్షులు ఎండి సైఫోద్దీన్ సంయుక్త కార్యదర్శి టి రాజయ్య తదితరులు పాల్గొన్నారు

## జూలూరి రమేష్ బాబు దంపతులకు ఘన సన్మానం



కల్వకుర్తి మార్చి 14 (వు దయం ప్రతినిధి) లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ జూలూరు రమేష్ బాబు, రాజేశ్వరి ల వివాహ వార్షికోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానం చేశారు. 40వ పెళ్లిరోజు సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు కల్మిచర్ల రమేష్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా రమేష్ బాబు దంపతులను సన్మానించి శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో, కోశాధికారి గోవిందు శ్రీనివాస్ పాల్గొన్నారు. వివాహ వార్షికోత్సవం సందర్భంగా సత్తేశ్వర ఆశ్రమంలో అనాధలకు అన్నదానం గావించారు

# హెూలీ పండుగను సంతోషంగా జరుపుకోవాలి. అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి .




కరీంనగర్, మార్చి14(వృదయం ప్రతినిధి): హెూలీ పండుగను ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని కాంగ్రెస్ నాయకుడు అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వూటుకూరు నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.. శుక్రవారం కరీంనగర్ జిల్లా కేంద్రం లోని తన క్యాంపు కార్యాలయంలో హెూలీ సంబరాలు ఘనంగా జరిగాయి.. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, తన అనుచరులతో కలిసి నరేందర్ రెడ్డి హెూలీ సంబరాల్లో పాల్గొన్నారు . యువకులతోకలసి రంగులు చల్లుకుంటూ పాటలకు స్టెప్పులు వేశారు. ప్రతి ఒక్కరు హెూలీ పండుగను సంతోషంగా జరుపుకోవాలని జీవితం రంగుల మయమయ్యే దారిని ఎంచుకోవాలని అన్నారు.. రంగుల కాంతులతో నింపి, ఆనందం, సుఖశాంతులు, ఆరోగ్యం, సమృద్ధిని తెచ్చిపెట్టాలని ఆకాంక్షించారు

## వెంకటేశ్వర స్వామి దేవాలయంలో డోలోత్సవం



కోరుట్ల మార్చి 14 (వృదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం హెూలీ పర్వదినాన్ని పురస్కరించుకొని డోలొత్సవం నిర్వహించారు ఇందులో భాగంగా ఉదయం మూలవిరాట్ కు ప్రత్యేక అభిషేక అర్చనలు నిర్వహించారు అనంతరం సాయంత్రం శ్రీదేవి భూదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ప్రత్యేక పూలతో అలంకరించిన ఊయలలో ఏర్పాటుచేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు బిర్నంది నర్సింహాచారి శ్రీనివాస చారి ఈవో ఎం విక్రమ్ జూనియర్ అసిస్టెంట్ పేడిపల్లి నర్సయ్య భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# బిజినెస్



# టాటా టియాగో లవర్స్‌కు గుడ్‌న్యూస్..

### నయా వెర్షన్‌లో అదిరే ఫీచర్స్

భారత ఆటోమొబైల్ రంగంలో అప్‌డేట్స్ ఫీవర్ నడుస్తుంది. చాలా కంపెనీలు మార్చి నుంచి తమ మోడల్స్ కార్లు, బైక్‌లను 2025 వెర్షన్‌ను అప్‌డేట్ చేసి రిలీజ్ చేస్తున్నాయి. ఇదే బాటలో టాటా కంపెనీ కూడా తన టియాగో కారును ఎన్‌ఆర్‌జీ పేరుతో అప్‌డేట్ చేసింది. సరికొత్త ఫీచర్స్‌తో పాటు ఆకర్షణీయ రంగుల్లో ఈ కారు అందుబాటులో ఉంది. టాటా టియాగో ఎన్‌ఆర్‌జీ కారును కొత్త ఫీచర్లు, స్టైలింగ్ అప్‌డేట్స్, కొత్త ట్రాన్స్ మిషన్ ఎంపికను తీసుకువచ్చింది. 2025 టాటా టియాగో ఆన్‌ఆర్‌జీ ధర ఇప్పుడు రూ. 7.2 లక్షల నుంచి రూ. 8.75 లక్షల (ఎక్స్-షోరూమ్) వరకు ఉంది. ఈ కారు టాప్-స్పెక్ ఎక్స్‌జెడ్ ట్రిమ్ మాత్రమే అందుబాటులో ఉంది. ఎంట్రీ- లెవల్ ఎక్స్‌టీ ట్రిమ్ 2025 టియాగో వెర్షన్‌లో అందుబాటులో ఉండదు. కొత్త టియాగో ఎన్‌ఆర్‌జీ పెద్ద ఇన్ఫోటైన్మెంట్ స్క్రీన్‌తో ఆకర్షణీయ సీఎన్‌జీ-ఏఎంటీ ఎంపికతో వస్తుంది. 2025 టాటా టియాగో ఎన్‌ఆర్‌జీ నూతన స్టైలింగ్ అప్‌డేట్స్‌తో వస్తుంది. కొత్త మ్యాట్ బ్లాక్ క్లాడింగ్‌తో పునఃరూపకల్పన చేసిన బంపర్, ముందు, వెనుక భాగంలో మందమైన సిల్వర్ స్కిడ్ ప్లేట్ ఉన్నాయి. 15 అంగుళాల స్టీల్ వీల్స్ వేర్వేరు కవర్లతో వస్తున్నాయి. టాటా టియాగో ఎన్‌ఆర్‌జీ మరింత దృఢంగా కనిపించేలా నల్లటి క్లాడింగ్‌తో వస్తుంది.

టాటా టియాగో ఎన్‌ఆర్‌జీ క్యాబిన్ విషయానికి వస్తే వైర్లెస్ ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్ ప్లేతో కూడిన పెద్ద 10.25 అంగుళాల ఇన్ఫోటైన్మెంట్ యూనిట్ ఆకట్టుకుంటుంది. అలాగే రివర్స్ కెమెరా, ఆటో హెడ్ల్యాంప్, వైపర్లు, డిజిటల్ ఇన్స్ట్రుమెంట్ కన్సోల్ వంటివి అదనపు ఆకర్షణగా నిలుస్తాయి. స్టాండర్డ్ టియాగోతో పోలిస్తే టియాగో ఎన్‌ఆర్‌జీ సీట్లు, డోర్ ప్యాడ్లు, డాష్‌బోర్డ్‌తో సహా పూర్తిగా బ్లాక్ క్యాబిన్‌తో వస్తుంది. ఆకర్షణీయ టాటా లోగోతో టూ-స్పోక్ స్టీరింగ్ వీల్ ఆకట్టుకుంటుంది. టాటా టియాగో ఎన్‌ఆర్‌జీకి 5 స్పీడ్ మాన్యువల్, ఏఎంటీ యూనిట్‌తో జత చేసిన 84.8 బీహెచ్‌పీ 1.2 లీటర్ నేచురల్లీ ఆస్పిరేటెడ్ పెట్రోల్ ఇంజన్ శక్తినిస్తుంది. సీఎన్‌జీ వెర్షన్ 71 బీహెచ్‌పీను ఉత్పత్తి చేయడానికి డిట్యూన్ చేశారు. 5 స్పీడ్ మాన్యువల్, ఏఎంటీ యూనిట్‌తో జత చేసి వస్తుంది.

సీఎన్‌జీ-ఏఎంటీ మోడల్స్‌లో పూర్తిగా కొత్త ఎంపికగా ఉంటుంది. గత సంవత్సరం టియాగో సీఎన్‌జీలో ప్రవేశ పెట్టారు. అప్‌డేటెడ్ టాటా టియాగో ఎన్‌ఆర్‌జీ మారుతి సుజుకి స్విఫ్ట్, హ్యుందాయ్ గ్రాండ్ ఐ10 నియోస్ వంటి కార్లకు గట్టి పోటీనిస్తుందని నిపుణులు చెబుతున్నారు.




# ఆకర్షిస్తున్న స్ప్లెండర్ ప్లస్ నయా వెర్షన్..




భారతదేశంలో మధ్యతరగతి ప్రజలు సౌకర్యవంతమైన బైక్ అంటే స్ప్లెండర్ ప్లస్ అని టక్కున చెబుతున్నారు. మొదట్లో హీరో-హోండా బ్రాండ్ ద్వారా అందుబాటులో ఈ బైక్‌ను అనంతర పరిస్థితుల్లో హీరో కంపెనీ రిలీజ్ చేస్తుంది. మారుతున్న కాలానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు సూపర్ ఫీచర్స్‌తో ఈ బైక్‌ను అప్‌డేట్ చేస్తున్నారు. అయితే తాజాగా ఈ బైక్ 2025 వెర్షన్‌ను కంపెనీ ప్రకటించింది. హీరో మోటోకార్ప్ తన బెస్ట్ సెల్లింగ్ మోటార్ సైకిల్ స్ప్లెండర్ ప్లస్‌ను అదిరే ఫీచర్స్‌తో అప్‌డేట్ చేసింది. 2025 హీరో సెండర్ ప్లస్ ఇటీవల హీరో డీలర్ల వద్దకు చేరింది. ముఖ్యంగా ఫ్రంట్ డిస్క్ బ్రేక్‌తో ఈ బైక్‌ను అప్‌గ్రేడ్ చేశారు. అలాగే ఈ బైక్‌లో కొత్త కలర్ ఆప్షన్లను కూడా అందుబాటులోకి తీసుకొచ్చింది. 2025 హీరో సెండర్ ప్లస్ ప్రస్తుత మోడల్ మాదిరిగానే డిజైన్ ఉంది. అయితే ఫీచర్స్‌పరంగా కొన్ని ప్రధాన మార్పులు ఉన్నాయి. 2025 సెండర్ ప్లస్ స్నైషాట్ కనీసం మరో రెండు కొత్త కలర్ ఆప్షన్లతో వస్తుంది. గోల్డ్ డెకల్‌తో కూడిన ఎరుపు రంగులో ఉంంటే మరొకటి బూడిద రంగులో ఉంటుంది. ఈ కొత్త కలర్ స్కీమ్స్‌తో పాటు కొత్త సెండర్ ప్లస్ అప్‌డేటెడ్ బాడీ గ్రాఫిక్స్ కూడా వస్తుందని భావిస్తున్నారు. 2025 హీరో సెండర్ ప్లస్ హార్డ్ వేర్ అప్‌గ్రేడ్ల విషయానికి వస్తే ఫ్రంట్ డిస్క్ బ్రేక్ ఒక పెద్ద మార్పుగా ఉంటుంది. కొత్త హీరో సెండర్ ప్లస్‌ను ఫ్రంట్ డిస్క్ బ్రేక్ హీరో స్ప్రెండర్ ప్లస్ ఎక్స్ క్లో అందుబాటులో ఉంటుంది. అలాగే డిజిటల్ స్క్రీన్‌తో వచ్చే ఆధునిక వెర్షన్‌లా ఉంటుంది. డిస్క్ బ్రేక్ ఇప్పటికే ఉన్న డ్రమ్ బ్రేక్ సెటప్‌తో పోలిస్తే మెరుగైన బ్రేకింగ్ పవర్‌తో మోటార్ సైకిల్‌కు సంబంధించిన భద్రతా గుణాన్ని పెంచుతుందని భావిస్తున్నారు. అయితే ఈ బైక్ వెనుక టైర్ డ్రమ్ బ్రేక్ సెటప్‌తో వస్తుంది. పవర్ ట్రెయిన్ విషయానికి వస్తే ముందు భాగంలో మోటార్ సైకిల్ 97.2 సీసీ ఎయిర్-కూల్డ్ ఇంజిన్‌తో వస్తుంది. ప్రస్తుత మోడల్స్ 7.91 బీహెచ్‌పీ పీక్ పవర్, 8.05 ఎన్‌ఎం గరిష్ట టార్క్ ఉత్పత్తి చేస్తుంది. 2025 హీరో సెండర్ ప్లస్ స్పెసిఫికేషన్లు పెద్దగా మారకుండా ఉంటాయని భావిస్తున్నప్పటికీ ఇంజిన్ ఓబీడీ-2బీ నార్మ్ కంప్లైయన్స్‌తో అప్‌డేట్ ఉంటుంది. ట్రాన్స్‌మిషన్ డ్యూటీ కోసం మోటార్ సైకిల్ నాలుగు-స్పీడ్ గేర్ బాక్స్‌తో ఆకట్టుకుంటుంది. కొత్త సెండర్ ప్లస్ ఎప్పుడు విడుదల అవుతుందో? హీరో మోటోకార్ప్ ఇంకా వెల్లడించలేదు. హీరో సెండర్ ప్లస్ ప్రస్తుత ధర రూ.77,176 రూ.79,926 (ఎక్స్-షోరూమ్) వద్ద అందుబాటులో ఉంటే, కొత్త సెండర్ ప్లస్ కొంచెం ఎక్కువ ధరకు వస్తుందని అంచనా వేస్తున్నారు.

# హెూళీ వేళ షాకిచ్చిన బంగారం ధరలు..




హెూళీ పండగ వేళ బంగారం కొనుగోలు చేయాలనుకునేవారికి సడెన్ షాక్ తగిలింది. గత కొద్ది రోజులుగా పరుగులు పెడుతున్న పసిడి ధరలు ఇప్పుడు మళ్లీ రెక్కలు వచ్చాయి. ఈరోజు ఉదయం 7 గంటల సమయానికి దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో బంగారం ధరలు మరింత పుంజుకున్నాయి. గత కొద్ది రోజులుగా తగ్గుతూ పెరుగుతూ వచ్చిన బంగారం ధరలు.. ఈరోజు హెూళీ పండగ వేళ మరింత పుంజుకున్నాయి. మార్చి 14న ఉదయం 7 గంటల సమయానికి దేశీయ మార్కెట్లో పసిడి ధరలు స్వల్పంగా పెరిగాయి. దేశంలోని పలు ప్రధాన నగరాలతోపాటు ఇటు తెలుగు రాష్ట్రాల్లోనూ బంగారం ధరలకు రెక్కలు వచ్చాయి. ఈరోజు ఉదయం హైదరాబాద్‌లో 24 క్యారెట్ల గోల్డ్ రేట్ మొదటిసారిగా రూ.90 వేల మార్క్ చేరింది. అటు ఇప్పటికే వెండి సైతం లక్ష రూపాయాలను చేరుకున్న సంగతి తెలిసిందే. దీంతో బంగారం, సిల్వర్ కొనాలనుకునేవారికి ఈ పండగ వేళ షాక్ తగిలింది. ఈరోజు ఉదయం దేశీయ మార్కెట్లో 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.88,590కి చేరింది. అలాగే 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.81,210వద్ద కొనసాగుతుంది. హైదరాబాద్ మార్కెట్లో ఈరోజు ఉదయం 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 88,590 ఉండగా.. 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.81,210కు చేరింది. అలాగే విజయవాడ, విశాఖపట్నం, నెల్లూరు, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ ప్రాంతాల్లోనూ ఇవే బంగారం ధరలు కొనసాగుతున్నాయి. ఇక చెన్నైలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 88,590 ఉండగా.. 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.81,210కు చేరింది. అలాగే ముంబైలో 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ 88,590 ఉండగా.. 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.81,210కు చేరింది. దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం రూ.88,740, 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రూ.81,360 వద్ద కొనసాగుతుంది. అలాగే కోల్ కత్తా, బెంగుళూరు, కేరళ, పూణే వంటి నగరాల్లోనూ 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.88,740కు చేరింది.

# 2028 నాటికి భారత్@ : 3




భారత్ 2028 నాటికి ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుందని, అప్పటికి భారత ఆర్థిక వ్యవస్థ పరిమాణం 5.7 లక్షల కోట్ల డాలర్ల (సుమారు రూ.495 లక్షల కోట్లు) చేరుతుందని అంతర్జాతీయ ఆర్థిక సర్వీసుల సంస్థ మోర్గాన్ స్టాన్లీ అంచనా వేసింది. 2023లో 3.5 లక్షల కోట్ల డాలర్లున్న భారత ఆర్థిక వ్యవస్థ 2026 నాటికి 4.7 లక్షల కోట్ల డాలర్లకు చేరుతుందని, ఫలితంగా అమెరికా, చైనా, జర్మనీ తర్వాతి స్థానంలో నాలుగో పెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందుతుందని పేర్కొంది. అత్యంత ఆకర్షణీయ వినియోగ మార్కెట్‌గా మారడం, ప్రపంచ ఉత్పాదకతలో తన వాటా పెంచుకోవడం, విధానపరమైన మద్దతుతో సాధించిన స్థూల ఆర్థిక స్థిరత్వం, మెరుగైన మౌలిక వసతులు ఇందుకు కారణమని తాజా నివేదికలో తేల్చి చెప్పింది. 1990లో 12వ పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్ 2000 నాటికి 13వ స్థానానికి దిగజారింది. ఆ తర్వాత తిరిగి పుంజుకుని 2020 నాటికి 9వ స్థానానికి, 2023 నాటికి ఐదో స్థానానికి చేరింది. ప్రపంచ జీడీపీలో భారత్ వాటా ప్రస్తుతం 3.5 శాతం ఉండగా 2029 నాటికి 4.5 శాతానికి చేరుతుందని తెలిపింది. భారత వృద్ధి గమనాన్ని మూడు ధోరణులుగా మోర్గాన్ స్టాన్లీ వర్గీకరించింది. ఒకటి బేర్, రెండోది బేస్, మూడోది బుల్ దశ. బేర్ దశలో అయితే ప్రస్తుతం 3.65 లక్షల కోట్ల డాలర్లున్న ఆర్థిక వ్యవస్థ 2035 నాటికి 6.6 లక్షల కోట్ల డాలర్లకు చేరుతుంది. అదే బేస్ దశలో అయితే 8.8 లక్షల కోట్ల డాలర్లకు, బుల్ దశలో అయితే 10.3 లక్షల కోట్ల డాలర్లకు చేరవచ్చని జోస్యం చెప్పింది. 2025లో 2,514 డాలర్లున్న తలసరి జీడీపీ సైతం బేర్ దశలో 4,247 డాలర్లకు, బేస్ దశలో 5,683 డాలర్లకు, బుల్ దశ లో 6,706 డాలర్లకు చేరవచ్చని అంచనా వేసింది. భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) క్రమంగా ద్రవ్య విధానంపై పట్టు సడలిస్తోందని పేర్కొంటూ ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చినందు వల్ల ఏప్రిల్ సమీక్షలో రెపో రేటును మరో 0.25% తగ్గించవచ్చని పేర్కొంది. ఫిబ్రవరి సమీక్షలో ఆర్‌బీఐ రెపోరేటును ఒక పావు శాతం తగ్గించిన సంగతి తెలిసిందే. భారత ఆర్థిక వ్యవస్థ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 6.3%, వచ్చే ఆర్థిక సంవత్సరంలో 6.5% వృద్ధి సాధించవచ్చని అంచనా వేసింది. గత కొద్ది వారాల్లో ప్రధాన ఆర్థిక సూచీల కదలికలు మిశ్రమంగా ఉన్నప్పటికీ రెండు నెలల క్రితం పరిస్థితి కన్నా చాలా మెరుగ్గా ఉన్నట్టు పేర్కొంది. రాబోయే కాలంలో రికవరీ విస్తృత స్థాయిలో ఉంటుందని, బడ్జెట్లో ప్రకటించిన ఐటీ కోతలు పట్టణ డిమాండ్‌ను పెంచుతాయని పేర్కొంది. ప్రస్తుతం ప్రభుత్వ, గృహ రంగాల్లోని పెట్టుబడులు వృద్ధికి ఊతం ఇస్తున్నాయంటూ కార్పొరేట్ పెట్టుబడులు కూడా క్రమంగా పుంజుకుంటున్నట్టు తెలిపింది.

# శంషాబాద్ క్లస్టర్‌లో గిడ్డంగులకు భలే గిరాకీ



గడిచిన ఏడాదిలో హైదరాబాద్‌లో గిడ్డంగుల డిమాండ్ 35 లక్షల చదరపు అడుగులుగా నమోదయ్యిందని రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ సంస్థ నైట్‌ఫ్రాంక్ ఇండియా రిపోర్ట్ చేసింది. మొత్తం లావాదేవీల్లో తయారీ రంగం అత్యధికంగా 34 శాతం వాటాను.. రిటైల్ రంగం 33 శాతం వాటాను కలిగి ఉన్నాయి. బెంగళూరు-హైదరాబాద్ జాతీయ రహదారి శంషాబాద్ క్లస్టర్‌లో గిడ్డంగులకు ఎక్కువ డిమాండ్ చోటు చేసుకుంది.

గతేడాది మొత్తం లావాదేవీల్లో శంషాబాద్ క్లస్టర్ ఏకంగా 47 శాతం వాటాను కలిగి ఉండటం విశేషం.

ఈ క్లస్టర్‌లో శంషాబాద్, ఎరోట్రోపోలిస్, శ్రీశైలం హైవేస్, బొంగ్‌లూర్, కొతూర్, షాద్‌నగర్ ప్రాంతాలు ఈ క్లస్టర్‌లో వస్తాయి.

2024లో హైదరాబాద్ గిడ్డంగుల మార్కెట్‌లో సగటున చదరపు అడుగుకు రూ.20.7 అద్దె చెల్లింపులు జరిగాయి. ఇంతక్రితం ఏడాదితో పోల్చితే అద్దెలో 1 శాతం పెరుగుదల చోటు చేసుకుంది. మెడ్చల్ క్లస్టర్ 46 శాతం, పటాన్‌చెరు క్లస్టర్ 7 శాతం చొప్పున వాటాను కలిగి ఉన్నాయి.

# ట్రంప్ సుంకాలతో ఫార్మాలో అనిశ్చితి



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల హెచ్చరికలతో భారత ఫార్మా కంపెనీలూ బెదిరిపోతున్నాయి. ఈ హెచ్చరికలతో ఫార్మా రంగంలో ప్రస్తుతం ఔనన్నా కాదన్నా అనిశ్చితి నెలకొందని అరబిందో ఫార్మా సీఎఫ్ఓ సంతానం సుబ్రమణియన్ 'ఈటీ నౌ' బిజినెస్ న్యూస్ టీవీ చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. అయితే అమెరికాతో పాటు ఇతర దేశాల మార్కెట్లపైనా దృష్టి పెడుతున్నందున ఈ ప్రభావం తమ కంపెనీపై పెద్దగా ఉండకపోవచ్చన్నారు. తమ ఎగుమతుల్లోని టాప్ 10 ఔషధాల్లో అమెరికా వాటా 20 శాతానికి మించిలేదన్నారు. కాబట్టి ట్రంప్ సర్కార్ సుంకాలు పెంచినా ఆ ప్రభావం తమపై పెద్దగా ఉండక పోవచ్చన్నారు. వృద్ధి ఒక్కటే లక్ష్యం కాదు: వృద్ధి ఒక్కటే తమ కంపెనీ లక్ష్యం కాదని సంతానం స్పష్టం చేశారు. వృద్ధితో పాటు సుస్థిర లాభాలు, టర్నోవర్‌పైనా ప్రత్యేక దృష్టి పెడుతున్నట్టు తెలిపారు. వ్యాపార విస్తరణ కోసం ఇంజెక్టబుల్స్, పెప్టైడ్స్, బయోసిమిలర్స్‌పైనా దృష్టి పెట్టినట్టు చెప్పారు. వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26) రెండో త్రైమాసికంలోగా బయోసిమిలర్ ప్లాంటులో ఉత్పత్తి ప్రారంభమవుతుందని సంతానం చెప్పారు.


# జాతీయం – అంతర్జాతీయం

## యూట్యూబ్‌లో చూసి బంగారం స్మగ్లింగ్ చేశా



దుబాయి నుంచి కేజీల కొద్దీ బంగారం స్మగ్లింగ్ చేయడం అంత ఈజీ కాదు..నటి రన్యారావు పకడ్బందీగా ప్లాన్ సిద్ధం చేసుకుని, చక్కగా అమలు చేయడం ద్వారా దుబాయి నుంచి బంగారు కడ్డీలను దొంగచాటుగా తీసుకువచ్చారు. యూట్యూబ్ లో చూసి ఓ పద్ధతి ప్రకారం ఎలా బంగారాన్ని ప్యాక్ చేయాలి, దుస్తులలో ఎక్కడెక్కడ దాచి పెట్టాలని కనుక్కుని మరీ స్మగ్లింగ్ చేశారు.దుబాయి విమానాశ్రయంలో తనకు ఎవరు ఎలా బంగారాన్ని అప్పగించారో, పట్టుబడి ఉండడానికి దానిని ఎలా దాచి పెట్టిందో రన్యారావు వివరించగా అధికారులు ఓ డాక్యుమెంట్ లో ఆ విషయాలని పేర్కొన్నారు. ఆమెకు బెయిల్ ఇవ్వకుండా పలు అభ్యంతరాలను ఆ డాక్యుమెంట్ లో వివరించారు. రన్యారావు సీనియర్ ఐపీఎస్ అధికారి సవతి కుమార్తె. ఆమె తన దుస్తులలో దాదాపు 14 కిలోగ్రాముల బంగారు కడ్డీలను తీసుకువస్తూ మార్చి 3న బెంగళూరు విమానాశ్రయంలో పట్టుబడ్డారు. ఈ స్మగ్లింగ్ వెనుక పెద్ద సిండికేట్ ఉండవచ్చునని అధికారులు అనుమానిస్తున్నారు. అయితే రన్యా రావు మాత్రం బంగారం స్మగ్లింగ్ కు పాల్పడడం ఇదే మొదటి సారి అని పేర్కొనడం విశేషం. ఇంటరాగేషన్ సందర్భంగా రన్యారావు తానకు ఇంటర్ నెట్ ద్వారా ఓ ఫోన్ వచ్చిందని, దుబాయి ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ టెర్మినల్ 3 వద్ద గేట్ ఏ నుంచి బంగారం అందుకోవలసిందిగా ఆ ఫోన్ కాల్ చేసినవారు కోరారని వివరించారు. తెల్లటి పొడవాటి గౌన్ ధరించిన ఓ వ్యక్తి ని ఎయిర్ పోర్ట్ లో డైనింగ్ లాంజ్ తాను కలిశానని చెప్పారు. అతడి నుంచి మందమైన టార్పాలిన్ ప్లాస్టిక్ కాగితంలో చుట్టి ఉన్నబంగారం కడ్డీలను తాను అందుకున్నట్లు పేర్కొన్నారని ఆ డాక్యుమెంట్ లో తెలిపారు. ఆ వ్యక్తి ఎవరో తనకు తెలియదని, అతడు ఆరు అడుగుల పొడవు, తెల్లగా ఉన్నాడని, కాస్త అమెరికా యాసలో మాట్లాడాడని, అతడు తనను ఓ పక్కకు తీసుకువెళ్లి బంగారాన్ని తనకు అందజేశాడని రన్యారావు వివరించారు. స్మగ్లింగ్ చేయడానికి ముందే ప్లాన్ వేసుకున్న శ్రీమతి రన్యారావు విమానాశ్రయానికి రావడానికి ముందే అక్కడికి దూరంలోని ఓ స్టేషనరీ దుకాణంలో అంటుకునే టేప్ ను కొనుక్కుంది. ఎయిర్ పోర్ట్ లో తనకు కత్తెర దొరకదని తెలిసి, ఆమె ముందే టేప్ ను ముక్కలుగా కత్తిరించి తన బ్యాగ్ లో ఉంచుకుంది.

## ఇస్రో స్పేడెక్స్ డీడాకింగ్ విజయవంతం



ఇస్రో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పేడెక్స్ మిషన్ డీ డాకింగ్ ప్రక్రియ విజయవంతంగా పూర్తయింది. ఈ మేరకు భారత అంతరిక్ష సంస్థ ఇస్రో గురువారం స్పేడెక్స్ ఉపగ్రహాల డీడాకింగ్ పూర్తయినట్టు ప్రకటించింది. ఈ ఘన విజయం చంద్రుడి అన్వేషణ, మానవ అంతరిక్షయానం, భారత సొంత అంతరిక్ష కేంద్రం నిర్మాణం వంటి ఇస్రో భవిష్యత్తు మిషన్లకు మార్గం సుగమం చేస్తుంది. ఇస్రో సాధించిన ఈ చారిత్రాత్మక విజయంపై కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ హర్షం వ్యక్తం చేశారు. తన అధికారిక సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ ఎక్స్‌లో పోస్ట్ ద్వారా ఇస్రో బృందాన్ని అభినందించారు. ఇస్రో సాధించిన ఈ ఘనత అద్భుతం అని కొనియాడారు. ఇది ప్రతీ భారతీయుడికి ధైర్యాన్ని ఇస్తుందని చెప్పారు. ప్రధాని నరేంద్రమోడీ ప్రోత్సాహం మరింత ఉత్సాహాన్ని పెంచుతుందన్నారు. గత ఏడాది డిసెంబర్ 30న భారత అంతరిక్షపరిశోధన సంస్థ (ఇస్రో)అంతరిక్షంలో డాకింగ్ ప్రయోగాన్ని నిర్వహించింది. దీనికోసం ఎస్‌డి ఎక్స్ 01. ఎస్‌డి ఎక్స్ 02అనే రెండు ఉపగ్రహాలను కక్షలోఉంచి , వాటిని అనుసంధానించడానికి (డాకింగ్), మళ్లీ విడివిడిగా చేయడం (డీ డాకింగ్ ) వంటి ప్రయోగాలు నిర్వహించింది. అనేక ప్రయత్నాల తరువాత జనవరి 16 న రెండు ఉపగ్రహాలను ఇస్రో విజయవంతంగా డాక్ చేయగలిగింది.

## ఢిల్లీ హెూటల్‌లో బ్రిటిష్ మహిళపై అఘాయిత్యం..




దేశ రాజధాని ఢిల్లీలోని మహిపాల్‌పుర్‌లో ఉన్న హెూటల్‌లో ఓ బ్రిటిష్ మహిళపై అఘాయిత్యం జరిగిందని పోలీసులు గురువారం తెలిపారు. అఘాయిత్యానికి పాల్పడిన ఇద్దరిని పోలీసులు అరెస్టు చేసి విషయాన్ని బ్రిటిష్ హై కమిషన్‌కు తెలిపారు. ఈ ఘటన మంగళవారం రాత్రి జరిగింది. ఆ బ్రిటిస్ మహిళ ఇండియాకు నెల కిందటే వచ్చి మహారాష్ట్రలో బస చేసింది. తర్వాత గోవాకు వెళ్లింది. ఇన్‌స్టాగ్రామ్‌లో స్నేహితుడైన కైలాష్(24)ను కలుసుకోడానికి ఆమె ఢిల్లీకి వచ్చిందని సీనియర్ అధికారి తెలిపారు. మొదట ఆమెను హెూటల్ హౌస్‌కీపింగ్ స్టాఫ్ మానభంగం చేశాడు. తర్వాత హెూటల్ రూమ్‌లో కైలాష్ కూడా ఆమెను బలాత్కరించాడని, వారిపై రెండు వేర్వేరు కేసులు నమోదుచేసినట్లు, డిప్యూటీ కమిషనర్(నైరుతి) సురేంద్ర చౌదరి తెలిపారు. ఆమె బుధవారం హాస్పిటల్‌లో చేరింది. కాగా విషయాన్ని పోలీసులకు తెలుపడం జరిగిందని సమాచారం. తూర్పు ఢిల్లీకి చెందిన కైలాష్‌కు ఇంగ్లీషు పెద్దగా రాదు. అతడు ట్రాన్స్‌లేషన్ అప్లికేషన్ ఉపయోగించి ఆమెతో మాట్లాడాడు. ఆమె ఇండియాకు వచ్చాక ఢిల్లీలో కలుసుకునేట్లు ప్లాన్ చేశాడని పోలీస్ అధికారి వివరించారు. బాధితురాలు గోవా నుంచి ఢిల్లీ వచ్చి హెూటల్ రూమ్ బుక్‌చేసుకుంది. హెూటల్‌లో ఘటనలు ఏ క్రమంలో జరిగాయన్నది తెలుసుకునేందుకు పోలీసులు సిసిటివి ఫుటేజ్ చెక్ చేశారు. ఏసిపి నేతృత్వంలో ఓ ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి దర్యాప్తు చేశారు.
పోలీసులు నిందితుడి నుంచి అతడి ఫోన్‌ను తీసుకున్నారు. అతడు సోషల్ మీడియా ద్వారా ఇంకా వేరే మహిళలకు కూడా ఎర వేశాడా అన్నది చెక్ చేస్తున్నారు.



## పునరుత్పత్తి కేంద్రాలపై ఇజ్రాయిల్ దాడులు 'జాతి హత్యలే'

జెనీవా : గాజాలో లైంగిక మరియు పునరుత్పత్తి ఆరోగ్య సంరక్షణ కేంద్రాలను ఇజ్రాయిల్ క్రమబద్ధంగా ధ్వంసం చేసిందని ఐక్యరాజ్యసమితి విచారణ కమిషన్ గురువారం పేర్కొంది. పునరుత్పత్తి కేంద్రాలపై ఇజ్రాయిల్ దాడులను 'జాతిహత్యలు'గా అభివర్ణించింది. పాలస్తీనా భూభాగంలోని ప్రధాన సంతానోత్పత్తి కేంద్రాన్ని ఇజ్రాయిల్ ఉద్దేశపూర్వకంగా దాడి చేసి నాశనం చేసిందని పేర్కొంది. దాడుల సమయంలో ముట్టడి చేసి, సురక్షితమైన గర్భాలు, ప్రసవాలు మరియు నవజాత శిశు సంరక్షణను నిర్ధారించే మందులు సహా సహాయన్ని అడ్డుకుందని తెలిపింది. పునరుత్పత్తి కేంద్రాలను క్రమబద్ధంగా ధ్వంసం చేయడం ద్వారా ఇజ్రాయిల్ అధికారులు పాలస్తీనియన్ల పునరుత్పత్తి సామర్థ్యాన్ని పాక్షికంగా నాశనం చేశారని కమిషన్ ఒక ప్రకటనలో పేర్కొంది. 2023, అక్టోబర్ 7న ఇజ్రాయిల్‌పై హమాస్ దాడులు, అనంతరం గాజాలో ఇజ్రాయిల్ దాడులు రెండు వర్గాల మారణహెూమ చర్యలుగా మారాయని కమిషన్ పేర్కొంది. నేరం అంటే జాతి లేదా భాష, మత సమూహాన్ని పూర్తిగా లేదా పాక్షికంగా ధ్వంసం చేసే ఉద్దేశంతో చేపట్టిన చర్యలు అని ఐరాస జెనోసైడ్ కన్వెన్షన్ నిర్వచించింది.

## దౌత్య పరిష్కారం అవసరం !

బీజింగ్ : ఇరాన్ అణు సమస్యకు దౌత్య పరిష్కారం అవసరమని చైనా పేర్కొంది. ఇరాన్ అణు కార్యక్రమంపై బీజింగ్‌లో శుక్రవారం జరగనున్న త్రైపాక్షిక చర్చలకు చైనా ఆతిథ్యమిస్తోంది. ఈ సమావేశంలో ఇరాన్, రష్యా దౌత్యవేత్తలు పాల్గననున్నారు. ఇరాన్ అణు సమస్యను మరింత పెచ్చరిల్లకుండా నివారించేందుకు ప్రస్తుత పరిస్థితుల్లో, అన్ని పక్షాలు ప్రశాంతతను, సంయమనాన్ని పాటించాలి. లేదా మరింత ఘర్షణల దిశగా జారిపోతామని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మావో నింగ్ పత్రికా సమావేశంలో వ్యాఖ్యానించారు. అణు అంశానికి సంబంధించి తలెత్తిన పరిణామాలపై సమావేశం దృష్టి సారిస్తుందని ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. చర్చలు సాధ్యమైనంత త్వరగా పునరుద్ధరించడానికి గానూ సమాచార మార్పిడిని, సమన్వయాన్ని మరింత బలోపేతం చేసేందుకు ఈ చర్చలు ఉద్దేశించబడ్డాయని చైనా పేర్కొంది. పరస్పర విశ్వాసాన్ని పెంచుకుంటూ, అపోహలను తొసిపుచ్చుతూ అన్ని పక్షాలు కలిసికట్టుగా, నిజాయితీగా కృషి చేయగలవని చైనా ఆశిస్తోందని మావో చెప్పారు. జనవరిలో ట్రంప్ అధికారం చేపట్టిన నాటి నుండి ఇరాన్‌తో కొత్త అణు ఒప్పందానికి కుదుర్చుకోవాలని భావిస్తున్నారు. లేదా ఆంక్షలను మళ్ళీ విధిస్తామని గరిష్టంగా ఒత్తిడి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. కాగా ఆంక్షలు అమల్లో వున్నంత వరకు ప్రత్యక్ష చర్చలకు తావే లేదని ఇరాన్ తేల్చి చెప్పింది. తమ దేశం ఎవరికీ తలవంచదని అధ్యక్షుడు మసూద్ పెజెషికాన్ స్పష్టం చేశారు.

## రూ.1300 కోట్ల స్కామ్‌లో సిసోడియా, జైన్

ఢిల్లీ ప్రభుత్వ పాఠశాలల్లో క్లాస్ రూమ్ ల నిర్మాణానికి సంబంధించిన1,300 కోట్ల రూపాయల కుంభకోణంలో ఆమ్ ఆద్మీపార్టీ నాయకులు మనీశ్ సిసోడియా, సత్యేంద్ర జైన్ లపై ఎఫ్ఐ ఆర్ నమోదుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అనుమతి ఇచ్చారు. 2022 లో ఢిల్లీ ప్రభుత్వ విజిలెన్స్ డైరెక్టరేట్ ఈ కుంభకోణం లో వచ్చిన ఆరోపణలపై దర్యాప్తు నకు సిఫార్సు చేసింది. అనంతరం ఢిల్లీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి నివేదిక సమర్పించింది.అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే మనీశ్ సిసోడియా, సత్యేంద్ర జైన్ మంత్రులుగా ఉన్నారు. ఆ సమయంలోనే ఈ కుంభకోణం జరిగింది.సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ 2020 ఫిబ్రవరి 17 తరగతి గదుల నిర్మాణంలో జరిగిన అవకతవకలపై నివేదిక సమర్పించింది. ఢిల్లీ ప్రభుత్వ పాఠశాలల్లో పబ్లిక్ వర్క్స్ శాఖ మొత్తం 2,400 తరగతి గదుల నిర్మాణం లో స్పష్టంగా అవకతవకలు జరిగినట్లు నివేదికలో స్పష్టం చేశారు. ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసిన తర్వాత సిసోడియా, జైన్ లను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచే అవకాశం ఉంది.


## ఎంపిలో రెండు వాహనాలను ఢీకొన్న ట్యాంకర్..

మధ్యప్రదేశ్‌లోని థార్ జిల్లాలో ఓ గ్యాస్ ట్యాంకర్ కారు, జీపును ఢీకొనడంతో ఏడుగురు వ్యక్తులు మరణించారని, ముగ్గురు గాయపడ్డారని పోలీసులు గురువారం తెలిపారు. ఈ దుర్ఘటన బుధవారం రాత్రి 11.00 గంటలకు జరిగింది. బద్నావర్‌ఉజ్జయిని హైవేలో బమన్సుత గ్రామం వద్ద రాంగ్‌సైడ్ వచ్చిన ట్యాంకర్ దానికి ఎదురుగా వస్తున్న కారు, జీపును ఢీకొందని థార్ పోలీస్ సూపరింటెండెంట్(ఎస్పీ) మనోజ్ కుమార్ సింగ్ తెలిపారు. ఈ ఘటనలో నలుగురు అక్కడికక్కడే చనిపోయారని, మరి ముగ్గురు హాస్పిటల్‌లో గాయాలతో చనిపోయారని, వారంతా ఎంపీలోని మందసర్ రత్నం, రాజస్థాన్‌కు చెందిన జోధ్‌పూర్ జిల్లాలకు చెందినవారని సమాచారం. చనిపోయిన వారిలో నలుగురు కారులో ప్రయాణించగా, ముగ్గురు జీపులో ప్రయాణించారని పోలీసు వర్గాలు తెలిపాయి. సమాచారం అందగానే పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు. దుర్ఘటన జరగగానే ట్రక్ డ్రయివర్ పరారయ్యాడు. చనిపోయినవారిలో గిర్ధారి మఖిజా(44), అనిల్ వ్యాస్ (43), విక్రం ధంగర్, చేతన్(23) మందసర్, రత్నం కు చెందినవారని, వారు కారులో ప్రయాణించారని, కాగా జీపులో ప్రయాణించిన బనా సింగ్, అనూప్ పున్యా(23), జితేందర్ పున్యా జోధ్‌పూర్‌కు చెందిన వారని పోలీసులు తెలిపారు.

## ఛత్తీస్‌గఢ్ లో 17 మంది మావోయిస్టుల లొంగుబాటు

ఛత్తీస్‌గఢ్ లోని బీజాపూర్ జిల్లాలో 17 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో9 మంది తలలపై రూ. 24 లక్షల రివార్డు ఉన్నట్టు పోలీసులు వెల్లడించారు. సీఆర్‌పిఎఫ్ పోలీస్‌ల ఎదుట లొంగిపోయిన వారిలో మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు దినేష్ మొడియం (36), అతడి భార్య జ్యోతి తాటి అలియాస్ కళా మొడియం (32) ఉన్నట్టు తెలిపారు. దినేష్ తలపై రూ. 8 లక్షలు, జ్యోతి పై రూ. 5 లక్షల వంతున రివార్డు ఉన్నట్టు బీజాపూర్ సీనియర్ ఎస్పీ జితేంద్ర కుమార్ యాదవ్ తెలిపారు. అలాగే ఏరియా కమిటీ సభ్యులు దుడ్ల కరంపై రూ. 5 లక్షలు, మరో ఆరుగురిపై రూ. లక్ష చొప్పున రివార్డు ఉందన్నారు. వీరందరూ గంగలూరు ఏరియా కమిటీలో వివిధ హెూదాల్లో చురుకుగా ఉన్నవారేనని చెప్పారు. వీరి లొంగుబాటు వెనుక డిస్ట్రిక్ట్ రిజర్వు గార్డు, బస్తర్ ఫైటర్స్, స్పెషల్ టాస్క్ ఫోర్స్ , సీఆర్‌పీఎఫ్, కోబ్రా దళాలు కీలకపాత్ర పోషించినట్టు ఎస్పీ వివరించారు. సైద్ధాంతిక లోపాలు, అమాయక గిరిజనుల పట్ల కొందరు సీనియర్లు దోపిడీకి పాల్పడటం, వంటి చర్యలతో కలత చెందడం, భద్రతా బలగాల ప్రభావం పెరిగిన నేపథ్యంలో వీరంతా లొంగిపోయినట్టు బీజాపూర్ సీనియర్ ఎస్పీ తెలిపారు. అలాగే గ్రామాల్లో అభివృద్ధి కోసం తాము చేపట్టిన నియా నెల్లనార్ (యువర్ గుడ్ విలేజ్ ) అనే పథకం పట్ల ఆకర్షితులయ్యారన్నారు. లొంగిపోయిన వారికి రూ.25 వేలు చొప్పున సహాయం అందించామని, ప్రధాన స్రవంతి లోకి చేర్చేందుకు ప్రభుత్వ విధానం ప్రకారం వారికి పునరావాసం కల్పించనున్నట్టు పేర్కొన్నారు. గత ఏడాది బస్తర్‌లో 792 మంది మావోయిస్టులు లొంగిపోగా, ఈ ఏడాదిలోఇప్పటివరకు బీజాపూర్ జిల్లాలో 65 మంది లొంగిపోయారు.

## బలూచిస్తాన్‌లో పర్యటించిన పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్



బలూచిస్తాన్‌లో జాఫర్ ఎక్స్‌ప్రెస్ రైలు హైజాక్ అయ్యాక పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ గురువారం బలూచిస్తాన్ ప్రాంతాన్ని సందర్శించారు. బలూచిస్తాన్‌లో శాంతిభద్రతల పరిస్థితిని సమీక్షించారు. హైజాక్ అయిన రైలులో నలుగురు సైనికులు, 21 మంది పౌరులు చంపేయబడ్డారు. పాక్ సైనిక బలగాలు బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ(బిఎల్‌ఏ)కి చెందిన 33 మంది మిలిటెంట్లను చంపేశాక షరీఫ్ ఈ పర్యటన చేశారు.
ఆయన వెంట ఉపప్రధాని ముహమ్మద్ ఇషాఖ్ దర్, సమాచార, ప్రసారాల శాఖ మంత్రి అత్తవుల్లా తరార్, ప్రణాళిక, అభివృద్ధి శాఖ మంత్రి అహసాన్ ఇఖ్బాల్, శాస్త్రసాంకేతిక శాఖ మంత్రి నవాబ్‌జాదా మీర్ ఖాలీద్ మగ్సీ తదితరులు ఉన్నారు. 440 మంది ప్రయాణికలతో క్వెట్టా నుంచి పెషావర్ వెళుతున్న రైలుపై బిఎల్‌ఏ మిలిటెంట్లు మెరుపుదాడి చేసి గుడలర్, పిరు కున్రీ సొరంగం వద్ద హైజాక్ చేశారు.
పాకిస్థాన్ ఎయిర్ ఫోర్స్, స్పెషల్ సర్వీసెస్ గ్రూప్, ఆర్మీ, ఫ్రాంటియర్ కోర్‌కు చెందిన యూనిట్లు రెస్క్యూ ఆపరేషన్ చేపట్టాయి. 'సెక్యూరిటీ బలగాలు తిరుగుబాటుదారులను ఏరివేసాయి' అని పాక్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ తెలిపారు.

## మద్యం దిగుమతులపై 200 శాతం పన్ను



వాషింగ్టన్ : షాంపైన్, వైన్ సహా అన్ని రకాల మద్యం దిగుమతులపై 200 శాతం పన్ను విధిస్తానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఫ్రాన్స్, ఇతర యూరోపియన్ యూనియన్ దేశాలను హెచ్చరించారు. అమెరికా విస్కీపై యూరోపియన్ యూనియన్ 50 శాతం సుంకాన్ని విధిస్తున్న నేపథ్యంలో ఆయన ఈ హెచ్చరికలు చేశారు.
'యూరోపియన్ యూనియన్ అధికారులు ప్రపంచంలోనే అత్యంత శతృవులుగా వ్యవహరిస్తూ అవమానకరంగా పన్నులు వేస్తున్నారు. అమెరికాను దెబ్బతీయడమే వారి ఏకైక లక్ష్యం. విస్కీపై యాభై శాతం సుంకాన్ని వసూలు చేస్తున్నారు. దీనిని తక్షణమే తొలగించకపోతే మేము కూడా ఫ్రాన్స్, ఇతర యూరోపియన్ యూనియన్ దేశాల నుండి వస్తున్న అన్ని రకాల వైన్స్, షాంపైన్లు, ఆల్కహాల్ ఉత్పత్తులపై త్వరలోనే 200 శాతం సుంకం వేస్తాం. ఇది అమెరికా వైన్–షాంపైన్ వ్యాపారానికి ఎంతో మంచిది' అని వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయన ట్రూత్ సోషల్‌లో ఓ పోస్ట్ పెట్టారు. కాగా అమెరికా నుండి దొంగిలించిన సంపదను తిరిగి స్వాధీనం చేసుకుంటామంటూ ట్రంప్ చేసిన ప్రకటనపై యూరప్, కెనడా తీవ్ర స్థాయిలో స్పందించాయి. ఒకవేళ అమెరికా 28 బిలియన్ డాలర్ల విలువ కలిగిన సుంకాలు విధిస్తే మేము కూడా అదే స్థాయిలో వసూలు చేస్తామని యూరోపియన్ కమిషన్ అధ్యక్షుడు వాన్ దర్ లేయాన్ స్పష్టం చేశారు. కేవలం స్టీల్, అల్యూమినియం ఉత్పత్తుల పైనే కాకుండా వస్త్రాలు, గృహెూపకరణాలు, వ్యవసాయ వస్తువులపై కూడా ఏప్రిల్ 1 నుండి పన్నులు ఉంటాయని అసోసియేట్ ప్రెస్ తెలిపింది.

## 96 జిల్లాల్లో జల కాలుష్యం



దేశంలోని ఏడు రాష్ట్రాలకు చెందిన 96 జిల్లాలు, 11,348 జనావాసాల్లో నీటి కాలుష్యం తీవ్రంగా ఉంటోందని, ఐరన్, నైట్రేట్,భార లోహాలు వంటి కాలుష్యకారకాల నివారణకు కనీసం స్వల్పకాల నివారణ చర్యలైనా చేపట్టడం లేదని పార్లమెంటరీ సంఘం ఆందోళన వ్యక్తం చేసింది. ఈమేరకు పార్లమెంట్‌కు మంగళవారం నివేదిక సమర్పించింది. ఈ దుర్బల ప్రాంతాల్లో సురక్షిత మంచినీటిని అందించేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని నీటివనరుల స్థాయి సంఘం అభ్యర్థించింది. ఈ నివేదికలో మరిన్ని వివరాలు వెలుగు లోకి వచ్చాయి. యురేనియం విషపూరిత అవశేషాలు పంజాబ్‌కు తీరని సమస్యగా పట్టి పీడిస్తోందని, ఆ రాష్ట్రం లోని 9 జిల్లాల్లో 32 నివాస ప్రాంతాలు ఈ సమస్యతో సతమతమవుతున్నాయని వీటిలో 22 ప్రాంతాల్లో తాత్కాలిక నివారణ చర్యలు తీసుకున్నా, మిగతా 10 ప్రాంతాల్లో ఎలాంటి నివారణ చర్యలు చేపట్టలేదని నివేదిక వివరించింది. ఏడు రాష్ట్రాల 96 జిల్లాల్లో 11,348 నివాసాల్లో ఐరన్, నైట్రేట్, భారలోహాలు తదితర కాలుష్యాలతో నీళ్లు ఉంటున్నా కనీసం స్వల్పకాలిక నివారణ చర్యలైనా తీసుకోలేదని నివేదిక పేర్కొంది.



## ఉత్తరభారతంలో ఒక మహిళ 10 మందిని పెళ్లాడే సంప్రదాయం

ఉత్తర భారతంలో ఒక మహిళ పది మందిని వివాహం చేసుకునే సంప్రదాయం ఉందని తమిళనాడు మంత్రి దురై మురుగన్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఒక పక్క హిందీని బలవంతంగా రుద్దడంపై డిఎంకె ప్రభుత్వానికి, కేంద్రానికి మధ్య మాటల యుద్ధం సాగుతున్న వేళ.. మురుగన్ ఈ వ్యాఖ్యలు చేశారు. తమిళులను ఎవరైనా కించపరిస్తే.. వారి నాలుకలు తెగ కోస్తామని మురుగన్ అన్నారు. నోటి దురుసుకు పేరు పొందిన దురై మురుగన్ ఒక బహిరంగ సభలో ప్రసంగించారు. దక్షిణాదిన ఆచారాల మాదిరిగా కాకుండా ఉత్తర భారతంలో బహు బార్యత్వం, బహు భతృత్వం ఆమోదిస్తారని పేర్కొన్నారు.మహా భారతంలో ద్రౌపతి ఐదుగురిని పెండ్లాడిన విషయాన్నీ ప్రస్తావించారు.మంత్రి దురై మురుగన్ వ్యాఖ్యలను బీజేపీ ఖండించింది. మంత్రి వ్యాఖ్యలకు ఎంకె స్టాలిన్ ఉత్తరాది ప్రజలకు, ముఖ్యంగా మహిళాలోకానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసింది. ఇలాంటి వ్యాఖ్యలు ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని బిజెపికి చెందిన అమర్ ప్రసాద్ రెడ్డి అన్నారు. ఈ విద్వేషపూరితమైన వ్యాఖ్యల పట్ల స్టాలిన్ మౌనం ఆ పార్టీ ఉత్తర భారతం పట్ల ఆయన వైఖరికి నిదర్శనమని ఆయన అన్నారు.

# చక్కని ఆరోగ్యం



## ఖాళీ కడుపుతో

## గోరువెచ్చని బెల్లం నీరు తాగితే..!

ఉదయాన్నే బెల్లం నీరు తాగడం వల్ల శరీరానికి ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. బెల్లంలో అనేక రకాల పోషకాలు ఉంటాయి. చక్కెరతో పోల్చితే బెల్లంతోనే లాభాలు ఎక్కువగా ఉన్నాయి. పరగడుపున బెల్లం నీరు తాగడం వల్ల మీ రోజును హెల్తీగా ప్రారంభించవచ్చు అంటున్నారు. బెల్లం నీరు జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది. ఇందులోని అధిక ఫైబర్ కంటెంట్ మలబద్ధకం, ఉబ్బరం నుంచి ఉపశమనం కలిగిస్తుంది. ఉదయం పూట గోరువెచ్చని బెల్లం నీరు తాగితే జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఎసిడిటీ, గ్యాస్ సమస్యలతో ఇబ్బందిపడేవారికి ఇది మంచి ఉపశమనం కలిగిస్తుంది. బెల్లం నీరు జీర్ణక్రియను మెరుగుపరిచే ప్రాకృతి టానిక్. మలబద్ధక సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. బెల్లంలో ఉండే నేచురల్ షుగర్ శరీరానికి తక్కువ క్యాలరీలతో ఎనర్జీ అందిస్తుంది.

మెటబాలిజం వేగంగా పనిచేసి కొవ్వును కరిగిస్తుంది. బెల్లంలోని పొటాషియం టాక్సిన్స్, అదనపు ఫ్లూయిడ్స్ ను బయటకు పంపి, శరీరాన్ని శుభ్రపరుస్తుంది. బెల్లంలోని ఐరన్ హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచుతుంది. అలసటను తగ్గిస్తుంది.

ఉదయాన్నే బెల్లం నీరు తాగితే శరీర శక్తి పెరుగుతుంది. ?రక్తపోటు?లో బీపీ లేదా హై బీపీ తో బాధపడేవారు రోజూ ఉదయాన్నే బెల్లం నీరు తాగడం మంచిది. ఇది రక్తనాళాల్లోని చెడు కొలెస్ట్రాల్‌ను కరిగించి రక్తపోటును నియంత్రణంలో ఉంచుతుంది. బెల్లంలోని వెచ్చని లక్షణాలు గొంతుకు ఉపశమనం కల్పిస్తాయి. దగ్గు, కంజెషన్,ఉబ్బసం, బ్రోన్కైటిస్ నుంచి ఉపశమనం కలుగుతుంది. బెల్లం నీరు జీవక్రియను క్రమబద్ధీకరిస్తుంది. ఆకలిని తగ్గించి బరువు నిర్వహణలో తోడ్పడుతుంది. లివర్ నుండి హానికరమైన టాక్సిన్స్‌ను బయటకు పంపుతుంది. రక్తపోటు?లో బీపీ లేదా హై బీపీ తో బాధపడేవారు రోజూ ఉదయాన్నే బెల్లం నీరు తాగడం మంచిది. ఇది రక్తనాళాల్లోని చెడు కొలెస్ట్రాల్‌ను కరిగించి రక్తపోటును నియంత్రణంలో ఉంచుతుంది. బెల్లంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని కాంతివంతంగా మారుస్తాయి. పింపుల్స్, మురికిని తొలగించడంలో సహాయపడుతుంది. బెల్లంలోని ఐరన్ కంటెంట్ రుతు తిమ్మిరి, ఉబ్బరం, మూడ్ స్వింగ్‌లను తగ్గిస్తుంది. ఒక గ్లాస్ గోరువెచ్చని నీటిని తీసుకోవాలి. ఒక చిన్న ముక్క బెల్లాన్ని వేసి పూర్తిగా కరిగే వరకు కలపాలి. దీన్ని రోజూ ఉదయం ఖాళీ కడుపుతో తాగితే మెరుగైన ఫలితాలు పొందవచ్చు. ఉదయాన్నే ఖాళీ కడుపుతో తాగితే మంచి ఫలితాలు ఇస్తుంది. భోజనం తర్వాత తాగితే జీర్ణక్రియ మెరుగుపడుతుంది.

## ప్రతి ఒక్కరికీ ఎంతో ఉపయోగపడే

## సులభమైన వంటింటి చిట్కాలు..!



వంటగదిని శుభ్రంగా ఉంచడం, వంట పనులను సులభతరం చేసుకోవడం ప్రతి ఇంట్లో అవసరమే. చిన్నచిన్న చిట్కాలు పాటించడం ద్వారా వంట పనిని వేగంగా, సులభంగా చేసుకోవచ్చు. గుడ్లు ఉడకబెట్టడం, గ్యాస్ బర్నర్ శుభ్రం చేయడం, నెయిల్ పాలిష్ తొలగించడం వంటి చిట్కాలు మీకు ఉపయోగపడతాయి. ఈ సింపుల్ టిప్స్ మీ వంటను సమర్థవంతంగా నిర్వహించేందుకు సహాయపడతాయి. వంటగది నిర్వహణ ఎక్కువ శ్రమ కలిగించే పని అనిపించవచ్చు. కానీ కొన్ని చిట్కాలు పాటించడం ద్వారా ఈ పనిని చాలా సులభం చేసుకోవచ్చు. మీ గ్యాస్ స్టవ్ నుంచి వంట సామానులు వరకు అన్ని శుభ్రం చేయడంలో సహాయపడే ఈ చిట్కాలను సులభంగా అనుసరించవచ్చు. నెయిల్ పాలిష్: ఎప్పుడైనా నెయిల్ పాలిష్ నేలపై పడిపోతే దాన్ని శుభ్రం చేయడం కష్టం అనిపిస్తుంది. కానీ దాన్ని సులభంగా శుభ్రం చేయడం కొరకు నెయిల్ పాలిష్ ఆరిన తర్వాత తుడవడానికి ప్రయత్నించండి. అది పూర్తిగా పోకపోతే దాని మీద కొంచెం పెర్ఫ్యూమ్ చల్లి తుడవడం వల్ల అది సులభంగా తొలగిపోతుంది. ఇది చాలా సులభమైన చిట్కా. గ్యాస్ బర్నర్స్: గ్యాస్ బర్నర్లు శుభ్రం చేయడం చాలా మందికి కష్టంగా అనిపిస్తుంది.

అయితే ఒక ప్లాస్టిక్ డబ్బాలో కొద్దిగా వెనిగర్, బేకింగ్ సోడా వేసి అందులో బర్నర్లను ఉంచండి. ఆ మిశ్రమం నురుగు వచ్చాక, కొద్దిగా వాషింగ్ లిక్విడ్, నిమ్మ, ఉప్పు వేసి బర్నర్లను సుమారు అరగంట పాటు నానబెట్టండి. ఈ ప్రక్రియ ద్వారా బర్నర్ల మీద ఉన్న మురికి సులభంగా పోతుంది. అవసరమైతే మురికి ఉన్న ప్రదేశాలను తేలికగా రుద్దడం ద్వారా అవి మరింత శుభ్రంగా మారతాయి. అల్లం, వెల్లుల్లి: సాధారణంగా వంటకాల్లో అల్లం, వెల్లుల్లిని దంచి లేదా తురిమి ఉపయోగిస్తారు. అయితే కాయ తురుముతో తరిగితే వంటకు మరింత రుచి కలుగుతుంది. ఇది అమలుచేయదగిన చిట్కాగా, వంటకాలకు అదనపు రుచిని అందించడంలో సహాయపడుతుంది. ఎగ్స్: గుడ్డు పొట్టును సులభంగా తీసేయడం కోసం గుడ్లను ఉడకబెట్టే ముందు వాటర్ లో కొద్దిగా ఆయిల్ వేయండి. ఇలా చేయడం వల్ల గుడ్ల పొట్టును తీసేయడం చాలా ఈజీ అవుతుంది. వంట సమయాన్ని కూడా ఇది తగ్గిస్తుంది. ఎగ్స్ ను కట్ చేయడం: ఎగ్ ను కత్తితో కట్ చేయడం కంటే.. దారంతో కట్ చేయడం ఉత్తమం. దారంతో ఎగ్ ని కట్ చేయడం చాలా ఈజీగా ఉంటుంది. ఒకసారి మీరు ప్రయత్నించి చూడండి. నిమ్మరసం: నిమ్మరసం సరిగా తీసేందుకు స్లాట్డ్ చెంచా ఉపయోగించండి. ఈ పద్ధతి ద్వారా నిమ్మ గింజలు చెంచాలోనే ఉండిపోతాయి. తగినంత రసం మాత్రమే బయటకు వస్తుంది.

ఇలా చేయడం ద్వారా మీరు వంటకాలకు అవసరమైన నిమ్మరసాన్ని సులభంగా పొందవచ్చు. ఇలాంటి కొన్ని సులభమైన వంటగది చిట్కాలు.. వంట పనులను, వంట సామానుల శుభ్రతను సులభతరం చేస్తాయి.

## ఈ పండు జీర్ణశక్తికి సూపర్ హీరో



మనం తీసుకునే ఆహారం మన ఆరోగ్యాన్ని నిర్ణయిస్తుంది. అందుకే సరైన ఆహారాలు తినమని వైద్యులు చెబుతుంటారు.. అప్పుడే ఎలాంటి రోగాలు దరిచేరకుండా ఆరోగ్యంగా ఉంటారు. మంచి ఆరోగ్యం కోసం పండ్లు తప్పనిసరిగా తినమని చెబుతుంటారు.. మనం రోజూ తినే ఆహారంలో విటమిన్లు, ప్రోటీన్లు సమృద్ధిగా అందాలంటే.. సమతుల్య ఆహారం తప్పనిసరి.. అందులో భాగంగా పండ్లను కూడా క్రమం తప్పకుండా తీసుకోవాలి. అందులో ఒకటి సపోటా పండు. ఈ పండు తింటే మనకు సహజసిద్ధంగా ఎనర్జీ అందిస్తుంది. సపోటా పండు మామిడి పండుతో సమానంగా తియ్యగా ఉంటుంది. రోజు రెండు సపోటా పండ్లు తీసుకోవడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు అనేకం అందుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇది మన శరీరానికి తక్షణ శక్తి అందిస్తుంది. అంతేకాదు మన ఇమ్యూనిటీ వ్యవస్థను బలపరుస్తుంది. సపోటాలో విటమిన్లు బి, సి, ఇ, కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం, మాంగనీస్, ఫైబర్, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు వంటి పోషకాలు కూడా పుష్కలంగా దొరుకుతాయి. ఇది మీ రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. దగ్గు, జలుబు వంటి చిన్న వ్యాధులకు వ్యతిరేకంగా పోరాడే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. సపోటా పండ్లను రెగ్యూలర్‌గా తీసుకోవటం వల్ల చర్మ ఆరోగ్యం కూడా బాగుంటుంది. అంతే కాదు జుట్టు ఆరోగ్యానికి కూడా తోడ్పడుతుంది సపోటా. ఈ పండులో విటమిన్ ఇ, ఎ, సి పుష్కలంగా ఉండటం వల్ల చర్మం సహజంగా మెరుస్తుంది. దృష్టి సమస్యలతో బాధపడేవారికి సపోటా మంచిగా పనిచేస్తుంది. విటమిన్ ఎతో నిండి ఉంటుంది. ఆరోగ్యకరమైన పేగు కదలికలకు సపోటా ఎంతో మేలు చేస్తుంది. ఈ పండు కేవలం రుచికరమైనది కాదు.. ఇది బరువు తగ్గడంలో కూడా సహాయపడుతుంది. ఇందులోని అధిక ఫైబర్ కంటెంట్ శరీరంలో పేరుకుపోయిన సూక్ష్మపోషకాలను కరిగించడంలో సహాయపడుతుంది. ఇందులో ఉండే విటమిన్లు శరీరం సరిగ్గా పని చేసేందుకు సహాయపడతాయి. సపోటా పండు కొలెస్ట్రాల్ లేనిది. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. మీ గుండెకు మంచి ఆరోగ్యాన్ని ఇస్తుంది. ఇందులో విటమిన్ బి, ఇ పుష్కలంగా ఉంటుంది. ఫైబర్, విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లతో సపోటా జీర్ణశక్తికి సూపర్ హీరోలాంటిది.

## పచ్చి కొత్తిమీరతో షుగర్ కంట్రోల్..!

జీవనశైలిలో మార్పులు, చెడు ఆహారపు అలవాట్ల కారణంగా ప్రస్తుత రోజుల్లో డయాబెటిస్ చాలా మందిని ప్రభావితం చేస్తోంది. ఈ వ్యాధి బారిన పడటానికి గల కారణాల గురించి మాట్లాడుకుంటే, పెరుగుతున్న ఊబకాయం, మద్యం, సిగరెట్లు, ఫాస్ట్ ఫుడ్ వినియోగం ప్రజలను షుగర్ బాధితులుగా మార్చేస్తున్నాయి. అయితే, డయాబెటిస్ ఉన్న రోగులు తమ చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుకోవాలి. చక్కెరను నియంత్రించడంలో మందులు ఎంత ప్రభావవంతంగా ఉన్నాయో, ఇంటి నివారణలు కూడా అంతే ప్రభావవంతంగా ఉంటాయి. చక్కెరను నియంత్రించడానికి కొత్తిమీర ఎంతగానో ఉపయోగపడుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.. డయాబెటిక్ బాధితులకు కొత్తిమీర, ధనియాలు అద్భుతంగా పనిచేస్తాయి. కొత్తిమీర, ధనియాలు కొలెస్ట్రాల్‌ను నియంత్రించగలవని, ఆకలిని ప్రేరేపిస్తాయని, అలాగే జీర్ణక్రియను మెరుగుపరుస్తాయని అనేక అధ్యయనాలు చూపించాయి.



కొత్తిమీర అనేది వంటలో ఉపయోగించే ఒక మసాలా. ఇది మన ఆహార రుచిని పెంచడమే కాకుండా మన ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. ధనియాలు యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ బాక్టీరియల్ లక్షణాలతో నిండి ఉంటాయి. డయాబెటిక్ రోగులకు కొత్తిమీర ఒక అద్భుతమైన ఎంపిక. ఇది ఇన్సులిన్ స్రావాన్ని ప్రేరేపించడం ద్వారా సహజంగా మధుమేహాన్ని నిర్వహించడానికి సహాయపడుతుంది. ఇన్సులిన్ అనేది క్లోమం ద్వారా తయారు చేయబడిన హార్మోన్. ఇది మీ శరీరం చక్కెరను ఉపయోగించుకోవడానికి అనుమతిస్తుంది. ఇన్సులిన్ లోపం ఏర్పడినప్పుడు, ఎంత చక్కెర జీవక్రియ చేయబడాలో శరీరం చెప్పలేకపోవచ్చు, దీని వలన రక్తంలో చక్కెర పెరుగుతుంది. కొత్తిమీరలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. ఇది కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది. అంతే కాకుండా చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇది మొటిమలు, మచ్చలు, ముడతలను తగ్గించడంలో సహాయపడుతుంది. కొత్తిమీర రసం ఇన్ఫెక్షన్లను తగ్గిస్తుంది. జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. గ్యాస్, గుండెల్లో మంట, అజీర్ణం వంటి సమస్యలను తగ్గిస్తుంది. కొత్తిమీరలో విటమిన్లు ఎ, సి, కె లు లభిస్తాయి. ఇది జీర్ణవ్యవస్థను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. కొత్తిమీర చట్నీ తినడం వల్ల గ్యాస్, మలబద్ధకం, అజీర్ణం నుండి ఉపశమనం లభిస్తుంది. కొత్తిమీరలో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి శరీరాన్ని వ్యాధుల నుండి రక్షిస్తాయి. కొత్తిమీర శరీరంలో ఇన్సులిన్ వాడకాన్ని పెంచుతుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతుంది. ఇది గుండెకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. అలాగే రక్తపోటును నియంత్రిస్తుంది. ఆకుపచ్చ కొత్తిమీరలో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి శరీరాన్ని నిర్విషీకరణ చేయడంలో, శరీరంలో పేరుకుపోయిన మురికిని తొలగించడంలో సహాయపడతాయి. డయాబెటిక్ రోగులకు ఉదయం ఖాళీ కడుపుతో కొత్తిమీర ఆకులు తినడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలోకి వస్తాయి. డయాబెటిస్ ఉన్నవారు దీన్ని రోజూ తీసుకుంటే చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుకోవచ్చు. కొత్తిమీర ఆకులతో తయారుచేసిన నీటిని ఖాళీ కడుపుతో తాగడం వల్ల రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. కొత్తిమీర రసం తీసుకోవడం వల్ల శరీరంలో పేరుకుపోయిన విష పదార్థాలు తొలగిపోతాయి. కొత్తిమీరలోని విటమిన్ కె రక్తం గడ్డకట్టడానికి, ఎముకల మరమ్మతుకు సహాయపడుతుంది. కొత్తిమీర జ్యూస్ క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది.

## వాల్‌నట్స్ తింటే ఆరోగ్యానికి ఎంత మేలో..?

వాల్‌నట్స్ అత్యంత పోషకవంతమైనవి. ఇవి ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు, విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ వంటి పోషకాలు అందిస్తాయి. ప్రతిరోజూ వాల్‌నట్స్ తినడం వల్ల గుండె ఆరోగ్యం, మెదడు శక్తి, బరువు నియంత్రణ, జీర్ణక్రియ మెరుగుపాటు, చర్మం, జుట్టు ఆరోగ్యం వంటి అనేక ప్రయోజనాలు పొందవచ్చు. వాల్‌నట్స్ అనేవి శరీరానికి పోషకాలు అందించే అత్యంత ఆరోగ్యకరమైన గింజలు. వీటిలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు, విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ప్రతిరోజూ వాల్‌నట్స్ తినడం వల్ల శరీరానికి అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. వాల్‌నట్స్‌లో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్ మన శరీరానికి అవసరమైన శక్తిని అందిస్తాయి. ఇవి తిన్నప్పుడు పొట్ట నిండినట్లుగా అనిపిస్తుంది. ఆకలి కాకుండా కంట్రోల్ చేస్తాయి. దీని వల్ల ఎక్కువ తినకుండా ఉండడం సాధ్యమవుతుంది. ఫైబర్ ఎక్కువగా ఉండటంతో ఇది జీర్ణక్రియను కూడా మెరుగుపరుస్తుంది. ఇలా వాల్‌నట్స్ తినడం వల్ల బరువు తగ్గేందుకు సహాయపడుతుంది. వాల్‌నట్స్ తక్కువ గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటాయి. దీని వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు బాగా నియంత్రించబడతాయి. మధుమేహంతో బాధపడుతున్నవారికి ఇది మంచిది. ఎందుకంటే ఇది రక్తంలో చక్కెర స్థిరంగా ఉంచడంలో సహాయపడుతుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులకు వాల్‌నట్స్ ఒక మంచి చిరుతిండిగా ఉంటుంది. వాల్‌నట్స్‌లోని మంచి కొవ్వులు గుండె ఆరోగ్యానికి చాలా మంచివి. వాల్‌నట్స్ తినడం ద్వారా చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. ఇది గుండె పనితీరును మెరుగుపరచి గుండె జబ్బుల ప్రమాదాన్ని



తగ్గిస్తుంది. వాల్‌నట్స్‌లో ఉండే ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ముఖ్యమైన పాత్ర వహిస్తాయి. వాల్‌నట్స్ తినడం వల్ల పేగుల్లో ఆరోగ్యకరమైన బ్యాక్టీరియా పెరుగుతుంది. ఇది గట్ మైక్రోబయోమ్‌ని మెరుగుపరుస్తుంది. శరీరంలో జీర్ణక్రియ బాగా జరిగేందుకు ఇది సహాయపడుతుంది. దీనివల్ల రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది. మంచి పేగు ఆరోగ్యం శరీరంలో పలు రకాల వ్యాధులను నివారించడంలో సహాయపడుతుంది.

వాల్‌నట్స్‌లో భాస్వరం, మెగ్నీషియం పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎముకలకు అవసరమైన పోషకాలు అందిస్తాయి. వాల్‌నట్స్ తినడం వల్ల ఎముకలు బలంగా మారుతాయి. దీని వల్ల ఆస్టియోపోరోసిస్ వంటి ఎముక సంబంధిత సమస్యల రాక తగ్గించుకోవచ్చు. వాల్‌నట్స్‌లో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి. వాల్‌నట్స్ తినడం వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుంది. దీని వల్ల అల్జీమర్స్ వంటి మెదడు సమస్యల రాక తగ్గవచ్చు. వాల్‌నట్స్‌లో విటమిన్ ఇ, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో, వృద్ధాప్య లక్షణాలను ఆలస్యంగా రాకుండా చేయడంలో సహాయపడతాయి. అలాగే జుట్టు కుదుళ్లకు పోషణ అందించి జుట్టు బలంగా, మెరిసేలా మారుస్తాయి. వాల్‌నట్స్ తినడం వల్ల ఇలా శరీరానికి అనేక రకాల ప్రయోజనాలు ఉన్నాయి.

# సినిమా



శ్రియా శరణ్ తన తాజా ఇన్‌స్టాగ్రామ్ స్నాప్‌షాట్‌లలో అందాలను ఆరబోసింది

## అల్లు అర్జున్ - అట్లీ.. సినిమా ఎలా ఉండబోతోందంటే?

ఇటీవల కాలంలో పాన్ ఇండియా సినిమాల స్థాయి పూర్తిగా మారిపోయింది. ఇక మామూలు మాస్ కమర్షియల్ సినిమాలతో ప్రేక్షకులను ఆకట్టుకోవడం కష్టమవుతోంది. భారీ బడ్జెట్, విభిన్న కథ, ఊహించని మేకింగ్ స్టైల్ తప్పకుండ ఉండాలి. ముఖ్యంగా దర్శకులు ఇప్పుడు కథకు తగ్గట్లుగా కొత్త ప్రపంచాన్ని సృష్టించేందుకు ఎక్కువ సమయం కేటాయిస్తున్నారు. అదే రూట్లో మరో కాంబినేషన్ కూడా రెడీ అవుతోంది. రాజమౌళి 'బాహుబలి' కోసం మహిష్మతిని సృష్టించాడని, ప్రశాంత్ నీల్ 'కేజీఎఫ్' లో గోల్డ్ ఫీల్డ్ మాఫియాను చూపించాడని, అదే ట్రెండ్ సలార్, దేవర సినిమాల వరకూ కొనసాగింది. ఇప్పుడు ఇదే తరహాలో అల్లు అర్జున్ - అట్లీ సినిమా కూడా రూపొందబోతోందనే టాక్ ఫిల్మ్ నగర్‌లో వినిపిస్తోంది. ఈ భారీ ప్రాజెక్ట్‌ను జూన్ లో లాంచ్ చేసి, 2026 ఆగస్ట్ లో రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. అంటే, ఈ సినిమా షూటింగ్ కోసం ఏడాది సమయం వెచ్చించబోతున్నారు. చూస్తుంటే అట్లీ ఇప్పటి వరకు చేసిన సినిమాలకు పూర్తిగా భిన్నంగా ఉండేలా, విభిన్నమైన స్క్రిప్ట్ సిద్ధం చేసుకుంటున్నట్లు స్పష్టమవుతోంది. పక్కా కమర్షియల్ మేకర్‌గా పేరు తెచ్చుకున్న అట్లీ, ఈసారి తన మార్క్ స్టైల్‌ను 'కేజీఎఫ్' లేదా 'దేవర' తరహాలో మాస్ లెవెల్‌కు తీసుకెళ్లబోతున్నట్లు తెలుస్తోంది. 'జవాన్'తో బాలీవుడ్‌ను శాసించిన అట్లీ, ఇప్పుడు టాలీవుడ్‌లో మునుపెన్నడూ లేని స్కేల్‌లో సినిమా చేయాలని పట్టుదలగా ఉన్నట్లు సమాచారం. ఈ సినిమా గురించి బయటకు వస్తున్న అప్‌డేట్ ప్రకారం, ఒక కొత్త ప్రపంచాన్ని సెటప్ చేసేలా కథను డిజైన్ చేసినట్లు సమాచారం. కథలో కొత్త వాతావరణాన్ని రూపొందించేందుకు గ్రాండ్ సెట్స్, హైటెక్ విజువల్స్, యాక్షన్ బ్యాక్‌డ్రాప్‌లో అట్లీ సినిమాను ప్లాన్ చేస్తున్నట్లు టాక్. బన్నీ కోసం హై ఇంటెన్సిటీ క్యారెక్టర్ డిజైన్ చేయడం మాత్రమే కాకుండా, స్టైల్, లుక్ పరంగా కూడా కొత్తగా కనిపించేలా ఫుల్ మేకోవర్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. పాన్ ఇండియా సినిమా కావడం వల్ల, ఇందులో తమిళ, హిందీ పరిశ్రమల నుండి సీనియర్ నటులను తీసుకోవడానికి కూడా స్క్రిప్ట్ రీ డిజైన్ జరుగుతోందని సమాచారం. ఇప్పుడు బన్నీ - అట్లీ కాంబినేషన్ కూడా అదే తరహాలో ప్రేక్షకులను ఊహించని దిశగా తీసుకెళ్లేలా ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఫ్యూచరిస్టిక్ యాక్షన్ డ్రామా, ఒక రివోల్యూషనరీ కథ, పీరియాడిక్ యాక్షన్ డ్రామా అనే మూడు ప్రధాన కథాంశాలతో ఈ సినిమా ఉండొచ్చని ఇండస్ట్రీ వర్గాల్లో ప్రచారం నడుస్తోంది. ఈ సినిమా కోసం బడ్జెట్ పరంగా కూడా భారీ స్థాయిలో ఖర్చు చేయబోతున్నట్లు టాక్. బన్నీ క్రేజ్, అట్లీ ట్రాక్ రికార్డ్‌ను బట్టి ఈ సినిమా 400-500 కోట్ల బడ్జెట్‌తో రూపొందించే అవకాశం ఉందని సమాచారం. ఇప్పటికే 'పుష్ప 2'తో బన్నీ మార్కెట్ 1800 కోట్లకు పైగా వసూళ్లు సాధించే స్థాయికి వెళ్లింది.





దీంతో, ఈ సినిమా తర్వాత ఇంకో మెట్టు పైకి వెళ్లేలా బన్నీ ప్లాన్ చేస్తున్నాడు. ఈ లెవెల్‌లో సినిమాకు హైప్ క్రియేట్ చేయాలంటే, కేవలం స్టోరీ, యాక్షన్ మాత్రమే కాకుండా, అట్లీ ప్రత్యేకమైన మాస్ కమర్షియల్ ట్రీట్మెంట్ కూడా ఉండాలి. మరి అట్లీ ప్లానింగ్ ఏ లెవెల్లో ఉంటుందో చూడాలి.



దేవియాని శర్మ యొక్క తాజా లుక్ సింప్లిసిటీ శక్తివంతమైనదని రుజువు చేస్తుంది

## రాజా సాబ్ ఆడియన్స్‌కు రేర్ ఎక్స్ పీరియన్స్?



రెబల్ స్టార్ ప్రభాస్ మారుతి కాంబినేషన్ లో వస్తున్న సినిమా రాజా సాబ్. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తున్న ఈ సినిమాలో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్ హీరోయిన్ గా నటిస్తున్నారు. ఈ సినిమాకు థమన్ మ్యూజిక్ అందిస్తున్నారు. థ్రిల్లర్ జోనర్ లో వస్తున్న ఈ సినిమా విషయంలో మేకర్స్ ప్లానింగ్ అంతా ఒక రేంజ్ లో ఉంది. ఐతే స్టార్ సినిమాల్లో థ్రిల్లర్ జోనర్ సినిమాలు చాలా అరుదు. అందులోనూ ప్రభాస్ లాంటి స్టార్ తో ఇలాంటి అటెంప్ట్ నెవర్ బిఫోర్ అని చెప్పొచ్చు. ఇప్పటివరకు రాజా సాబ్ సినిమా నుంచి కేవలం ప్రభాస్ ఎంట్రీ తో పాటు మోషన్ పోస్టర్ మాత్రమే వచ్చాయి. సినిమా నుంచి టీజర్ కోసం ఫ్యాన్స్ ఎంతగానో ఎదురుచూస్తున్నారు. ఐతే రాజా సాబ్ సినిమా నుంచి లేటెస్ట్ గా వస్తున్న టాక్ ఏంటంటే ఇది ఆడియన్స్ కు ఒక రేర్ ఎక్స్ పీరియన్స్ అందిస్తుందని అంటున్నారు. రెగ్యులర్ థ్రిల్లర్ కథలు, సినిమాలకు భిన్నంగా ఈ సినిమా నెక్స్ట్ లెవెల్ లో ఉండబోతుందని తెలుస్తుంది. థ్రిల్లర్ సినిమా అనగానే భయ పెట్టడం నవ్వించడం ఉంటాయి ఐతే ఈ సినిమాలో ఆ రెండిటితో పాటు ఆడియన్స్ కు ఒక కొత్త ఎక్స్ పీరియన్స్ కూడా ఫీల్ అయ్యే ఛాన్స్ ఉంటుందట. పాన్ ఇండియాలో భారీ క్రేజ్ ఉన్న ప్రభాస్ ఇలాంటి కథను ఎంపిక చేసుకోవడమే పెద్ద సాహసం అనిపించేలా ఈ సినిమా ఉంటుందని తెలుస్తుంది. సినిమాను అసలైతే ఈ సమ్మర్ కి తీసుకు రావాలని అనుకున్నారు కానీ కుదరలేదు. ప్రభాస్ రాజా సాబ్ రిలీజ్ కన్ ఫ్యూజన్ కొనసాగుతూనే ఉంది. సినిమాలో చాలా సర్ ప్రైజ్ లు ఉన్నాయని మేకర్స్ ఊరిస్తున్నారు తప్ప సినిమా నుంచి ఎలాంటి ప్రమోషనల్ కంటెంట్ రిలీజ్ చేయట్లేదు. ఈ విషయంలో ఫ్యాన్స్ డిజప్పాయింటెడ్ గా ఉన్నారు. రాజా సాబ్ సెప్టెంబర్ రిలీజ్ అని కొందరు అంటుంటే దసరా బరిలో దిగుతుందని కొందరు చెబుతున్నారు. మరి ఈ సినిమా ఏ రేంజ్ లో ఆడియన్స్ ని అలరిస్తుందో చూడాలి. రాజా సాబ్ తో పాటుగా ప్రభాస్ హను రాఘవపూడి డైరెక్షన్ లో ఫౌజీ (వర్కింగ్ టైటిల్) ని కూడా షూటింగ్ చేస్తున్నాడు. రాజా సాబ్ ఈ ఇయర్ రిలీజ్ అవుతుందని తెలుస్తుండగా ఫౌజీని నెక్స్ట్ ఇయర్ రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు.

# భారీ స్థాయిలో అమరావతి ఓఆర్ఆర్

-మొదటిపేజీ తరువాయి

ఏపీ ప్రభుత్వం మార్పులు చేర్పులతో ఆమోదం తెలపనుంది. పల్నాడు, గుంటూరుతో పాటు ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో భూ సేకరణకు జేసీలను అధికారులుగా నియమించారు.

ఐదు జిల్లాల్లోని 23 మండలాల్లో, 121 గ్రామాల మీదుగా ఈ ఓఆర్ఆర్ నిర్మాణం జరగనుంది. అమరావతి ఓఆర్ఆర్ ఏ జిల్లాల్లో ఏ గ్రామాల నుంచి వెళ్తుందని స్థానిక ప్రజల్లో ఉత్కంఠ నెలకొంది. ఆ జిల్లాలు, మండలాలు, గ్రామాల వివరాలిలా ఉన్నాయి..

గుంటూరు జిల్లాలో అమరావతి ఓఆర్ఆర్ వెళ్లే ప్రాంతాలు...



- మంగళగిరి మండలంలో కాజ, చినకాకాని
- గుంటూరు తూర్పు మండలంలో గుంటూరు, బుడంపాడు, ఏటుకూరు,
- గుంటూరు పశ్చిమ మండలంలో పొత్తూరు, అంకిరెడ్డిపాలెం
- మేడికొండూరు మండలంలో సిరిపురం, వరగాని, వెలవర్తిపాడు, మేడికొండూరు, డోకిపర్రు, విశదల, పేరేచర్ల, మందపాడు, మంగళగిరిపాడు,
- తాడికొండ మండలంలో పాములపాడు, రావెల
- దుగ్గిరాల మండలంలో చిలువూరు, ఈమని, చింతలపూడి, పెనుమూలి, కంఠంరాజు కొండూరు,
- పెదకాకాని మండలంలో నంబూరు, అనుమర్లపూడి, దేవరాయబొట్లపాలెం,
- తెనాలి మండలంలో కొలకలూరు, నందివెలుగు, గుడివాడ, అంగలకుదురు, కఠేవరం, సంగం జాగర్లమూడి
- కొల్లిపర మండలంలో వల్లభాపురం, మున్నంగి, దంతలూరు, కుంచవరం, అత్తోట
- చేబ్రోలు మండలంలో గొడవర్రు, నారాకోడూరు, వేజెండ్ల, సుద్దపల్లి, శేకూరు
- వట్టిచెరుకూరు మండలంలో కొర్నెపాడు, అనంతవరప్పాడు, చమళ్లమూడి, కుర్నూతల

**పల్నాడు జిల్లాలో ఓఆర్ఆర్ వెళ్లే ప్రాంతాలు...**

- పెదకూరపాడు మండలంలో ముస్సాపురం, పాటిబండ్ల, తాళ్లూరు, లింగంగుంట్ల, జలాల్పురం, కంభంపాడు, కాశిపాడు
- అమరావతి మండలంలోని ధరణికోట, లింగాపురం, దిడుగు, నెమలికల్లు

**ఎన్టీఆర్ జిల్లాలో ఓఆర్ఆర్ వెళ్లే ప్రాంతాలు...**

- వీరులపాడు మండలంలోని పొన్నవరం, జగన్నాథపురం, తిమ్మాపురం, గూడెం మాధవరం, జుజ్జూరు, చెన్నారావుపాలెం, అల్లూరు, నరసింహారావు పాలెం
- కంచికచర్ల మండలంలోని కంచికచర్ల, మున్నలూరు, మొగులూరు, పెరెకలపాడు, గొట్టుముక్కల, కునికినపాడు
- జి.కొండూరు మండలంలోని జి.కొండూరు, దుగ్గిరాలపాడు, పెట్రంపాడు, కుంటముక్కల, గంగినేనిపాలెం, కోడూరు, నందిగామ,
- మైలవరం మండలంలోని మైలవరం, పొందుగుల, గణపవరం

**కృష్ణా జిల్లాలో ఓఆర్ఆర్ వెళ్లే ప్రాంతాలు...**

- గన్నవరం మండలంలోని సగ్గురు ఆమని, బుతుమిల్లిపాడు, బల్లిపర్రు
- బాపులపాడు మండలంలోని బండారుగూడెం, అంపాపురం
- ఉంగుటూరు మండలంలోని పెద్దఅవుటపల్లి, తేలప్రోలు, వెలినూతల, ఆత్కూరు, పొట్టిపాడు, వెల్దిపాడు, తరిగొప్పుల, బొకినాల, మానికొండ, వేంపాడు
- కంకిపాడు మండలంలోని మారేడుమాక, కొణతనపాడు, దావులూరు, కోలవెన్ను, ప్రొద్దుటూరు, చలివేంద్రపాలెం, నెప్పల్లె, కుందేరు
- తోట్లవల్లూరు మండలంలోని రొయ్యూరు, నార్త్ వల్లూరు, చినపులిపాక, బొడ్డపాడు, సౌత్ వల్లూరు

**ఏలూరు జిల్లాలో ఓఆర్ఆర్ వెళ్లే ప్రాంతాలు...**

- ఆగిరిపల్లి మండలంలోని బొడ్డనపల్లె, గరికపాటివారి కండ్రిక, ఆగిరిపల్లి, చొప్పరమెట్ల, పిన్నమరెడ్డిపల్లి, నూగొండపల్లి, నరసింగపాలెం, కృష్ణవరం, సగ్గూరు, సురవరం, కల్లటూరు.

## గుండె ధైర్యమే కవచం

# గర్జించిన పవన్..

-మొదటిపేజీ తరువాయి

కారణాన్ని పేర్కొన్నారు జనసేనాని.

**పిఠాపురంలో జనసేన ఆవిర్భావ సభలో పవన్ కళ్యాణ్ ప్రసంగం ఇదే..**



ఇల్లేమో దూరం.. చేతిలో దీపం లేదు.. గుండె ధైర్యమే కవచంగా ధరించిన వాడిని కనుకే.. అన్నీ ఒక్కడినే ఐ.. 2014 లో జనసేన పార్టీ స్థాపించాను. భావ తీవ్రత ఉంది కాబట్టే 2018 లో పోరాట యాత్ర చేశాం. ఓటమి భయం లేదు కాబట్టే 2019 లో పోటీ చేశాం. ఓడినా అడుగు ముందుకే వేశాను. మనం నిలబడ్డాం. పార్టీని నిలబెట్టాం. మనం నిలదొక్కుకోవడమే కాకుండా.. నాలుగు దశాబ్దాల టీడీపీని కూడా నిలబెట్టాం. మనం 2019లో ఓడినప్పుడు మీసాలు మేలేశారు, జబ్బలు జరిచారు, తొడలు కొట్టారు. మన ఆడపడుచులను అవమానించారు. ప్రజలను హింసించారు. ఇదేమి న్యాయం అని మన జనసైనికులు, వీర మహిళలు గొంతెత్తితో వారిపై కేసులు పెట్టి జైళ్లల్లో పెట్టారు. నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నాయకుడిని అక్రమంగా జైలులో బంధించారు. వారి పార్టీ సీనియర్ నాయకులను రోడ్డు మీద రావాలంటే భయపడేలా చేశారు. ఇక నాలాంటి వాడిపై చేయని కుట్ర లేదు, తిట్టని తిట్టు లేదు, వేయని నిందలు లేవు. ఈ ఎన్నికలో అసెంబ్లీ గేటు కూడా తాకలేవు అని ఛాలెంజ్ చేసి తొడలు గొట్టినవారికి బుద్ధి వచ్చేలా ఆ గేట్లను బద్దలు కొట్టాం. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో 21 మంది ఎమ్మెల్యేలు, పార్లమెంట్‌లో ఇద్దరు ఎంపీలతో అడుగు పెట్టాం. దేశమంతా తల తిప్పి తిరిగి చూసేలా వంద శాతం స్ట్రైక్ రేట్‌తో ఘన విజయం సాధించాం. ఎన్డీయే కూటమి ప్రభుత్వాన్ని నిలబెట్టాం. ఈరోజు జయకేతనం ఎగురవేస్తున్నాం.

**జగన్ వంటి హాస్యనటుడు ఎన్నో కలలు కన్నాడు: నాగబాబు**

జయకేతనం సభలో జనసేన పార్టీ ఎమ్మెల్సీ నాగబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇటీవల జగన్ చేసిన వ్యాఖ్యలు నవ్వు తెప్పించే విధంగా ఉన్నాయని అన్నారు. జగన్ వంటి హాస్యనటుడు ఎన్నో కలలు కన్నాడని, మరో 20 ఏళ్ల వరకు కలలు కంటూనే ఉండాలని జగన్ కు నా సలహా అని పేర్కొన్నారు. నోరు ఉంది కదా అని ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే ఏం జరుగుతుందో మొన్నటి ఎన్నికల్లో చూశామని తెలిపారు. ప్రజలు ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేశారని నాగబాబు పేర్కొన్నారు. పిఠాపురం ప్రజలు, జనసైనికులకు రుణపడి ఉన్నామని స్పష్టం చేశారు.

"పవన్ పుట్టేటప్పుడు కూడా తల్లికి నొప్పి, బాధ తెలియనివ్వలేదు... ప్రజల కోసం నిలబడే వ్యక్తి పవన్ కళ్యాణ్. పవన్ లా గొప్ప వ్యక్తి మాదిరిగా తయారవ్వాలి... లేకుంటే ఆయన అనుచరుడిగానైనా ఉండాలి. మరో రెండు మూడు తరాల గురించి ఆలోచించే వ్యక్తి పవన్. నాకు ఎమ్మెల్సీ అవకాశం ఇచ్చినందుకు, ఇవాళ జనసేన పార్టీ ఆవిర్భావ సభా ముఖంగా పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

దేవుడు అడిగితేనే వరాలు ఇస్తాడు... అడగకుండానే వరాలు ఇచ్చే వ్యక్తి పవన్ కళ్యాణ్. నేను జనసైనికుడ్ని అని చెప్పుకునేందుకు గర్వపడుతున్నా. పిఠాపురంలో ఘనవిజయం సాధించే విషయం పవన్ కళ్యాణ్ కు ముందే తెలుసు. పిఠాపురంలో పవన్ విజయానికి తానే కారణం అని ఎవరైనా అనుకుంటే అది వారి కర్మ. పిఠాపురంలో విజయానికి పవన్, ప్రజలే కారణం" అని నాగబాబు పేర్కొన్నారు.

**జగన్ నాకు చేసిన అన్యాయం గురించి చెప్పాలంటే సమయం సరిపోదు: బాలినేని**

ప్రాణం ఉన్నంత వరకు పవన్ తోనే ఉంటానని ప్రతిజ్ఞ జనసేన పార్టీ ఆవిర్భావ సభలో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి వైసీపీ అధ్యక్షుడు జగన్ పై ధ్వజమెత్తారు. జగన్... నువ్వు మీ నాన్నను అడ్డంపెట్టుకుని ముఖ్యమంత్రివి అయ్యావు... మా నాయకుడు పవన్ కళ్యాణ్ స్వశక్తితో ఎదిగారు అని వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక చిన్న చిన్న వాళ్లనే అరెస్ట్ చేస్తున్నారని, స్కాములు చేసి కోట్లు సంపాదించిన వారిని అరెస్ట్ చేయలేదని బాలినేని విచారం వ్యక్తం చేశారు. తాను వైసీపీ నుంచి బయటికి వస్తానా, లేదా అని చాలామంది సందేహించారని వెల్లడించారు. తనను జనసేనలోకి తీసుకువచ్చింది నాగబాబు అని తెలిపారు. ప్రాణం ఉన్నంతవరకు పవన్ కళ్యాణ్ తోనే ఉంటానని ప్రతిజ్ఞ చేశారు. పిఠాపురం సాక్షిగా తాను అన్నీ నిజాలే చెబుతానని అన్నారు. "నాడు నా మంత్రి పదవిని జగన్ తీసేశారు... అందుకు నేనేమీ బాధపడలేదు. నా ఆస్తులను, నా వియ్యంకుడి ఆస్తులను జగన్ లాగేసుకున్నారు. చేసిన పాపాలు ఎక్కడికీ పోవు అని జగన్ తెలుసుకోవాలి. జగన్ నాకు చేసిన అన్యాయం గురించి చెప్పాలంటే ఈ సమయం సరిపోదు... మరోసారి చెబుతా" అని బాలినేని వివరించారు. ఇక, పవన్ కళ్యాణ్ తో ఓ సినిమా నిర్మించాలని ఉందని బాలినేని తన మనసులో మాట వెల్లడించారు.

**పవన్ ను ఇబ్బందులకు గురిచేసిన ఆ రోజులు మర్చిపోలేం: నాదెండ్ల మనోహర్**

జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభ పిఠాపురం మండలంలోని చిత్రాడ వద్ద ఏర్పాటు చేశారు. జయకేతనం పేరిట ఏర్పాటు చేసిన ఈ భారీ సభకు లక్షలాదిగా జనసైనికులు, వీరమహిళలు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రసంగించారు. నాడు మన నాయకుడు పవన్ ను అనేక ఇబ్బందులకు గురిచేశారని, ఆ రోజులను మర్చిపోలేమని అన్నారు. కష్ట సమయంలో... ఆర్థికంగా నిలబడలేని వ్యక్తులు కూడా పార్టీ కోసం నిలబడ్డారని నాదెండ్ల పేర్కొన్నారు. తనతో పాటు నిలబడిన ప్రతి ఒక్కరినీ పవన్ గౌరవించారని వెల్లడించారు.

జనసేన ఎప్పుడూ ప్రజల పక్షాన నిలబడిందని గుర్తుచేశారు. ఇవాళ జనసేన పార్టీలో 12.32 లక్షల మంది క్రియాశీలక సభ్యులు ఉన్నారని నాదెండ్ల తెలిపారు. ఎంతో కష్టమైన ప్రస్థానంలో, అనేక అవమానాలు ఎదుర్కొని ఈ స్థాయికి చేరుకున్నామని వివరించారు. నాడు రాజమండ్రిలో లాంగ్ మార్చ్ కార్యక్రమం నిర్వహించినప్పుడు... ఎక్కడ్నించి వచ్చారో కానీ లక్షల మంది జనం వచ్చి పవన్ కు అండగా నిలబడ్డారని పేర్కొన్నారు. "జనసేన పార్టీ ఎప్పుడూ ఒకేలా ఉంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక విధంగా, అధికారంలో ఉన్నప్పుడు మరో విధంగా లేము. 2019లో జనసేనకు భవిష్యత్తు ఉందా అనే సందర్భంలోనూ కార్మికులకు భరోసా ఇచ్చాం. విలువలతో కూడిన రాజకీయం చేశారు కాబట్టే పవన్ ను ప్రజలు నమ్మారు. హండ్రెడ్ పర్సెంట్ స్ట్రయిక్ రేట్ అదేమీ టెక్నికల్ ఫిగర్ కాదు, స్టాటిస్టికల్ పాయింట్ అంతకన్నా కాదు... అది పవన్ పై ప్రజల్లో ఉన్న నమ్మకానికి నిదర్శనం. అమరావతి రైతులు ఆందోళన చెందుతుంటే నిలబడింది ఎవరు? ఢిల్లీకి వెళ్లి ఆ రోజు మొట్టమొదటిసారిగా బీజేపీ నేతలతో సమావేశమై... మీరు ఆంధ్రప్రదేశ్ ను రక్షించాలి, రైతాంగాన్ని రక్షించాలి... రాజధాని కోసం ఉదారంగా భూములు ఇచ్చిన రైతులు, మహిళలపరిస్థితి పట్ల మీరు ఎందుకు స్పందించరు అని పవన్ కళ్యాణ్ ఆ రోజునే వారిని అడిగారు. విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో కేంద్రం ప్రకటించిన ఐదో రోజున పవన్ కళ్యాణ్ పార్లమెంటుకు వెళ్లి అమిత్ షాతో చాలా గట్టిగా మాట్లాడి, ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేటీకరణ చేయొద్దని స్పష్టం చేశారు.

మనం ఏ విధంగా ముందుకు వెళ్లామో ఆలోచించాలి... ఒక సీటు కోసమో, పదవి కోసమో కాదే. ఇవాళ రాష్ట్ర మంత్రివర్గంలో మీ తరఫున మేం ఉన్నామంటే, అది మీకు సేవలు అందించడం కోసమే. మన జనసైనికుల్లో కూడా ఒక ఆలోచన రావాలి... మార్పు కోరారు మీరు... ఆ మార్పును నిలబెట్టుకోవాలి.

కూటమి ప్రభుత్వం అన్నాక కొన్ని ఇబ్బందులు, కష్టాలు ఉంటాయి... కానీ మనకు బాధ్యత కూడా పెరిగింది. ఇతర పార్టీలకన్నా మన నాయకుడికి, మన నేతలకు, మన జనసైనికులకు ఎక్కువ బాధ్యత ఉంటుంది. ప్రతిపక్ష ఓటు చీలనివ్వను అని ఆ రోజు ఆయన ఇప్పటం గ్రామంలో ప్రతిజ్ఞ చేశారు. దానికి అనుగుణంగా మనం కష్టపడి పనిచేశాం. దయచేసి పార్టీ శ్రేణులు చిన్న చిన్న విషయాలకు గొడవపడొద్దు. మన కూటమి ప్రభుత్వంలో టీడీపీ, జనసేన, బీజేపీ మూడు పార్టీలు కలిసి ముందుకెళ్లాలి. గత ప్రభుత్వ ఐదేళ్లలో పాలనలో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది. ఇంత ఆర్థిక నష్టం ఎప్పుడూ జరగలేదు. ఇలాంటి కష్ట సమయంలో మీరు తోడుగా ఉండాలి" అని నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు.

## అలాంటివి అస్సలు సహించను..

-మొదటిపేజీ తరువాయి

చుట్టిందని గుర్తుచేశారు. పాలనలో స్పష్టమైన మార్పులు కనిపిస్తున్నాయని తెలిపారు. జిల్లాల్లో ఇన్‌చార్జ్ మంత్రులు తప్పనిసరిగా పర్యటించాలని ఆదేశించారు. అభివృద్ధి, ప్రభుత్వ కార్యక్రమాలపై అధికారులతో సమీక్షలు నిర్వహించాలని సీఎం చంద్రబాబు సూచించారు.

**గ్రూపు రాజకీయాలు వద్దు..**

జిల్లాలకు వెళ్లే సమయంలో ఆయా జిల్లా కో-ఆర్డినేటర్‌లు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు మంత్రులు సమాచారం అందజేయాలని సీఎం చంద్రబాబు అన్నారు. గ్రూపు రాజకీయాలకు ఎక్కడా తావు ఇవ్వకూడదని ఆదేశించారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రులు వారి జిల్లాల్లో ఫోకస్ పెట్టాలని.. పర్యటనల సంఖ్య ఇంకా పెరగాలని సూచించారు. కార్యకర్తలు, నాయకులతో మమేకమవ్వడంతోపాటు జిల్లా పార్టీ కార్యాలయానికి తప్పకుండా వెళ్లాలని సూచించారు. ఏ స్థాయిలో కూడా వైసీపీ నేతలతో సంబంధాలు పెట్టుకోకూడదని చెప్పారు. తాను ఈ విషయాన్ని చెబితే వైసీపీకి ఓటు వేసిన వారికి పథకాలు ఇవ్వవద్దని తాను చెప్పినట్లు ఆ పార్టీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని సీఎం చంద్రబాబు మండిపడ్డారు.

**వివక్ష ఉండదు..**

సంక్షేమ కార్యక్రమాల అమల్లో వివక్ష ఉండదని సీఎం చంద్రబాబు తేల్చి చెప్పారు. పార్టీలకు అతీతంగా పథకాలు అందజేస్తున్నామని అన్నారు. సంక్షేమ పథకాలు వేరు, రాజకీయ పరమైన సంబంధాలు వేరని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. వైసీపీ నేతలను దరిచేరనివ్వద్దని చెప్పారు. నామినేటెడ్ పదవుల భర్తీకి కసరత్తు చేస్తున్నామని అన్నారు. పేర్లను సిఫారసు చేయకుండా కొంతమంది నేతలు ఆలస్యం చేస్తున్నారని తెలిపారు. వీలైనంత త్వరగా పార్టీ కోసం కష్టపడిన నేతల వివరాలను నామినేటెడ్ పదవుల కోసం అందజేయాలని కోరారు. సరైన వ్యక్తులను సరైన పదవుల్లో నియమిస్తామని మాటిచ్చారు. రాష్ట్రం వ్యాప్తంగా 21 ప్రధాన దేవాలయాలకు చైర్మన్‌లను నియమిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు.

**నామినేటెడ్ పదవులపై చర్చ..**

'నామినేటెడ్ పదవుల కోసం 60 వేల దరఖాస్తులు వచ్చాయి. అన్నింటినీ నిశితంగా పరిశీలిస్తున్నాం. పదవులు తీసుకున్నట్లు కాదు... ఎన్నికల్లో ప్రభావం చూపించాలి. మొదటిసారే పదవులు రాలేదని అనుకోవద్దు.. రెండేళ్ల పదవీకాలం ముగిసిన తర్వాత మిగిలినవారికి అవకాశాలు కల్పిస్తాం. ఇప్పటికే పదవులు తీసుకున్న వారి ప్రతిభను పర్యవేక్షిస్తున్నాం. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎంత జాగ్రత్తగా ఉన్నామో ఇప్పుడూ అంతే హుందాగా వ్యవహరించాలి. ప్రజలకు ఆమోదయోగ్యమైన పరిపాలన మనం అందించాలి' అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

**ఆ పథకంపై ఫోకస్ పెట్టాలి..**

'సోలార్ విద్యుత్‌ను ప్రోత్సహించడం మన విధానం. పీఎం సూర్యఘర్ పథకాన్ని ప్రతి గ్రామంలో అమలు చేసేందుకు ఎమ్మెల్యేలు, నేతలు చొరవ తీసుకోవాలి. 2 కిలోవాట్ల రూఫ్‌టాప్ ఏర్పాటు చేసుకునే బీసీలకు రూ.20 వేల సబ్సిడీని రాష్ట్ర ప్రభుత్వం తరఫున అదనంగా అందిస్తాం. కేంద్రం ఇచ్చే రాయితీతో కలిపి బీసీలకు రూ.80 వేల మేర రాయితీ వస్తుంది. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా ఏర్పాటు చేస్తాం. ఒక్కో నియోజకవర్గంలో కనీసం 10 వేల రూఫ్‌టాప్‌ల ఏర్పాటే లక్ష్యంగా పెట్టుకోవాలి. ప్రతి ఎమ్మెల్యే అసెంబ్లీలో, ఎంపీలు పార్లమెంట్‌లో మీ నియోజకవర్గ సమస్యలను లేవనెత్తి సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలి. మూడు పార్టీల నేతలను, కార్యకర్తలను కలుపుకుని ప్రజాప్రతినిధులు ముందుకెళ్లాలి' అని సీఎం చంద్రబాబు సూచించారు.

## 'సకల శాఖ మంత్రి నారా లోకేష్'

-మొదటిపేజీ తరువాయి

పథకాలపై చంద్రబాబు బొమ్మలు లోకేశ్‌కు కానరాలేదా?. కూటమి పాలనలో పాఠశాల విద్యా వ్యవస్థను నాశనం చేస్తున్నారు. రాష్ట్రంలో విద్యారంగం ప్రోత్సాహకంలో విద్యాశాఖ మంత్రిగా లోకేష్ పాత్ర లేదు. వైఎస్సార్‌సీపీ హయాంలో హయ్యర్ ఎడ్యుకేషన్‌ను క్వాలిటీతో అందించాం. కూటమి పాలనలో వర్సిటీ వైస్ ఛాన్సలర్లను భయపెట్టి రిజైన్ చేయించారు. ఇదేనా విద్యా వ్యవస్థను నడిపించే తీరు" అంటూ మేరుగ నాగార్జున ప్రశ్నించారు. "విద్యాశాఖ మంత్రిగా లోకేష్ విద్యా వ్యవస్థలో ఏమైనా మార్పులు తెచ్చారా?. మేము తెచ్చిన సంస్కరణలను తొలగించడం తప్ప ఇంకేమీ చేయలేదు. అంబేద్కర్ ఆశయాలను చంద్రబాబు ప్రభుత్వం నీరు గార్చింది. జగన్ తెచ్చిన మార్పులను చూసి ఇతర రాష్ట్రాలే మెచ్చుకున్నాయి. కానీ అసెంబ్లీలో చంద్రబాబు, లోకేష్ వెకిలి మాటలు మాట్లాడుతున్నారు. నాలుగుసార్లు సీఎం అయిన చంద్రబాబు ప్రభుత్వ స్కూళ్లను బాగు చేశారా?. ఇంగ్లీషు మీడియం, టెక్నాలజీ అభివృద్ధి, పిల్లలకు యూనిఫాం, షూస్ కూడా ఎందుకు ఇవ్వలేక పోయారు? ..పిల్లల పుస్తకాలు, రేషన్ సరుకులు, కుట్టు మిషన్లు, సైకిళ్లు, శ్మశానాలతో పాటు అప్పడాలు మీద కూడా చంద్రబాబు ఫోటోలు వేశారు. యూనివర్సిటీలో క్వాలిటీ చదువులు చెప్పించాం. అలాంటి యూనివర్సిటీలోని 17 మంది వైస్ ఛైర్మన్లను బెదిరించి రాజీనామాలు చేయించారు. 9 నెలలపాటు వీసీలు లేకుండానే యూనివర్సిటీలను నడిపిన నీచ చరిత్ర ఈ ప్రభుత్వానిది. టీడీపీ నేతల పుట్టినరోజులు, వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించిన నీచ చరిత్ర చంద్రబాబుది. చివరికి క్లాసు రూముల్లో పార్టీ సభ్యత్వాలను నమోదు చేసిన నీచ చరిత్ర టీడీపీది. మీ అవసరాలకు యూనివర్సిటీలను వాడుకున్నారేగానీ విద్యార్థుల భవిష్యత్తు కోసం ఏ మంచి ఐనా చేశారా?. ఇప్పటికైనా జగన్ తెచ్చిన సంస్కరణలను అమలు చేయాలి. పేద విద్యార్థులకు నాణ్యమైన చదువులు చెప్పించాలి" అని మేరుగు నాగార్జున డిమాండ్ చేశారు.

## బాబుపై కేడర్ గుర్రు...లోకేశ్ తో షేర్

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విషయంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఆగ్రహంతో ఉన్నట్లు కనపడుతుంది. ఆ పార్టీ సోషల్ మీడియా లో పోస్టులు చూస్తుంటే ఎవరికైనా ఇట్టే అర్థమవుతుంది. చంద్రబాబు నాయుడు బీజేపీకి మరింత లొంగిపోవాల్సిన అవసరం ఏముందని పలువురు ముఖ్య కార్యకర్తలు కూడా ప్రశ్నిస్తున్నారు. అందుకు ప్రధాన కారణం సోము వీర్రాజును ఎమ్మెల్సీగా ఎంపిక చేయడమే. బీజేపీ సభ్యుడే అయినప్పటికీ తమ మద్దతు లేకపోతే బీజేపీ కనీసం ప్రతిపాదనకు అవసరమైన సంఖ్యాబలం కూడా లేదన్నది కార్యకర్తల వాదన. అలాంటి సమయంలో గతంలో తమపై వ్యతిరేకంగా వ్యవహరించిన సోము వీర్రాజును ఎమ్మెల్సీగా ఎంపిక చేస్తుంటే ఎందుకు ఊరుకున్నారని ప్రశ్నిస్తున్నారు. నిజానికి ఎమ్మెల్సీ అభ్యర్థులను ఖరారు చేసే ముందు చంద్రబాబు నాయుడు ఈ నెలలో ఢిల్లీకి వెళ్లి వచ్చారు. అక్కడ అమిత్ షాను కలసి వచ్చారు. అప్పుడే సోము వీర్రాజు పేరు వచ్చినట్లు చెబుతున్నారు. అయితే చంద్రబాబు నాయుడు ఒకింత అభ్యంతరం చెప్పినప్పటికీ తమ పార్టీ వ్యవహారమని, ఇందులో తమకు సహకరించాలని అమిత్ షా కోరడంతో చంద్రబాబు తప్పనిసరి పరిస్థితుల్లో అంగీకరించాల్సి వచ్చిందని ముఖ్య నేతలు చెబుతున్నప్పటికీ కార్యకర్తలు మాత్రం వినడం లేదు. సోము వీర్రాజును చంద్రబాబు వ్యతిరేకిగానే తాము భావిస్తామని, ఆయన పదవి నుంచి తొలగిన తర్వాత మాత్రమే కూటమి ఏర్పడిందన్న విషయాన్ని గుర్తు చేస్తున్నారు. రాజధాని అమరావతికి కూడా నాడు వ్యతిరేకంగానే సోము వీర్రాజు పావులు కదిపారని, అప్పుడు చలో అమరావతికి పవన్ కల్యాణ్ పిలుపు నిచ్చినా సోము వీర్రాజు కేంద్ర నాయకత్వంతో చెప్పి దానిని సమర్థంగా అడ్డుకోగలిగారన్న కామెంట్స్ కూడా వినపడుతున్నాయి. పైగా చంద్రబాబు వల్లనే ఏపీలో బీజేపీ బలోపేతం కాలేదన్న సోము వీర్రాజు కామెంట్స్ తో కూడిన వీడియోలు కూడా పోస్టు చేస్తున్నారు. ఇలాంటి వ్యక్తికి సహకరించాల్సిన అవసరం ఏముందని కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. దీనివల్ల పార్టీ కార్యకర్తల్లోనే కాదు ఓటు బ్యాంకు గా ఉన్న జనంలో కూడా కొంత అసంతృప్తి ఉందని వారు హెచ్చరిస్తున్నారు. ఇలాగే కొనసాగితే ఇంకెంత మందికి అవకాశాలు ఇస్తారని వారు ప్రశ్నిస్తున్నారు. కేంద్రానికి మన అవసరం ఎంత ఉందో తెలియంది కాదని, అలాగే మనకూ కేంద్ర ప్రభుత్వం అవసరం ఉందని, అంత మాత్రాన లొంగిపోవడం ఎందుకని తెలుగుతమ్ముళ్లు ప్రశ్నిస్తున్నారు. ఈరోజు సోము వీర్రాజు వస్తారు. రేపు జీవీఎల్ వస్తారు. ఎల్లుండి విష్ణువర్ధన్ రెడ్డి రారన్న గ్యారంటీ ఏముందంటూ చంద్రబాబును క్యాడర్ ను నిలదీస్తుండటంతో నేతల నుంచి అధినాయకత్వం వరకూ తలలు పట్టుకుంటున్నారు. కేవలం నిధుల కోసం కేంద్రం వద్ద చేతులు కట్టుకుని కూర్చుకునే కంటే అభ్యంతరం చెప్పి మరొకరికి అవకాశం ఇప్పించి ఉంటే బాగుండేదని సూచించారు. మరికొందరు ఒక అడుగు ముందుకేసి చంద్రబాబు బీజేపీ చేతిలో బందీగా తయారయ్యారంటూ కూడా కామెంట్స్ పెడుతున్నారు. ఇది పార్టీ నాయకత్వానికి ఇబ్బందికరంగా మారిందనే చెప్పాలి. మంత్రి నారా లోకేశ్ కు ఎక్కువ మంది క్యాడర్ తమ మనసులో బాధను చెప్పుకుంటుండటం విశేషం.

Printed, Published & Owned by SIRIKONDA MARIA, Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702. E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.